శతకమాల



రచయిత

కామరాజుగడ్డ హనుమంతరాయశర్మ

ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్-73

శతకమాల

రచయిత

కామరాజుగడ్డ హనుమంతరాయశర్మ

ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్ - 73

ప్రథమ ముద్రణ : జూలై 2009

ప్రతులు : 500

ప్రచురణకర్త :
యం.వి. రమణ
బి.విభాగము, 502,
దహిసర్,(వెస్ట్), ఖాన్‌దార్‌పడ,
లింక్‌రోడ్డు, బోరివెల్లి (వెస్ట్),
ముంబాయి.

ముద్రణ
శ్రీ ధరణి ప్రింటర్స్
ఖైరతాబాద్, హైదరాబాద్-4
ఫోన్ : 040-23302327,

ప్రతులకు :
కామరాజుగడ్డ హనుమంత రాయశర్మ
కె/ఆఫ్ : యం.వి.ఆర్ ప్రసాద్
ఏ4, ఆర్.బి.ఐ. క్వార్టర్స్,
ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్-73

వెల : Rs. 27-00
భక్తిశ్రద్ధలు

కృతజ్ఞతా సుమహారం

శ్రీ మున్నంగి వేంకటరమణ గారు అనుకోకుండా ఒకరోజు నా యీరచనలను చూడటం జరిగినది. చూచినదే తడవుగా ఈ గ్రంధములను అచ్చువేయు కార్యక్రమమును సహృదయముతో తనదిగా భావించి యీ గ్రంధ ప్రచురణకై వలసిన ముద్రణ వ్యయము భరించటానికి ముందుకు వచ్చి సర్వ విధ శ్రద్ధ వహించినందులకు శ్రీ రమణగారికివే నా ప్రత్యేక అభినందనలు. సజ్జనులు, నిరాడంబరులు, మానవసేవాతత్పరులు అయిన శ్రీ వేంకట రమణ, శ్రీమతిరమాదేవి దంపతులకు, వారి కుటుంబానికి ఆ శ్రీరామచంద్రుని దివ్య ఆశీస్సులు నిరంతము లభించుగాకయని హృదయపూర్వకముగా కోరుచున్నాను.

ఈ గ్రంధములను సర్వాంగ సుందరముగా ముద్రించి ఇచ్చిన శ్రీ ధరణి ప్రింటర్స్, ఖైరతాబాద్, హైదరాబాద్-4. యాజమాన్యమునకు, వారి సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెల్పుకొనుచున్నాను.

ఇట్లు
రచయిత
కె. హనుమంతరాయశర్మ

తొలిపలుకులు

జీవితంలో మంచి కవిత్వం వ్రాసే అదృష్టం లభిస్తే ఆ అదృష్టాన్ని భగవంతుడు తనకు ప్రసాదించిన వరంగా భావించి, భగవంతుని గుణ, గణ వైభవ వర్ణనలతో స్తుతించి, కీర్తించి జీవితాన్ని సార్థకం చేసుకోవటం భగవదానుగ్రహం.

నాకు బాల్యము నుండి భగవదారాధన చాలా యిష్టము. పూజలు చేయడం, కొంతమంది పిల్లలను కూడగట్టుకుని భజనలు చేయడం, ఆధ్యాత్మిక చింతన కూడా వయసుతోపాటుగా పెరుగుతూ వచ్చింది. నాపూర్వ జన్మల సుకృతమో, మా పూర్వీకుల ఆశీస్సుల ఫలితమో, అన్నింటిని మించి భగవదానుగ్రహమోగాని నా ఆత్మ సంతృప్తికోసం గ్రంథ రచనల ద్వారా భగవంతుని స్తుతించి, కీర్తించి జీవితాన్ని సార్థకం చేసుకోవాలనే ధృడ సంకల్పంతో 1980వ సం॥లో తొలి రచనగా భజన కీర్తనలు వ్రాశాను. అవి 1987వ సం॥లో ప్రథమ ముద్రణ నందుకున్నవి. ఇంకను నా ఇతర పద్య రచనలను మలిపేజీలో వివరించితిని. ఈ గ్రంథములు పదుగురి హృదయాలలో ప్రవేశించి వారి హృదయాలను స్పృశిస్తే సాక్షాత్తు ఆ శ్రీరామచంద్రుని దర్శించినంత అనుభూతిని పొందగలిగినవాడను అగుదును. అందువలన ఈ గ్రంథములను చేతబట్టిన వారందరూ ఆ మూలాగ్రం చదవమని, ఇతరుల చేత చదివించమని, భగవంతుని కృపకు పాత్రులు కాగలరని హృదయపూర్వకముగా మనవి చేసుకొనుచున్నాను.

కృతికర్త

కామరాజుగడ్డ హనుమంతరాయశర్మ

ఓం శ్రీ సాయినాథాయ నమః

అభిప్రాయము

సహజకవి **యామన బసవయ్య,**
B.A., B.Ed.,
కందరామాయణ గ్రంధకర్త
సిగడాం, శ్రీకాకుళం జిల్లా

ఆ॥ నీతివిదుడ వీవు నీతి పద్యములను
ప్రీతితోడ తెల్పు పెద్దవీవు
సంఘదోషములనుసంస్కరింపగబూని
శతక మల్లినావు సత్యవీంద్ర!

క॥ లోకము పోకడ లెల్లను
ప్రాకటముగ నెఱిగినట్టి పండితవర! యే
చీకులు చింతలు లేకను
శ్రీ కరుని భజించు నట్టి చిన్మయరూపా!

ఆ॥ అలతి అలతి పదము లందందు చేకూర్చి
కవిత లల్లినావు కడుముదమున
పండితులును మెచ్చ పరీశు దలచుచు
రచన సల్పినావు రమ్యముగను

క॥ హితముగ మితముగ బలుకుచు
సతతము హరిచింతనంబు సన్మిత్రులతో
మితముగ మెలగెడి మీరలు
మతిమంతులు గాదె భువిని మాన్యచరిత్రా!

ఆ॥ రవియు, శశియు దివిని రాజిలు నందాక
మీదురచనలెల్ల మేలుగాను
వెలయుగాక! భువిని విజ్ఞులు మెచ్చగ
హనుమదంశరూప! ఆర్య తలప!

ఆ॥ బంధు హితుల తోడ పొందుగా దినములు
గడిపి దేవదేవు కడుముదమున
మనమునందు దలచి మహిమాస్పదుండైన
సాయి ప్రభుని దలచు సత్కవీంద్ర!

క॥ సాయియె రాముడు యనుచును
సాయియె శ్రీకృష్ణుడనుచు, సాయియె శివుడున్
సాయియె క్రీస్తు యటంచును
సాయి మహమ్మదు యటంచు సత్కవి వర్యా!

క॥ తలచుము మనమున నిరతము
పలువురు పండితులు బుధులు ప్రాజ్ఞులు భువిలో
తలతురు దేవుం డొకడని
పలుకుచు, తెల్పెదరు మనకు పరమార్ధమిలన్

10-4-2000
గుంటూరు

ఇట్లు
యామన బసవయ్య

అభిప్రాయము

డా॥ ప్రసాదరాయ కులపతి

శ్రీనాథపీఠ నిర్వహణాధ్యక్షులు

రిటైర్డ్ ప్రిన్సిపల్, హిందూ కాలేజి

గుంటూరు

శ్రీ కామరాజుగడ్డ హనుమంతరాయ శర్మగారు సంప్రదాయ ప్రవణులైన విప్రవరేణ్యులు, ప్రాతఃస్మరణీయులు శ్రీ ప్రభాకర ఉమామహేశ్వర పండితుల ఉపన్యాసముల వలన, రచనల వలన ప్రభావితులైన వారిలో వీరొకరు. ఇంకా శాస్త్ర పురాణ పఠనము, పండిత సంగము వీరి భారతీయ సాహిత్యోద్యమమునకు పదును పెట్టినది. వీరి పద్యగద్య గేయ రచనలలో సంస్కారము పదపదమున గోచరించును.

"ఇటువంటి ప్రజ్ఞాలక్షణములు గల శర్మగారు వారి విజ్ఞానాన్వేషణలో విశిష్టమైన నవశబ్దము చేత ఆకర్షింపబడినారు. అది పరబ్రహ్మస్వరూపమని గుర్తించి, భావించి దానికి సంబంధించిన విశేషములనన్నింటిని సేకరించి వానికి ఛందోమయమైన రమణీయాకృతిని సంధానించినారు. నిర్దుష్టమైన ధార, సరళమైన శైలి తన పద్య రచన కలం కారములు కాగా తన ధ్యేయమునందు కృతార్థతను సాధించిన రచయితను హృదయపూర్వకముగా నభినందించుచు ప్రాజ్ఞలోకము దానిని ఆదరభావముతో స్వీకరించి, ఆనందించగలదని ఆశించుచున్నాను.

ది. 13-2-1999

విషయసూచిక

శ్రీ ఏకదంత శతకము



రచయిత

కామరాజుగడ్డ హనుమంతరాయశర్మ
ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్

శ్రీ ఏకదంత శతకము న్యూ ఢిల్లీ

రచన దీ. 2-9-1983 సం॥

(ఆటవెలదులు ఉపజాతులు)

1. శ్రీ గణపతి నిన్ను - చేర్చి మనంబున
సన్నుతింతు తండ్రి - నన్ను బ్రోవు
సకలవిద్యలొసగ - సకలాపదలు బాప
నీకు మ్రొక్కులిడుదు - యేకదంత ॥ నీ ॥

2. శ్రీ వినాయ కాది -దేవ సురార్చిత
సకల విద్యలకును - సాక్షివీవు
విఘ్నపతివి వేద - వేద్యుడీవని యెంచి
నీకు మ్రొక్కులిడుదు - యేక దంత ॥ నీ ॥

3. ఏక దంత నిన్ను - లోకనాధుడవని
వేడు చుంటి నిన్ను - వేద వేద్య
నాదు విన్నపంబు - నాలింపవా స్వామి ॥ నీకు ॥

4. పార్వతీశుపుత్ర - పాప విధ్వంసక
సకలలోక సాక్షి - సౌమ్యరూప
సర్వలోక వంద్య - స్వామిన న్బ్రోవుము ॥ నీకు ॥

5. తుండమొకటి కలిగి - తోరపు బొజ్జతో
మందహాసముఖుని - మందగమను
గుజ్జురూపువాని - కోర్కె లీడేర్చగా ॥ నీకు ॥

6. నాల్గుచేతులొప్ప - నాగ ముఖంబుతో
నొక్క దంతమునను - నొనరుచుండు
వ్రేలుబొజ్జవాడ - వృషభవాహన పుత్ర ॥ నీకు ॥

7. ఏక దంతనిన్ను - యేకార్యము నకెవ్వ
రైన పూజసేతు - రయ్యవిధిగ
నందుచేతనిన్ను - ముందుగా పూజింతు ॥ నీకు ॥

8. ఎల్లపనుల యందు - నే దేవ పూజల
ముందుగానె పూజ - లందు దీవు
నట్లుగాకయున్న - నట్టేట మున్గరే ॥ నీకు ॥

9. పూర్వకాలమందు - పార్వతీ శంకరుల్
వన విహారకేళి - వనరసలిపి
చంద్ర కాంతమణుల - శయ్యపై కూర్చుండి ॥ నీకు ॥

10. చిత్తరువులతోడ - చిత్రితంబైయొప్పు
ప్రణవమ క్షరంబు - గనగనంత
ప్రణవ గర్భమందు- ప్రణవాకృతిని దాల్చి ॥ నీకు ॥

11. అవతరించితీవు - యలనాడు ప్రణవమున్
బోలుతుండమునను - మేలుకరము
లమరియుండి నీవు - హరపార్వతులచూచి ॥ నీకు ॥

12. మ్రొక్కు నిన్ను గాంచి - నక్కున చేర్చుచు
ముద్దులిడుచు సుతుని - ముదముగూర్చ
ప్రమధగణములకును - ప్రథముడవనెనిన్ను ॥ నీకు ॥

13. శుద్ధ చవితినాడు - శుద్ధ మానసమున
ప్రొద్దుతోడలేచి - శుద్ధమైన
నటస్నానమాడి - నిత్య కృత్యముదీర్చి ॥ నీకు ॥

14. పత్రి పూజ యనిన - చిత్ర రూపాయిాశ
పుత్రనీకు చాల - మోజటంద్రు
గాన పత్రి పూజ - గైకొమ్మునా స్వామి ॥ నీకు ॥

15. ఇరువదొక్క ప్రతి - నిరవుగా గొనితెచ్చి
కలువలాదిపూలు - గాంచిదెచ్చి
వేడ్కతోడనిన్ను - వేమరుపూజింతు ॥ నీకు ॥

16. పూలు పత్రి తెచ్చి - పాల వెల్లిని గట్టి
రక రకాల ముగ్గు - రక్తి దీర్చి
మంచి పీటమీద - నుంచి నిన్నాంచి ॥ నీకు ॥

17. ఆ చమనము చేసి - నా వాహనము చేసి
నర్ఘ్య పాద్యవస్త్ర - యజ్ఞసూత్ర
గంధపుష్పధూప - మాదినీకర్పించి ॥ నీకు ॥

18. దీపమిచ్చి నీకు - దీనార్తి హరమంచి
పద్రసాన్నములను - స్వామి గూర్చి
పూపసూపములతొ - పూర్తిగానర్పించి ॥ నీకు ॥

19. అటుకులి క్షురసము - లార్యనందన నీకు
నారికేళ ఫలము -కోరిచేర్చి
పూర్ణములును నుండ్ర - ములునీకు నర్పింతు ॥ నీకు ॥

20. పానకంబు పెసర - పప్పు ఖర్జూరముల్
పనస ద్రాక్ష పండ్లు - పంచదార
తేనె మాగినట్టి - తియ్యమామిడి నిచ్చి ॥ నీకు ॥

21. నారికేళములను - నరటి పండ్లును దాడి
మీ ఫలాలు పాలు - మీగడలను
జున్ను యుండ్రములను - మున్నుగానీకిత్తు ॥ నీకు ॥

22. అటుకులిత్తు నీకు - నార్యనందన చల్మి
డిత్తు నానుబాలు - యితర పండ్లు
వీని నారగించి - వీని బ్రోవుము తండ్రి ॥ నీకు ॥

23. పప్పు పాయసంబు - నప్పంబులును వడల్
కూర పులుసుగార్లె - కూర్మితోడ
షడ్రసాన్నములతో - స్వామినీకర్పింతు ॥ నీకు ॥

24. నాగవల్లి దళము - పూగయుక్తంబుగా
కప్పురంబుచేర్చి - గౌరితనయ
నీకుయిచ్చి ముందు - నీచుట్టు తిరిగెదన్ ॥ నీకు ॥

25. పూర్తిచేసి పూజ - ముదము తోడనునేను
నీదు కథనుచదివి - నీకు మ్రొక్కి
నక్షతలనుదాల్తు - నా దుశిరంబున ॥ నీకు ॥

26. పూజ చివర పద్యములు దండకంబును
మంగళారతులును - మధురములగు
పాటలెల్లపాడి - ఫలహారములు గొందు ॥ నీకు ॥

27. మున్నొకప్పుడీవు - మోదంబుతో ప్రజల్
పెట్టునుండ్రములను - పొట్టనిండ
మెక్కియెలుక నెక్కి - చక్కగా తిరుగవే ॥ నీకు ॥

28. అట్లు తిరిగి తిరిగి - యావాసమునకేగి
తల్లితండ్రి గాంచి - యుల్లమలర
మ్రొక్కదలచి నీవు - మ్రొక్కలే వైతివి ॥ నీకు ॥

29. నేలచేతులాన - నీకాళ్ళు దివిచూచె
కాళ్ళునేలకాన -కదలె చేతు
లట్ల వస్థనీవు - నంద వేయానాడు ॥ నీకు ॥

30. అట్టి నిన్నుగాంచి - గట్టిగా నవ్వడే
మింటనున్న చంద్రు - డటులు నవ్వ
నతని దృష్టిసోక - వెతచెందవేనాడు ॥ నీకు ॥

31. నప్పుడు నీదుతల్లి - నాగ్రహంబును గాంచి
యోదు రాత్మ చంద్ర - వ్యాధులలము
గాక నిన్ను కాంచ - కల్లయౌనిందలు
కలుగు ప్రజల కనదె - కన్నతల్లి ॥ నీకు ॥

32. శుక్ల వస్త్రధరుని - శుక్ల వర్ణుని విష్ణు
సుప్రసన్నవదను - సుర వరేణ్యు
వరచతుర్భుజముల - వరలుచుండెడి స్వామి ॥ నీకు ॥

33. మోదకం బులనిన - మోమోటములేక ను
మోదమందు దీవు - ముందుకేగి
మోదకంబులన్ని - ముందుగా తిందువు ॥ నీకు ॥

34. ఏను చేయు మంచి - నెల్లపను ల్విఘ్న
మందకుండచేయు - మమరవంద్య
భక్తి నిన్ను తలతు - పార్వతినందన ॥ నీకు ॥

35. కరిముఖుండ నీకు - కరములైదగు తూడ
మమరియుండెగాన - నరయనీదు
తండ్రి కక్షిత్రయము - తగిన సుతుండవు ॥ నీకు ॥

36. గజ ముఖాసురుండు - నజుని వరంబున
లోకములను చేయ - లోకనాథ
దంత మూడబెరికి -నంతమొందించవే ॥ నీకు ॥

37. కాన నాటినుండి - గౌరి నందననిన్ను
యేకదంతుడనుచు -నాకు లెల్ల
పిలుచుచుండలేదె- ప్రేమతోనిను తండ్రి ॥ నీకు ॥

38. ముద్దు బిడ్డడవు - ముదము గూర్తువు గౌరి
గంగలిర్వురకును - గణపతీవు
తల్లిదండ్రి గురువు - దైవంబునీవెగా ॥ నీకు ॥

39. సిద్ధి బుద్ధి యనెడి - యిద్దరు భార్యల
గూడి నీవు భక్తి - గొలుమవారి
పూజ స్వీకరించి - పూర్తిగా బ్రోతువు ॥ నీకు ॥

40. పూర్వకాలమందు - పూర్తి భారతమును
వ్యాసమౌని పలుక - వ్రాసితి వట
యనుచు పెద్దలనగ - వినియుంటి నాస్వామి ॥ నీకు ॥

41. అంతరాయమనెడి - నంధకారము చీల్చ
తరణివీవు - విఘ్న - దారుణాట
పులకుయగ్నివీవు - నుదయార్కతేజుడా ॥ నీకు ॥

42. విఘ్నమనెడి వ్యాళ - విషవాహంలను దృంప
మత్తగరుడు డీవు - మహిత తేజ
విఘ్న యిభము గూల్ప - విఘ్నేశ హరి నీవు ॥ నీకు ॥

43. విఘ్నమనెడి గిరిన - భేదించునసి వీవు
విఘ్నజలధి పీల్చ - విజ్ఞుడయిన
కుంభ భవుడ వీవు - కోరిక లీడేర్చు ॥ నీకు ॥

44. విఘ్నరాజ వీవు - విఘ్నమే ఘమునెట్టు
పవనుడీవుగాన - పాలనంబు
చేయుమయ్యనన్ను - సేవింతునిన్మది ॥ నీకు ॥

45. మ్రొక్కులందుమయ్య - మోదక ప్రియనాదు
చిక్కులన్నిబాపు- దిక్కునీవె
యనుచు నమ్మియుంటి - నాదరించగరమ్ము ॥ నీకు ॥

46. ఆర్త రక్షణంబు కర్తవ్యమది నీకు
నొరులు చెప్పవలె - దురిత హారణ
కానభక్తునన్ను - కాపాడగారావ ॥ నీకు ॥

47. విఘ్న రాజనిన్ను - వేదాంత వేద్యుని
విభుధసే వ్యసకల - విశ్వసేవ్య
భక్త వరదు నిన్ను - భక్తి సేవించెద ॥ నీకు ॥

48. తండ్రి వైన నీవె - తల్లివైనను నీవె
గురుడ వైన నీవె - నరయభువిని
భ్రాత బంధు జనము - త్రాతనీవే సుమా ॥ నీకు ॥

49. వదలకయ్య నన్ను - వదలక ధ్యానింతు
నిన్ను భక్తితోడ - నిగమవేద్య
నన్ను పేక్షసేయ - జనదయ్య తండ్రినే ॥ నీకు ॥

50. అరమరేలనన్ను -నాదరింపగరావు
జాలమేల నన్ను - సాకరావు
వాదమేలనన్ను - పాలింపగా రావు ॥ నీకు ॥

51. సర్వవిఘ్న హరుడ - సర్వసిద్ధి ప్రదుడ
సర్వశక్తి యుతుడ - సర్వవిదుడ
వనుచు నిన్ను గూర్చి వినియుంటిన స్రోవు ॥ నీకు ॥

52. ఆదియుగమునన్ను - జాప్టయుతుండవై
సింహవాహనమున - చెలగితీవు
నపుడు నిన్నినాయ - కాఖ్యతో పిలిచిరి ॥ నీకు ॥

53. త్రేతయందు నారు - చేతుల న్దాల్చుచు
నెమలి వాహనమున - నేర్పుమీరి
వెలయుచున్న నిన్ను - వేమరు ప్రార్థింతు ॥ నీకు ॥

54. ద్వాపరమున నేన్ను - వక్రంబుతోడను
భుజచతుష్టయమున - బొలుపుమీరి
రక్తవర్ణశోభ - రాజిల్లు తండ్రివి ॥ నీకు ॥

55. కలియుగంబు నందు - కరములరెంటను
చెలగి వెలసి ఈవు - శ్వేతవర్ణ
కాంతి తోడ మూషి - కంబు పైతిరుగునిన్

56. వక్రతుండుగనుచు - చక్రతుండుడవని
కృష్ణపింగళాక్షు - విష్ణుడనుచు
లంబవుదరుడనుచు - సంబాసుతాయని ॥ నీకు ॥

57. వికటుడనుచు నిన్ను - విఘ్న రాజంచను
బాలచంద్రుడనుచు - భక్తిగలిగి
గణపతనివినాయ - కాయనితలచుచు ॥ నీకు ॥

58. గజవదనయటంచు- గణపతినీ యొక్క
పదియురెండుపేర్లు - పదిలముగను
మూడు సంధ్యలందు - ముదముతో స్మరియించి ॥ నీకు ॥

59. వీని నెవరుమూడు - వేళల పఠియింత్రో
భక్తికలిగి విఘ్న - ముక్తి కలిగి
నుందురిలను వారు - నుమసుతానీదయ ॥ నీకు ॥

60. కంచుతేరు మీద - గౌరినందన నీవు
ననికివేగవెడలి - ననురవరుల
నేలకూల్చి కూల్చి - నేల వేదివిజుల ॥ నీకు ॥

61. కామితార్ధ ప్రదుడ - కామితార్థములకై
కొలుతునయ్య నిన్ను - కోర్కెలొసగు
కార్య సిద్ధులొసగి - కాపాడవేడెద ॥ నీకు ॥

62. నాగయజ్ఞసూత్ర నాకాధిపార్చిత
శూర్పకర్ణ గుజ్జు - సూర్యతేజ
వక్రతుండనీకు - చక్రాసనంబిత్తు ॥ నీకు ॥

63. అగ్రపూజనీయ - నుగ్రదానహంత
ప్రాస్వగ్రీ వదివ్య - బ్రహ్మరూప
లంబజఠరయనుచు - నంబపుత్రాయని ॥ నీకు ॥

64. విఘ్న పతిని నేను - విఘ్నంబులను బాపు
వాడభక్తితలచు - భక్తజనుల
కనుచు కంకణంబు - కరముల దాల్పవే ॥ నీకు ॥

65. అనియు తెల్పికూడ - నర్చించరయ్యనిన్
కలి నిజనులు కాల - కర్మప శత
గాక యున్న నిన్ను - గానంబుచేయరే ॥ నీకు ॥

66. నిన్ను మదిని దలతు - కన్న తండ్రీనాదు
విన్నపంబు వినుము - విన్నవింతు
చిక్కులన్నిబాపి - శ్రీఘ్రంబున బ్రోవు ॥ నీకు ॥

67. కాంచనంబు కోర - కరిబృందములకోర
హరుల గోర పరుల - సిరుల గోడ
కోరుకొందు తండ్రి - కోపమున్బో కార్పు ॥ నీకు ॥

68. కామ మావహింప - కన్ను మిన్గానరు
కామమావ హింప - కాంతి తొలగు
కామ మావహింప - కలుషాంబుధిన్ మున్గు ॥ నీకు ॥

69. కామ మావ హింప - కనుచూపు మేరలో
కల్గు వస్తుచయము - కానరాదు
కామమావహింప - కడకు తాచెడిపోవు ॥ నీకు ॥

70. కామ మావహింప - కామదాసందురు
కామదాసుకన్న - రామదాసు
లగుట కొరకు ప్రజలు - యత్నంబు సేయాలి ॥ నీకు ॥

71. కామ మనెడి శత్రు - కార్యమున్ననలేక
గృద్ధి వానిపగిది - గృహివసించు
గాన కామ జయము - కల్గించు నా తండ్రి ॥ నీకు ॥

72. క్రోధమునను తనువు - క్రొత్త రూపమునందు
క్రోధమునను కీర్తి - కూలిపోవు
క్రోధమునను జీవి - కోరికల్తీరవు ॥ నీకు ॥

73. క్రోధమునను శాంతి - క్రోధంబుచే నాయు
క్రోధమునను ఘనత - కూలిపోవు
క్రోధమునను చాల - గొడవలలోపడు ॥ నీకు ॥

74. క్రోధమునను తాను - కోరియాపదలొందు
క్రోధమునను శిరుల - కోలుపోవు
క్రోధమునను నోర్పు - కోలుపోదురు తండ్రి ॥ నీకు ॥

75. క్రోధమనెడి శత్రు - కుడువనీడన్నంబు
గానవాని పొందు - కార్యహాని
క్రోధ శత్రు జయము - కూర్చి ప్రోవుము తండ్రి ॥ నీకు ॥

76. లోభగుణముసోక - లాభాల కాశింత్రు
కడుపునిండకూడ - కుడువబోరు
నొంటినిండలోభు - లొలువలు దాల్చరు ॥ నీకు ॥

77. లోభమాప హింప - లోకు లేమనుచుంద్రొ
యనెడిభయములేక - యభములగుచు
ధర్మగుణములేక - దయలేక జనులుంద్రు ॥ నీకు ॥

78. లోభగుణమువలన - లోభులై పిశునులై
సొమ్ముకూడబెట్టి - సుదతి సుతుల
కైన తెలియనీక - దీనుల వలెనుంద్రు ॥ నీకు ॥

79. లోభమనెడి శ్రతు - లోగనునేర్పిచ్చి
వాని బారినన్ను - పడగ నీక
కావుమయ్య నన్ను - గౌరి నందన గొల్తు ॥ నీకు ॥

80. మోహభూతమునకు - మోహితులై జనుల్
మంచి చెడులు కూడ - యెంచలేక
కంటి కింపుగల్గు - కాంతలకామింత్రు ॥ నీకు ॥

81. మోహంలౌచు జనులు - దేహమే స్థిరమని
కాయపోషణమున - కాలమెల్ల
గడుపు చంద్రుగాని - కాంతురే నిన్మది ॥ నీకు ॥

82. మోహమావ హింప - ముక్తికి దూరులై
భక్తిలేక జనులు - భుక్తిగోరి
దానికొరకు యెట్టి - దానమైనను గొంద్రు ॥ నీకు ॥

83. మోహశత్రుజయము - మునులకు గాక యీ
మలినదేహులకును - కలుగ గలదె
మోహ శత్రుగెలువ - ముదముతో దీవించు ॥ నీకు ॥

84. మదము హెచ్చుజనులు - మంచిని చెడ్డను
గానలేరు మహిని - కాని పనులు
చేయు చంద్రు మంచి - చెప్పిన వినబోరు ॥ నీకు ॥

85. మదము హెచ్చుతమకు - నెదిరికి గలతార
తమ్యమెరుగలేరు - తమకుతామె
గొప్పవారమనుచు - చెప్పుదుర్గొప్పగా ॥ నీకు ॥

86. మదము కల్గువారు - మదిర పానులవలె
సంచరింత్రు పరుల - మంచిగనరు
పైకి నురుకు చంద్రు - వైరంబునేగోరు ॥ నీకు ॥

87. మదముయనెడి శత్రు - మదమడంచగ నాకు
సాయపడుముదేవ - సన్నుతింతు
మాటలోన కూడ - మదమురానీయకు ॥ నీకు ॥

88. మత్సరంబు కల్గ - మనుజులు దనుజులై
బరగు చంద్రభువిని - మొరటులగుచు
సాటివారిలోన - మేటి తామేయంద్రు ॥ నీకు ॥

89. మత్సరంబుకల్గ - మనుజులు కలవారి
రూపుమాపవారి - దాపుచేరి
యాప్తులట్లు మెలగి - యరయ గోతులు తీయు ॥ నీకు ॥

90. మత్సరంబుగల్గ - మనుజులు కలవారి
సంపదలను కాంచి - కంపమొంది
వాని నాశనంబు - వసుధ గోరుచునుంద్రు ॥ నీకు ॥

91. మచ్చరంబు కలుగ - మచ్చ యేర్పడుతన
జీవితాంతముండు - చెరిగిపోదు
మత్సరసురు గూల్చు - మర్మంబెరింగించు ॥ నీకు ॥

92. సత్యమనగ నెపుడ - సత్యము బలుకమి
వినిన దానినెల్ల - వినినయటుల
చెప్పుటగును గాన చెప్పించు సత్యమున్ ॥ నీకు ॥

93. సత్యమనగ నిజము - నిత్యము నిజమునే
చెప్పవలయుగాని - చెప్పరాద
సత్యమెట్టి యెడల - సత్యమున్స్వీకార్చ ॥ నీకు ॥

94. ఎట్టి కష్టమైన - యెట్టి నష్టంబైన
కడకు కంఠమందు - కత్తివచ్చి
పడగనున్ననిజము - పలికించునా తండ్రి ॥ నీకు ॥

95. నిజము నిజము నిజము - నిజమునే పలికించు
పూసగ్రుచ్చినటుల - పొల్లుపోక
యుండ్లునట్లునాకు - నండనీవైయుండి ॥ నీకు ॥

96. దయతోనుండవలయు - ధరణి జీవులయందు
దయతోబోలు గుణము - ధరణికలదె
ధరణి జీవులకును - దయను ప్రసాదించు ॥ నీకు ॥

97. సర్వజీవులందు - సమముగా మెలగున
ట్ల విటి చెవిటి వారి - నాదొకొనగ
యెడద యందు దయను - నేర్పరచుము తండ్రి ॥ నీకు ॥

98. సాటిమానవులను - చల్లగా చూడగా
సాటివారినెంతొ - సాదరమున
పల్కరింపదయను - ప్రసాదించు ప్రజకు ॥ నీకు ॥

99. దయలోదైవ ముండు - దయలోధర్మంబుండు
దయలో దానముండు - దయలోనోర్పు
దయలో సౌఖ్యముండు - దయను ప్రసాదించు ॥ నీకు ॥

100. శౌచమునసుజనులు - సౌఖ్యంబుగానుంద్రు
వ్యాధులెల్ల తొలగు - నాధులెడలు
గాన శౌచవ్రతుల - కాపాడునా తండ్రి ॥ నీకు ॥

101. శుచిగ నుందురేని - మంచి యారోగ్యమున్
దానివలన బలము - ధనముగలిగి
సుఖము పొందునరులు - శుచిని ప్రసాదించు ॥ నీకు ॥

102. తెల్లవారు జాము - చల్లని నీటిలో
స్నానమాడి విధిగ - సంధ్యవార్చి
ధౌత వస్త్రములను - ధరియింప శుచియగు ॥ నీకు ॥

103. శౌచమనగ శుచియె - శౌచంబనగశుభ్ర
మగును శౌచమనగ - హాయిగాదె
గాన శౌచపరుల - కాపాడునా తండ్రి ॥ నీకు ॥

104. ప్రేమయనగదైవ - ప్రేమయే ప్రేమయో
వ్యక్తి వస్తు ప్రేమ - యగునె ప్రేమ
దైవ ప్రేమనాకు దయసేయుమో తండ్రి ॥ నీకు ॥

105. వర్ష వర్షమునను - వరసిద్ధి గణపతే
శుద్ధ చవితి నాడు - నిద్ధరిత్రి
భక్తి శ్రద్ధ కలిగి - రక్తి పూజించితి

106. నీదు దయనుగాదే - నేను నా పిల్లలు
బంధు జనుల మధ్య -పరువుగాను
భుక్తికేమి లోటు - భువిలేక యుంటిమి

107. తల్లి దుర్గమాంబ - తండ్రి శంకరరావు
హనుమదాసటందు - రవని నన్ను
పద్యములు రచించి - పదముల చేర్చితి
స్వీకరించు తండ్రి - యేకదంత

108. దీని చదువ వ్రాయ - వీనుల విననను
మనుజులెవ్వరైన - మానవులుగ
వారి మనువుమయ్యా - వరల సంపదలతో
మంగళంబు నీకు - మార్తండసమతేజ
మంగళంబుసర్వ - మంగళసుత
మంగళంబు నీకు - మహితలంబోదర
మంగళంబు గొనుమ - నంగరూప

ది. 2-9-83న 26-9-83న సమాప్తం

ఎత్తివ్రాత ది 18-3-1998 సం॥

శ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీ

శ్రీ కనకదుర్గ శతకము



రచయిత

కామరాజుగడ్డ హనుమంతరాయశర్మ

శ్రీ కనకదుర్గా శతకము

(ఆటవెలదులు)

27-3-1983

1. శ్రీయు వాణి గిరిజ। సీతరాధయు నీవె
కాళికాంబవీవె। కయ్యమునను
మహిషుడాదిగాగ। మనుజా శనుల హంత్రి
కరుణ జూడు తల్లి! కనకదుర్గ॥

2. మమ్ము కన్నతల్లి। మా తల్లి వీవెగా
తల్లులకును గూడ। తల్లి వీవు
తల్లి నిన్నెదలతు। ముల్లములందున
కరుణ జూడు తల్లి! కనకదుర్గ॥

3. మమ్ము మరువకమ్మ। మాయమ్మ దుర్గమ్మ
నమ్మియుంటిమమ్మ। నెమ్మనముల
అందనీవెయగుచు। చెండు దుర్గణముల
కరుణజూడు తల్లి! కనకదుర్గ॥

4. పిల్లవాండ్రు చేయు। యల్లరిగని తల్లి
ఓర్పుతోడ మంచి। నేర్పిదిద్దు
అట్లె మాదు దొసగు। లిట్లె సహించవె
కరుణజూడు తల్లి! కనకదుర్గ॥

5. ఎల్లవేళలందు। యెచ్చటనున్నను
పిల్లలమునుగాదె। తల్లి నీకు
కల్లకపటమెల్ల। తల్లి సైరింపవె
కరుణజూడు తల్లి! కనకదుర్గ॥

6. నీవె తల్లిదండ్రి। నీవె గురువుండవు
నీవె నాదు త్రాత। నీవె భ్రాత
నీవె తోడునీడ। నీవె సఖుండవు
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

7. కంచిలోన నీవె। కామాక్షివే తల్లి
మధురయందు నీవె। మత్స్య నేత్రి
కనగ విజయవాడ। కనకదుర్గవు నీవె
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

8. భద్రగిరిని సీత। భ్రమరాంబ శ్రీ గిరి
కాశి విశ్వనాథు। కాంతవీవు
అల్పమతులగావ। నవతరించితివమ్మ
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

9. కలియుగంబునందు కలిమానవులగావ
జాలి గలిగి భువిని। వెలసితమ్మ
ఆలసింతువేల। జాలిలేదా తల్లి
కరుణజూడు తల్లి కనకదుర్గ॥

10. మాదుమందిరమున। నీదు పూజలు చేసి
భక్తితోడ నీదు। భజన సల్పు
మమ్ముమరువకమ్మ। మాయమ్మ దుర్గమ్మ
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

11. కాలహరణమేల। కాపాడగారావు
కరుణజూడరావు। మొరలు వినవు
దిక్కునీవెగాక। దిక్కువేరెవ్వరు?
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

12. మూలమీమెతల్లి। ముక్కోటి వేల్పుల
రూపుదాల్చినరుల। దాపుజేర్చు
ఆదిశక్తివి నీవె। ఆదరింపగరావె
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

13. అజుని విష్ణు రుద్రు। నష్టదిక్పాలక
వరుల సృష్టిజేసి। వారివలన
జగతిపాలనంబు। సల్పంగ జేయవె
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

14. సూర్యచంద్రుల నెడు। సూటి నేత్రములతో
గాంచుదీవు జగతి। గానరావు
కనగ, భువనమెల్ల। తనువు గాదే నీకు
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

15. మణిమయంబులైన। మణిద్వీపమందున
పాలకడలియందు। ఫాలనేత్రి
వగుచునందు వీవు। 'నార్తి'। శక్తులు గొల్వ
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

16. శక్తిమంతులందు। శక్తి వీవౌదువు
శక్తిలేని నాడు। శక్తిహీను
లగుదురెల్లవారు। నగుపాట్ల పాలగు
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

17. అజుని హరిని హరుని। యందు శక్తివినీవు
నీవు కల్గవారు। నిఖిల జగము
సృష్టి స్థితియు లయము। చేయుచుండిరి గాదె
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

18. హరిహరాది యమరు। వరుల కజేయులౌ
మహిష రక్త బీజు। మాయ యసుర
కోటి గూల్చితమ్మ। కోరగా యమరులు
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

19. ధరణి సీతవగుచు। ధశరధ రాముని
చెట్టపట్టి నీవు। చెనటిదైత్యు
ధర సహస్ర శీర్షు సురశత్రు గూల్చవె
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

20. బంతులాడెదీవు। బ్రహ్మాండ భాండముల్
లీలచేతదాల్చి। ఫాలనేత్రి
సాటిలేరు నీకు। సచరాచరములందు
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

21. సర్వజీవులందు। సమముగా వర్తించు
తల్లివీవుయైన। దయను వీడి
సాధుజనులనేచ। సాధుల దండించి
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

22. సర్వసములు ఋషులు। సర్వసాక్షివి నిన్ను
హృదయకమలమందు। పదిలపరిచి
తన్మయత్వమునను। తల్లిధ్యానింతురు
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

23. ధరణియందుబుట్టి। పెరుగు జీవులు ముందు
అమ్మయనుచు నిన్ను నెమ్మనముల
గుర్తుపట్టి పిలచు। కూర్మిచూపెడినిన్ను
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

24. దివిజ వరులతోడ। దేవినీవాకరపరి
ముచ్చటించలేదె। ముక్త సరిగ
అఖిలమునకు నేనే। యాధారమనుచును
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

25. సౌఖ్యమందువేళ। చల్లనితల్లినిన్
తలపబోరు జనులు। తమకు కష్ట
కాలమందు తప్ప। కాలపు మహిమేమొ
కరుణజూడు తల్లి।కనకదుర్గ॥

26. సజ్జనులకు నీవు। సౌమ్యపురూపుతో
ధాత్రియందు కాళి। రాత్రి వగుచు
కానుపింతువమ్మ। కటిక దుర్జనులకు
కరుణచూడు తల్లి। కనకదుర్గ॥

27. కర్మలందు కామ్య। కర్మముల్ నిష్కామ
కర్మలనుచు రెండు। కర్మలుండు
కామ్యకర్మకన్న। కామ వర్జ్యమె మేలు
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

28. పసిడిరూపు దాల్చి। పరగినకతననిన్
కనకదుర్గ యంద్రు। కన్నతల్లి
శ్యామరూపవగుట। శక్తికాళిక యంద్రు
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

29. గౌరవర్ణమగుట। గౌరియందురు నిన్ను
లక్ష్మినొసగుకతన। లక్ష్మియంద్రు
విద్యలొసగునిన్ను। వేద్క శారదవంద్రు
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

30. జనకుపెంపు వలన। జానకి వందురు
భూమిదొరుకు భూమి। పుత్రివంద్రు
హలము నందు కలుగ। నవనినిన్ సీతంద్రు
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

31. మహిషుగూల్చ మహిషు మర్ధని వందురు
ఫాలనేత్రవగుట। ఫాలనేత్రి
భవననేతవగుట। భువనేసి యందురు
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

32. కన్నతల్లిరావె। కల్పవల్లి రావె
మల్లి మల్లి మరుని। తల్లి రావె
మెల్ల మెల్లగాను। చల్ల చల్లగ రావె
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

33. శరణు శరణు తల్లి। శరణంటినా తల్లి
శరణు శరణటంచు। శరణు వేడ
శరణమొసగ వేల? సత్వరమే వచ్చి
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

34 పలుకు వినవదేల। పలుకాలకించివే
పలుకు పలుకు వినగ। తలపుమమ్మ
పిలచిపిలచి నిన్ను। యలసియుంటి గదమ్మ
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

35. నిన్నుగాంచ తల్లి। నెమ్మది గాంక్షింతు
నాదుగాంక్ష దీర్పు। నబ్జనేత్రి
కనికరించి నన్ను। కానుపించుము తల్లి
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

36. బాల్యమందునాటఃపాటల గడపితి
యుక్తవయసునందు॰ భక్తిలేక
నీదుపాదపూజ॰ నేనో చనైతిని
కరుణజూడు తల్లి॰ కనకదుర్గ॥

37. బాల్యమందుతోటి॰ బాలురగూడుచు
నడిమి వయసు నందు॰ నాతిగూడి
నీదు నామస్మరణ॰ నే చేయనైతిని
కరుణజూడు తల్లి॰ కనకదుర్గ॥

38. పసితనంబునందు॰ బాల్య చేష్టలతోడ
వయసుగడిచెబంధు॰ వర్గసేవ
నీదు భజన చేయ॰ నీమమబ్బదు తల్లి
కరుణజూడు తల్లి॰ కనకదుర్గ॥

39. వార్ధకంబువచ్చె॰ వదలిపోవక యాశ
వృద్ధిగాంచుచుండె॰ బుద్ధి సడలె
తనువు పాటవంబు॰ తప్పుచునుండెను
కరుణచూడు తల్లి॰ కనకదుర్గ॥

40. హస్తవాక్పటుత్వ మది తప్పుచుండెనో
తల్లి నన్నుగావు॰ తరుణ మిదియె
తనయు తప్పులన్ని తల్లి క్షమించినన్
కరుణజూడు తల్లి॰ కనకదుర్గ॥

41. షష్టిపూర్తిమయ్యె॰ సరసకవిత్వము
అబ్బెనీదు కృపను॰ యాదిశక్తి
కవితవృద్ధిచెంద॰ కనికరింపుము తల్లి
కరుణజూడుతల్లి॰ కనకదుర్గ॥

42. ఐహికంబు లెంతో। నాశింతురే కాని
అమ్మనిన్ను తలచ। రమ్మజనులు
నిను తలంచు బుద్ధి। మనుజుల కొసగుము
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

43. నిను తలంచనట్టి। మనుజుల సంపద
పాలుబూది కలయు। భంగి గాదె
నీదు తలపె జనుల। నిత్యసంపద తల్లి
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

44. తల్లితల్లితల్లి। తల్లుల తల్లినిన్
తెలియవలయునన్న। దేవి నీదు
కరుణకలగలవలయు। గాననన్ కరుణించు
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

45. విద్యనేర్చునట్టి। విద్యార్థి తనగురున్
కొట్టితిట్టి హింస। బెట్టనేని
కొరవితోడ తలను। గోకుటయగుగాదె
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

46. నాదునడకలెల్ల। నీదు ప్రదక్షిణ
నాదుచేతలెల్ల। నీదుపూజ
నేను తినునదెల్ల। నీనివేదనముగ
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

47. అమ్మనీవె బిడ్డ। నెమ్మది గనకున్న
యిమ్మహొవరుగాంతు। రమ్మనన్ను
తల్లి దండ్రి గురువు। దైవంబునీవెగా
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

48. జన్మగృహము నీకు। సౌగంధ పద్మంబు
అత్తవారి గృహము। హరి హృదయము
అగును లీల గృహము। లార్తుల హృదయముల్
కరుణజూడు తల్లి! కనకదుర్గ।

49. మనసు వాక్కుకాయ। మున చరణంబుల
నేత్రములను శృతుల। గాత్రములను
నేను చేయుదొసగు। నీవు క్షమించినన్
కరుణజూడు తల్లి! కనకదుర్గ।

50. ఆదరింపవేల। నన్నుడనా తల్లి?
కోపగింతువేల। కొడుకుగాన?
నీవెదిక్కటంచు। నిన్నె నమ్మితి తల్లి
కరుణజూడు తల్లి! కనకదుర్గ।

51. అండనీవటంచు। యాదరింతువటంచు
దండిగాను నమ్మి। యుండు నాకు
అండనీవుగలిగి। యాదరింపవె తల్లి
కరుణజూడు తల్లి! కనకదుర్గ।

52. పండితుడనుగాను। పార్వతీదేవి, నిన్
పద్యరత్నములను। పదము చేర్చి
నర్చ్య సల్పితమ్మ। నా తల్లి, నీ దయ
కరుణజూడు తల్లి! కనకదుర్గ।

53. వేదవేద్య నీవు। విశ్వేశుభార్యవు
విశ్వమాతవీవు। విశ్వహితము
కోరుతల్లి నీవు। కోరిక లీడేర్చి
కరుణజూడు తల్లి! కనకదుర్గ।

54. పాహి పాహి పాహి। పాహిమాం పాహిమాం
పాహి పాహి పాహి। పాహి పాహి
పాహియంచు వేడ। పాలింప రావేల?
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

55. మాలసూత్రమట్లు। నాలపాల విధాన
పూలతేనె వలెను। పుడమిజీవు
లందు నుండువీవు। నన్నిటియందున
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

56. కలిమి కల్గునాడు। కనరు తల్లీ నిన్ను
కలిమిలేనినాడె। కాంతురమ్మ
కలిమి కన్నలేమి। కలికాలమున మేలు
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

57. కలిమికల్గువారు। గర్వంబు విడనాడి
కనకదుర్గ నిన్ను కాంచిమదిని
కన్నతల్లి మమ్ము। కాపాడ మనవలె
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

58. కలిమిలేములెపుడు। కావడికుండలు
అనుచు పెద్దలంద్రు। గనుక బుధులు
కలిని లేమియందు। కనవిచారింపరు
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

59. కన్నతల్లి మనసు। వెన్నవంటిదియని
పెద్దల నగవిందు। నిద్ధరిత్రి
నాదుకన్నతల్లి। నన్నేలబ్రోవవు?
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

60. నిను తలంచుచున్న। నిను తలంచకయున్న
కన్నబిడ్డగాగ। నన్నుగాంచి
నాదు దొసగులెల్ల। నా తల్లి క్షమించు
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

61. నాదు హృదయమందు। నీదు పదమ్ముల
చేర్చి భక్తి పూజ। చేతు తల్లి
నాదు హృదయమనెడి। వేది నిల్వుము తల్లి
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

62. హృదయ కమలమందు। సదమలాత్మిక నిన్ను
సన్నుతింతు నన్ను। గన్న తల్లి
నాదు హృదయ సీమ। యందు నిల్వుము తల్లి
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

63. నేను యెచటికేగ। నేనేమి చేసిన
ఏది వినుచునున్న। యేదిగనిన
ఏది తినిన, వ్రాయ। యెంచు నీసేవగా
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

64. పూర్వ జన్మపుణ్య। మునసునే నీ జన్మ
మందు నీదు సేవ। పొందియుంటి
ముందు భువమునైన। మోక్షము చేకూర్చి
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

65. కులమతాలు గుంట। కూలెను హింసలు
ప్రబలె దోపిడులును - వసుధయందు
నిత్యకృత్యమయ్యె। నెక్కడ జూచిన
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

66. ఈర్ష్య,స్వార్ధ చింత। యెచ్చట జూచిన
దైవచింత సడలె। ధర్మమెడలె
మోసగించు వేష భాష లెక్కువయయ్యె
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

67. కలిసి మెలసి యుండ। వలెనంచు కులమతా
లేలయంచు? నిపుడు। లేవటంద్రు
కలసి మెలసి యుంట। కులమతాలడ్డమా?
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

68. ఒకకుటుంబమందు। యొక తల్లి బిడ్డలె
కలసి మెలసి యుండ। కలుగునొక్కొ?
కంచమంచములకు। కలహించుచుందరే?
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

69. కులమతంబులున్న। కలిసి మెలగ వచ్చు
కులమతాలుయడ్డు। కలుగబోవు
అవని తనువునందు। నవయవంబుల మాడ్కి
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

70. ఏమతంబు వారు। నామతంబునె యుండి
ఆ మతానుసార। మవనినడచి
ఇరుగు పొరుగు వారి। యిక్కట్టులను మాన్ప
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

71. మంచి పార్టీ మాది। మా పార్టీ మంచిది
మంచి మేము చేతు। మంచు పలుకు
చంద్రుగాని నేత। లుంద్రు స్వార్థాత్ములై
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

72. ఐకమత్యమంచు। నైక మత్యమటంచు
ఆలపించువారె। యలిగి యలిగి
పార్టీ మారి మారి పార్టినేర్పరతురు
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

73. తనకుదైవమిచ్చు। దానిలోనెక కొంత
పరుల కిచ్చివారి। బాధలుడిపి
పగలు రాత్రియనక। పరమేశినినుయెంచ
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

74. కలిగినంతలోనె। కమ్మగా భుజియించి
కలిగినంతలోనె। కరుణ కలిగి
కలిని దీనజనుల। కాపాడునట్లుగా
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

75. పరుల సొమ్ము విషము। పగిదిగా భావించి
పరుల బాధ తనది। పగిదినెంచి
పరులకష్టమందు। వారినాదు కొనంగ
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

76. తప్పులెన్నువారు। తమతప్పుతాముందు
తెలిసి నొరుల తప్పు। తేల్చవలయు
గానవాదు తప్పు। గనునేర్పు గరుణించు
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

77. తప్పు చేసితాను। తప్పు చేసితినంచు
తప్పు తెలిసికొనుట। యొప్పుగాదె।
తప్పుచేసిదాని। కప్పి పుచ్చుటముప్పు
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

78. నిన్ను కనగ వినగ। నిన్ను తెలియగ మాకు
కండ్లుచెవులు మనసు। కరుణనిచ్చు
తల్లివనుచు నిన్ను। తప్పక ధ్యానింతు
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

79. నీదు పూజ చేయ। నీ యాలయముకేగ
నిన్స్మరింప మరియు। నిన్తలంప
కరయుగంబు పదయుగంబు బుద్ధియునీవె
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

80. కరములనగ నిన్ను। కరుణతో నర్చించు
కరము కరములౌను। శిరమనంగ
శిరసు వంచి మ్రొక్కు। శిరము శిరంబౌను
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

81. నాలుకనగ నీదు। నామాల పలికెడి
నాల్కనాల్కయగును। నాదు తల్లి
నిన్నుగనెడి కళ్ళు। నెన్నగా కండ్లౌను
కరుణజూడు తల్లి కనకదుర్గ॥

82. నీకు పూలుగోసి। నీకు పూజలు చేయు
కరములనగ నవియె। కరములవని
పద్మగుళ్ళకేగు। పదములే పదములు
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

83. నోరు నెవ్వనిన్ను। నుడువ నేరని నోరు
నోరు గాదుచెట్టు వేరుగాని
నిన్ను గనని కండ్లు। నెన్ననెమలి కండ్లు
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

84. నిన్ను పాడలేని। నీదు సేవలులేని
తనువుగాదు నడవి। తరువుగాని
నిన్ను వినని చెవులు। నెన్నకొండ బిలాలు
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

85. నీకు వాడనట్టి। నీకు నర్పింపని
ధనము ధనము గాదు। ధరణి, నరక
సాధనంబుగాని। సచ్చిన్మయీ తల్లి
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

86. పాలకేడ్చునట్టి। పసివాని పగిదినే
భాగ్య హీనుడగుట। భాగ్యమునకు
నేడ్తు నిన్ను మరచి। నెపుడునన్ బ్రోతు వో?
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

87. కంటియెందుటనేవి। కన్పడునో వాని
గోరుచుండు మనసు। గోరదెపుడు
నీదు సేవతల్లి। నెట్లునన్ బ్రోతువో
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

88. కంటితోడజూడ – కనబడు వస్తువుల్
నాశమగునటంచు। సంద్రు బుధులు
అనుచు వినియునరులు। వానినే కనుచుంద్రు
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

89. అడవికేగ జాల। నాయాసపడ జాల
నొడలు బడలుచుండ। కఠిన తపసు
చేయజాల తల్లి। చింతింతు నిన్మది
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

90. అడవికేగి నచట। నెడద పై పుట్టలు
పెట్టుచుండ తేళ్ళు। కుట్టుచుండ
పాములొంటిపైన। ప్రాకగా నెట్లోర్తు?
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

91. తల్లినాదు భార। మెల్ల నీవే వహి
యింపుమనుచు నన్ను। తింపుచుంటి
నాదు విన్నపంబు। నాలించి వేగమె
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

92. అన్ని దానములను। నన్నదానమె మేలు
అనుచు పలుకు చుందు - రవని బుధులు
ఉన్నదానిలోనె। యన్న దానము చేయ
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

93. వేళకొచ్చు నతిథి। వేడ్కతో పూజింప
వలయు స్వయము విష్ణు। వగుట నతడు
ఆదరమున వాని। కాతిథ్యమివ్వగా
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

94. తల్లి తల్లి తల్లి। తల్లీ యటంచు। నా
తల్లి నిన్ను పిలువ। తనయు పలుకు
లాలకింపవేల? నాదరింపవదేల?
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

95. మౌనమునను ప్రాణ। మానముల్ నిలుచును
మౌనమునను కలహ। మూనరెవరు।
గాన మౌనమూన। గాంక్షింతు మదిలోన
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

96. మౌనమునసులోక। మాన్యత కలుగును
మౌనమునను శాంతి। గనును నరులు
గానమౌనమూన। గాంక్షింతు నమ్మరో
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

97. మౌనమునను గాదె। మౌనీంద్రులెల్లరు
శాంత శమ దమాది। సద్గుణములు
గలిగి వెలుగలేదె। గాంక్షింతు మౌనమున్
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

98. మౌనము ననులోన। మసలునార్వురు శత్రు
లణగియుంద్రు మౌన। మునసుసుఖము
మౌనమునను శుభము। మౌనమున్ గాంక్షింతు
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

99. మౌనమునను శాంతి। మౌనంబు చే నాయు
వృద్ధియగునటంచు। నంద్రు బుధులు
గనుక మౌన మఖిల। జనులకు నందించి
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

100. మౌనమునను చాల - మంచి గుణాల్ గల్గు
మౌనమునను మోహ। మంతరించు
మౌనమునను శాశ్వ తానందమొనగూడు
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

101. మౌనమునను జ్ఞాన। మను ధనంబు లభించు
మౌనమాచరింప। మౌనియగును
మనుకేల కల్గు। గనసంశయంబులు?
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

102. ధరలో మౌనమునను। పరిపూర్ణమానంద
మనుభవించు నరుడు। మాయదాటు
మౌనవ్రతము సాటి। మౌనమేయగు తల్లి
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

103. తల్లినీదు చరణ। మెల్ల వేళలనరుల్
హృదయ కమలమందు। పదిల పరచి
సన్నుతించునట్టి। చక్కని వరమిచ్చి
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

104. మంచి పనులు చేయ। మంచినే కాంక్షింప
మంచి మాటలాడ। మంచిగనగ
మంచి వినగతలప। మంచివరాలిచ్చి
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

105. దైవమందు భక్తి। దేవతార్చన రక్తి
దైవసములయందు। దైవభక్తి
సాటి మానవులను। సాకెడి వరమిచ్చి
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

106. దీనిచదువు వారు। దీనిని విను వారు
వారు యెవ్వరైన। పరమ కరుణ
వారి బాధలుడిపి - వారిని దరిజేర్చి
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

107. కామరాజుగడ్డ। కలశాబ్ధి చంద్రునన్
హనుమ దాసటంద్రు - నవని జనులు
నీదు కరుణ వ్రాసి। నీకిడితిని బ్రోవు
కరుణజూడు తల్లి। కనకదుర్గ॥

108. మంగళంబు తల్లి। మంగళమో తల్లి
మంగళంబు సర్వ। మంగళాంబ
మంగళంబు నీకు। మంగళదాయిని
మంగళంబు గొనుచు। మమ్ము బ్రోవు॥

-శ్రీ కనకదుర్గ శతకం సంపూర్ణం-

శ్రీ శంభు శతకము



రచయిత

కామరాజుగడ్డ హనుమంతరాయశర్మ

[illegible]

[illegible]

[illegible]

శ్రీ శంభు పద్య శతకము

(కంద పద్యములు

5-8-1983

1. శ్రీ కైలాస గిరీశా
లోకైకేశ్వర త్రినేత్ర లోకాధారా।
నాకైకాధిప పురహర
నాకై వారమును గొనుము। నటవరశంభో॥

2. శ్రీ గౌరీశ మహేశా
నాగాభరణాసురాగ। నందితురంగా।
నాగారి వాహమిత్రా
సాగర గంభీర నన్ను। సాకవ శంభో॥

3. శరణా గత వత్సల భవ
హర మృగధర నళిన నేత్ర। నంభోజభవా।
మరవందిత పాదాబ్జా
శరణంటిని పదములంటి। సాకుము శంభో॥

4. శంకర శంభో భక్తవ
శంకర గౌర్యర్థ దేహా। శర్వమహేశా।
శంకర దుష్టాసురనా
శంకర ననుగావుమయ్య। సరగున శంభో॥

5. నావంతు నిన్ను తలచుట
నీవంతగునన్నుబ్రోవ। నీశ్వర నిను। నా
భావం బందున నిల్పితి
నీ వంతే మిగిలె నింక। నీశ్వర శంభో॥

6. నిను పూజించుట నాపని
నను నేలుట నీనపనయ్యా నభవ దయాళో।
నిను నర్చించితినయ్యా
ననునేలుట మిగిలె నీకు। నటవర శంభో॥

7. నినుజూడ వలె నటంచును
మనసున నాకాంక్ష పొడమె। మంగళకర। నా
మనసున పొడసూపవయా
నిను నమ్మితి దేవ దేవ। నిత్యుడ శంభో॥

8. శంభో శంకర శివ శివ
శంభో హర హర యటంచు। సాంబ యటంచున్
శంభో పురహరయనినే
శంభో నిను పిలువ రావ। సరగున శంభో॥

9. శిరమున గంగను దాల్చుచు
కరములను త్రిశూలఢమరు। గములను మరియున్।
నురగాభరణంబులతో
మెరసెడి శివ నీకు దండు। మిడెదను శంభో।

10. భస్మవిభూషిత గాత్రా
విస్మయ చరితా పురారి। విశ్వేశశివా।
సంస్మరణ చేతు తండ్రీ
విస్మరణను చేసి నన్ను। విడువకు శంభో॥

11. లింగా లింగా భోళా
లింగా లింగాయటంచు। లింగాయనుచున్।
లింగా లింగా యటంచును
లింగా నిను దలతునయ్య। లింగా శంభో॥

12. తలచితి తలచితి తలచితి
తలచితినిన్ తలచి తలచి। తత్పర మతినై।
తలచి తలచి యలసితి। నా
తలపున నివసింపు తండ్రి। తప్పక శంభో॥

13. శివశివ శివశివ శివశివ
శివ భవ భవ భవయటంచు। శివ శివ యంచున్।
శివశివ భవభవ హరహర
శివశివ యని దలతునిన్ను। శివ శ్రీ శంభో॥

14. పిలచిన పలుకవ దేలా
తలచిన నన్గనవదేల। తనయుని పలుకుల్।
యిలలో తలిదండ్రులకును
నలుకకు కారణము లౌనె। సభవా శంభో॥

15. పిలిచిన నోయని పలుకుచు
పిలచిన యంతటనే వేగ। ప్రేమ దలిర్పన్।
చలమిడచి రావ దేవా
కలిదోషములడచి నన్ను। కావుము శంభో॥

16. నిను మది నిలుపుచు తలచుచు
నిను వినుచును గనుట వలన। నిరయము దొలగున్।
యని మనమున దలచెద నను
కనికరమున నరక మడచి। కావుము శంభో॥

17. చిత భస్మము తనవంతుట
సతతము ధరియించి తలను। చంద్రుడు మెరయన్।
పతితుల పావనులనుగా
గతపాపము బొలియజేయు। ఘనుడవు శంభో॥

18. శంభోయని శంభోయని
శంభో శివశివ యటంచు। శంకర యనుచున్।
శంభో సాంబ యటంచును
శంభోయని తలతు బ్రోవు। స్వామీ శంభో॥

19. కరయుగము చరణ యుగమును
యురము లలాటమును మరియు। యున్నత భుజముల్।
ధరణికి మోపుచు మ్రొక్కెద
నరయగ సాష్టాంగ ముగను। నను గను శంభో॥

20. నమ్మితి నీ చరణంబులు
నెమ్మనమున పదిలపరచి। నెరుగవె శంభో।
యిమ్మహిలో భక్తుల హృద
యమ్ములలో దాగియుండు। హరుడవు శంభో॥

21. హరహర హరహర హరయని
పురహర పురహర యటంచు। ముదముతొ హరనిన్।
సురనర ఖేచర భూచర
ధరజీవుల కెల్ల పతిగ। దలచెద శంభో॥

22. కరి చర్మాంబర। నరసుర।
గరుడోరగ యక్ష భుజగ। గణముల కెల్లన్।
నరయగ పతి వీవౌటను
కరములు చేరిచి నుతింతు। కనుమయ శంభో॥

23. శివ నీ పంచాక్షరమును
భవ తారకమంచు నెంచి। బాల్యము నందున్।
నవనిలొ పిల్లల కెల్లను
నవసరముగ దిద్దబెడుదు। రయ్యా శంభో॥

24. కరుణా వరుణాల యుడవె
శరణార్థులు శ్రమలు చెంద। చల్లగ నీవా।
గిరిశిఖరమందు గౌరీతొ
సరసాలాపంబులాడు। సైతురె శంభో॥

25. అలనాడా సిరియాళుని
నలయించవె పట్టుబట్టి। నందరు చూడన్।
చలమున నలుక వహించవె
కలుషంబు లడంచి వాని। కావగ శంభో॥

26. భక్తుల బ్రోచుట నైజ। మ
భక్తుల శిక్షించుటలును। భక్త వరద। నీ
శక్తికి నైజము గావున
భక్తుడనన్ గావు తండ్రి। వరదా శంభో॥

27. ఎంతటి భక్తుని కైనను
సుంతయినను దోషముండు। చూడన్ చూడన్।
పంతంబు బట్టి నాయిసు
మంతగు దోషం బడంచు। మయ్యా శంభో॥

28. తెలిసీ తెలియక జేసిన
కలుషము లన్నియును బాపి। కలుషహరా। యే
కలుషములు లేని జీవిత
మిలను ప్రసాదింపవయ్య। యీశ్వర శంభో॥

29. తెలియక జేసిన పాపము
తెలియదు యది యెంత గలదొ। తెలిసి తెలిసి। నే
నిలలో చేసిన పాపము
తెలుపగ లేనంత గలదు। దేవా శంభో॥

30. పరమేశ్వర నీ నామము
పరిశుద్ధుల జేసి నరుల। పాపము బాపున్।
నిరతము నీ నామమునే
స్మరియింప ననుగ్రహించు। మరువక శంభో॥

31. ఏంతంత పాప రాశిని
విం తగ పోజేయ గలదొ। విశ్వేశ్వర। నీ
మంత్రంబందున యర్థము
సందర్భంబైన జేయ। రసురులు శంభో॥

32. నీ మహిమ తెలియ వశమే
నీ మహిలో నేరికైన। నిర్జరులైనన్।
నీ మహిమ తెలియ నేరరు
నీ మహిమను తెలియ నేర్తు। నే? శివ శంభో॥

33. శంకలు యేలను నాపై
కింకరుడను గాన? నిన్ను కీర్తించన? నా
కింకను రక్షకులెవ్వరు?
శంకించక బ్రోవు మయ్య। శంకర శంభో॥

34 ఇన్నేళ్ళకు యీ దీనుని
మన్నించి కవిత్వశక్తి। మనమలరగ। వి
ద్వన్నుతనిచ్చియు పాటలు
ఎన్నగ వ్రాయించి తయ్య। యీశ్వర శంభో॥

35. కవనము జెప్పెడి శక్తిని
శివనొసగితివయ్య నాకు। సేవింతునినున్।
భవహర వ్రాసెడి శక్తిని
శివయేల హరించితయ్య? శివశ్రీ శంభో॥

36. రాముడవని కృష్ణుడవని
సోమార్థ ధరుండు బ్రహ్మ సూరుయయండనుచున్
నీమముతో నిను తలచిన
కామము లీడేర్చి ముక్తి కనుతువు శంభో॥

37. హరియనగ హరుడనంగను
హర, నీవే యొాదు బేధ। మరయగ లే, దం।
తరమును యెంతురు నజ్ఞులు
నరకంబున గూలు వారు। నరయగ శంభో॥

38. హరి హరులకు బేధము లే
దరయగ హరిహరులు యొక్క రౌదురు చూడన్।
హరియె హరుడౌను। హరుడే
హరియౌ పరికించి చూడ। హరశ్రీ శంభో॥

39. బాధింపక భక్తుల నిల
వేధించక బ్రోవ వీవు। విశ్వేశ్వర। నన్
బాధించక వేదించక
శోధించక బ్రోవు స్వామి। సురనుత శంభో॥

40. చీటికి మాటికి కష్టము
లేటికి కలిగింతు స్వామి. యీశ్వర! యికనన్।
నీటను ముంతువొపాల
న్నాటిలో ముంచెదవు నీదె। భారము శంభో॥

41. కంటిని రెప్ప విధంబున
యింటిని పై కప్పురీతి। యికనైనను। నా
వంటిని యింటిని మరియ
న్నింటిని గాపాడు। మ్రొక్కు లివిగొను శంభో॥

42. అట్లాయట్లా మరి నే
నెట్లాగో నెట్టుకొనుచు। నీ సంసారం।
బెట్లెట్లో సాగింపగ
నట్లారక చూతువేల। న్యాయమె? శంభో॥

43. అకలుష చరితుడ హర। శివ।
సకలుషుడను దయను గనుము। సదయు డ హర। నే
తికమక పడి నిను మరచితి
చక చక నిట కరుగుదెంచు। స్వామీ శంభో॥

44. వింటిని కంటిని శివ। నిను
వంటి దయాగుణ సముద్రు। వరదు నరయ। గ
న్గొంట కడుదుర్ల భంబగు
నంటూ। నా మదికి తోచె। నయ్యా శంభో॥

45. నకనకలాడెడి నునుగని
పక పక నవ్వెద వదేల। పాముల దొర। నిన్
పక పక నవ్వరె జనములు
తిక మక పడితివి గదయ్య తెలియము శంభో॥

46. వరదాభయ హస్తములన్
శరణార్థుల కనికరించి। శ్రమలు బాపుచున్।
కరుణింతువు భక్తుల నిల
హర కరుణామృత తరంగ। హర శ్రీ శంభో॥

47. భోళా శంకరుడని నిను
వేళా కోళమును చేయ। విజ్ఞత యగునా?
కాళధర కాలకాలా
కాళాహి విభూషణాంగ। కావుము శంభో॥

48. విషధర భూషణ పశుపతి
విషమేక్షణ విశ్వరూప। విశ్వేశ్వర। యా
విషధర శయనుని సఖ నిను
విష భక్షణు వేదవేద్యు వేడెద శంభో॥

49. విషధర శయనుడు హరి। శివ
విషభూషణుడీవు। తెలియ। విశ్వాత్ములు। మీ
విషయము తెలియగ వశమే।
విషభక్షక బ్రోవునన్ను వీడకు శంభో॥

50. కన్నులు కలిగిన యందుకు
తిన్నగ నినుజూడ వలయు। దీనావన। లే
కున్నయవి కన్నులగునే?
నన్నాయవి నెమలిగనులు నగుగాశంభో

51. వినినను నీ గుణ గానమె
వినవలయును వీనులకును। విందుగ నెపుడున్।
నిను వినగోరని వీనులు
కనుగొనగా వీనులగునె। కనుమో శంభో॥

52. నిను పూజించిన కరములు
కనుగొనగా కరములౌను। గద। యిలలోనన్
నిను పూజింపని కరములు
కన। కరి కరములును గాక। కరములె శంభో॥

53. నిను గని మ్రొక్కిన శిరమది
కనుగొన శిరమౌను గాదె। కరిచర్మధరా।
నినుగని మ్రొక్కని శిరమది
కన। గార్ధభ శిరము గాక। గనుమో శంభో॥

54. పరమ పురుష! పరమాత్మా!
కరిచర్మధరా! కృపాళో! కరిముఖ జనకా!
ధరలో నీ సములెవ్వరు?
మరువకునన్ మ్రొక్కులిడుదు॥ మయ్యా శంభో॥

55. కరిచర్మమె వస్త్రముగా
ధరియించుచు జడలగంగ॥ దాల్చుచు పుర్రెల్
నురమున మాలగ దాల్చుచు
గిరిసుత నరమేనదాల్చు॥గిరిజా శంభో॥

56. భవ సాగర మగ్నుడ నే
భవ నిను ప్రార్థింపుచున్న॥ భక్తుడనయ్యా॥
భవమణచి బ్రోవుమయ్యా
శివ నిను నమ్మితిని చెంత॥ చేర్చుము శంభో॥

57. తవ నామమునే ననిశము
భవసాగర తరణి యనుచు॥ భావించి మదిన్॥
శివ నీ వర నామామృత
మవనిని గ్రోలితిని బ్రోవు॥ మనిశము శంభో॥

58. మనసార నిన్ను బిలచిన
కనికరమున బ్రోతువీవు॥ కరుణాకర॥ నే
మనసార నిన్ను బిలచితి
నను గావుము దేవ దేవ॥ నటవర శంభో॥

59. తల్లివి దండ్రివి నీవె
తెల్లముగా గురడ వీవె॥ దేవత వీవే॥
యెల్లరు బంధువులును॥ నా
యిళ్ళూ వాకిళ్ళు నీవె॥ యిరవుగ శంభో॥

60. కైలాసమందు నుండువు
యేలోకములందు నుండ। వెచ్చట భక్తుల్
ఫాలాక్షా పూజింతురొ
నేలన్ నివసింతు వచట। నిత్యుడ శంభో॥

61. స్మరహర నీ చరణము। భవ
హరణము భక్తాళి కెల్ల। ననిశము ధర। నా
భరణము లరయగ నీ మృదు
చరణమ్ములు భక్తి దలతు। శంకర శంభో॥

62. ముక్తిదములు చరణంబులు
శక్తిదములు భక్త జనుల। సౌఖ్యములకు। నే
రక్తితొ భక్తితొ తలచెద
ముక్తిన్ ప్రాప్తింప చేయు। మో శివ శంభో॥

63. పువ్వుగ దాల్చవె చంద్రుని
పువ్వులు నీ కిష్టమగుట। పూజింతునినున్।
పువ్వుల పద్యపు పూవుల
నవ్వకు నా పూజచూచి। నవ్వకు శంభో॥

64. పాలసముద్రము తరువగ
హాలాహల ముద్భవించి। నందర కాల్చన్।
హాలాహలమును వెన్నగ
లీలగ మ్రింగితివి కాదె। లింగా శంభో॥

65. త్రిపురాసురులను గూల్పగ
నపుడే నరదముగ నవని। నవరిచి బ్రహ్మన్।
యపుడే సారథిగా గొని
త్రిపురాసురులను వధించి। తివిగా శంభో॥

66. పందికి నై యర్జునునితో
పొందికగా రణము సల్పి భువి పడిన నినున్
బంధింపగ పైబడు నరు
నందంబును జూచెనీదు నాతట శంభో॥

67. శ్రీ రామ చంద్రు చరితము
నీ రామకు విని చెదీవు నిత్యము వరుసన్
నీ రామయు విను శ్రద్ధతొ
నారామ చరిత్ర మఘవి నాశము శంభో॥

68. మారేదు దళంబుల నిను
మారేదని పూజ సేతు మఘ నాశక నీ
యారేడు లోకములలో
యేరేడులు నీకుసములు? యాశ్వర శంభో॥

69. శివరాత్రి జాగరంబులు
శివ నీ పూజాదికములు శ్రీతవత్సల నా
భవ హరములు శివకరములు
యవగుణ హరములును యగును హరశ్రీ శంభో॥

70. పరిపరి విధముల వేడిన
పరికింపపదేల నన్ను పరమేశ్వర నా
పరితాప మణచి బ్రోవుము
పరిశుద్ధాత్మునిగ జేయు పావన శంభో॥

71. కల్లకపటములు యెరుగని
పిల్లడ నల్లాడుచుంటి పిలచి పిలచినిన్
తల్లడమందకు మనుచును
నుల్లాసమునీయవేమి? నుమపతి శంభో॥

72. నిను రామేశ్వర మందున
మన మలర బ్రతిష్ఠజేసె। నమర విజేతన్।
ఘను రావణు ద్రుంచుట కై
యినకుల తిలకుండు రాఘ। వేంద్రుడు శంభో॥

73. అన్నలు తమ్ములు బంధువు
లెన్నడు నను చూడరారు। యే పాపమొ। వా
రెన్నడును భాగ్యమెంతురు
యెన్నాళ్లీ భాగ్యముండు?! యెరుగరు శంభో॥

74. బంధువులని బంధువులని
బంధువులని కలవరింతు। బంధువులుననున్।
బంధువుగా గుర్తింపరు
నంధుడు నజ్ఞాని యనుచు। నగుదురు శంభో॥

75. బంధువుల యిండ్లకేగిన
బంధువుగా గనరు నన్ను। భాగ్యము లేమిన్।
ముందుగను బల్కరింపక
నందందును తిరుగుచుండ్రు। నజ్ఞత శంభో॥

76. చెఱుకు రసంబున కంటెను
నరయగ పానకము లడ్డు। నరిశెల కంటెన్।
హర నీ నామమె మధురము
వరమగు నీ భక్తులకును। వరదా శంభో॥

77. నిను నమకము చమకంబున
ఘనముగ నభిషేక విధుల। గంగాధర। నే
వినయ విధేయత జేసితి
ననయము కాపాడు తండ్రి। నవ్యయ శంభో॥

78. అభిషేక ప్రియుడ వగుటను
నభిషేకించితిని నిన్ను నాగేంద్ర ధరా।
నభయమిడలేవ దేవా
నభయుడ నన్ గావరావ। స్వామీ శంభో॥

79. అభము శుభములెరుగని నా
క భయమునిడి బ్రోవ రావ। కరుణాకర। నీ
వభయము నొసగక యున్నను
నభవాయీభవము వ్యర్థ। మౌగా శంభో॥

80. భవములు యెన్నైనను। నా
భవముల నీయందు భక్తి। భావము కలుగన్।
భవసాగరము తరింపగ
శివ వరము ననుగ్రహించు। శివ శ్రీ శంభో॥

81. కాపాడవె భక్తులమును
కాపాడవె సిరుల నొసగి। కామాక్షి ధవా।
కాపాడవె కోర్కెల నిడి
కాపాడుము దేవ నన్ను కరుణతొ శంభో॥

82. కాపాడుము కాపాడుము
కాపాడుము దేవ దేవ। కరుణాకర। నన్
కాపాడకున్న యెవ్వరు
కాపాడెదరయ్య తండ్రి? గాంచుము శంభో॥

83. శివ నీ హృదయము కరుగద
భవ సాగరమగ్నునన్ను భయపడ కంచున్।
భవహర శివ మాటీయవ
శివములు చేకూర్చరావ। శీఘ్రమె శంభో॥

84. నాకింక పాప మెక్కడ
యే కోశము నందు గూడ। యేర్పడ వఘుముల్
సాకార నిరాకారా
సా కారము జూపి బ్రోవు। స్వామీ శంభో॥

85. శ్రీ గిరి శిఖరము జూచిన
నాగిరి తుల్యమగు పాప। మైనను భస్మం।
బైగూలు। పునర్జన్మము
నాగేంద్ర విభూష లేదు। నరయగ శంభో॥

86. నాకు గల సంపదెల్లను
నాకాధిప నీవొసంగి। నది కాదె ధరన్।
నాకా విషయము తెలియక
చీకాకులొపడితినయ్య। చివరకు శంభో॥

87. నాదిది నాదిది యనుచును
నాదిది నాదిది యటంచు। నాదిది యనుచున్।
నాదాని కాని దానిని
నా దానిగ జూచునన్ను। నవ్వకు శంభో॥

88. తనువేనేనను, కొనుచును
తనువుననున్నట్టి తనను – తానెరుగక। యీ
తనువే శాశ్వత మనుకొని
తనువే, తానని శరీరి – తలచును శంభో॥

89. శంభో శంభో యనుచును
శాంభవి పతి నీదు భజన। సాగించుచు। యా
యంభోజ ముఖుల చింతన
సంబరముగ జేయుచుండ్రు। శంభో కుమతుల్॥

90. దైవము నంద్విశ్వాసము
దైవారాధనల యందు। తత్పరులగుచున్।
దైవమునే మది నమ్మిన
దైవారాధకుల బ్రోచు। దైవమ। శంభో॥

91. సత్సాంగత్యమె సుఖదము
సత్సంగమె మూలమఖిల। సద్గుణములకున్।
సత్సంగమె యాచరితము
సత్సంగమె కోరుకొందు। సతతము శంభో॥

92. విద్యయె వినయము నిచ్చును
విద్యయె నాపాత్ర పాత్ర। విధమెరిగించున్।
విద్యయె సంపద నిచ్చును
విద్యను నా కొసగుమయ్య। వేడెద శంభో॥

93. నీ నామ భజన చేయుచు
నీ నామమునే పఠించి। నిత్యము వినుచున్।
నీ నామ జపము సల్పుచు
నీ నామార్చనము చేతు। నిత్యము శంభో॥

94. అరయగ నీవర నామము
నిరతము చేయునటువంటి, నీచుల సిరి। యా
కరిమ్రింగిన వెలగ ఫలం
బరి సూదన యగును కాదె। యయ్యా శంభో॥

95. ఎప్పుడు నటుయిటు దిరుగుచ
తప్పుడు పనులే యొనర్తు। తప్పని సరిగా।
తప్పని తెలిసియు జను।లా
తప్పులనే చేయుచుంద్రు। దయగను శంభో॥

96. సతులెవ్వరు సతులెవ్వరు
పతులెవ్వరు భార్యలెవరు। బంధువులెవ।రా
సతులును సుతులును పతులును
సతతము మిధ్యని తలంత్రు। సాధులు శంభో॥

97. పరమేశ్వర నిను వినగను
పరమేశ్వర నిన్ను గనగ। పాడగ నెపుడున్।
పరమేశ్వర నిను తలచగ
పరమేశ్వర నుగ్రహించు। వరదా శంభో॥

98. గంగాధర గంగాధర
గంగాధర గంగ విడువు। కలికాల ప్రజల్।
గంగకు కరువై యుండిరి
గంగమ్మకు చెప్పి పంపు। గట్టిగ శంభో॥

99. గంగాధర నీ భార్యగు
గంగమ్మకు చెప్పవయ్య। కలికాల ప్రజన్।
గంగా। జలముల ముంచక।
గంగా రక్షింపు మనుచు। కరుణతొ శంభో॥

100. కలియుగమున నీ భజనలు
కలియుగమున నీదుజపము। గంగాధర। యా
కలియుగ ప్రజలకు ముఖ్యము
కలియుగ ప్రజకీయు వరము। కరుణన్ శంభో॥

101. శరనాగత వత్సల। భవ
హర కరుణామృత తరంగ। యార్త శరణ్యా
శరణంటి పదములన్ బడి
కరుణన్ కాపాడ ప్రతిన। గైకొను శంభో॥

102. జయ జయ మృడ విశ్వేశ్వర
జయ జయ ముక్తి ప్రదాత। జయ జయ శంభో।
జయ జయ భక్తార్తి హరా
జయ జయ యని నిన్ను గొలుతు జయశ్రీ శంభో॥

103. జై జై సాంబ శివా మృధ
జై జై మహా దేవ శంభో। శంకర యనుచున్।
జై జై హర హర యని నిను
జై జై యని జయలు కొదుదు। జై జై శంభో॥

104. నీ దాసుడ నీ భృత్యుడ
నీ దనయుడ కనికరించి। నేలుము తండ్రీ।
నీ దయకు బాత్రునిగ నను
సాదరతన్ జేయు స్వామి। చయ్యన శంభో॥

105. నీ దాస దాస దాసుడ
నా దోషము లణచి ప్రోచి। నిన్నేలుము। నే
బాధల నను గురిచేయక
నీ దరికిని జేర్చు నతులు। నీకివె శంభో॥

106. మరువకు నను నీ దాసుడ
మరువకు నను నీ దుసుతుడ। మరువకుమయ। నన్
మరువకు నీ భక్తుడ గద
మరువకు నామదిని నిలువ। మరువకు శంభో॥


107. దీనిని చదివిన వ్రాసిన
వీనుల విందుగను వినిన। వేడ్కతొనెపుడున్।
మానక మననము జేసిన
మానవులన్ మానవులుగ। మనుపుము శంభో॥

108. హనుమంతరాయ శర్మా
యను। నే। నీ మీద శతక। మతి భక్తిచె। నీ
యనుమతి వ్రాసితి నీకృతి
కనికరమున గొనుము దీని। కాపుము శంభో॥

మంగళ హారతి శంభో
మంగళ హారతిదే సర్వ మంగళ ధవ। నా
మంగళ హారతి గొను శివ
మంగళములు మాకు నొసగు। మరువకు శంభో॥

-శ్రీ శంభు పద్య శతకం సంపూర్ణం-

శ్రీ కృష్ణ శతకము



రచయిత

కామరాజుగడ్డ హనుమంతరాయశర్మ

శ్రీరామరక్ష

శ్రీ కృష్ణ స్తవ శతకము

దీ. 18-1-1983 సం॥

1. శ్రీ మద్గోలోకేశ్వర
భూమిని బోవంగ నెంచి - భూతల మందున్
నీమ ముగాచరియించెడి
భామిని దేవకికి బుట్టి - భాసిలు కృష్ణా ॥

2. శ్రీ రాధికేశ్వరా నా
నేరములెంచకను బ్రోవు -నీ పుత్రుండన్.
భారము నీవె వహింపుము
గారమున మ్రొక్కులిడుదు. గైకొను కృష్ణా ॥

3. గోలోకమందు వలెనే
భూలోకమునన్ననించి - భుజముల రెంటన్
ఆలను మేపెడి యాదవ
బాలుడ నిన్మక్తి దలతు - వరదాకృష్ణా

4. కల్పకము భంగి మనుజుల
స్వల్పములౌ కోరికలను నదయతనిడునీః
వల్పుడవే యోచింపగ
స్వల్పుడననుగావు భక్త వత్సల కృష్ణా ॥

5. కామారియు నిను తలచడె
వేమారులు వేదవేద్య వీడని భక్తిన్
కామములడంచికావుము
నీమముతో నిన్నుదలతు - నిత్యుదకృష్ణా॥

6. రావా రావా రావా
రావా నినుభక్తి దలతు - రావా కృష్ణా
పోవా పోవా పోవా
పోవా నా పాపరాశి - మోయుచు కృష్ణా ॥

7. నిన్నే నిన్నే కృష్ణా
నిన్నే నా భావ మందు - నిత్యము దలతున్
నిన్నే నమ్మితి తండ్రీ
నన్నే మరచుటది నీకు - న్యాయమ కృష్ణా

8. చిన్న తనంబున నుండియు
తిన్నగ నీయందు మనసు - స్థిరముగనిడితిన్
అన్నా ననుగన్నయ్యా
నన్నే మరకయ్య తండ్రి - నటవర కృష్ణా ॥

9. ముద్దుల కుఱ్ఱడ నిన్నొక
ప్రొద్దున గృహమందు తల్లిఱోలను గట్టన్
మద్దుల గూల్చితి వటయే
ప్రొద్దుని నున్దలతు మది ముందుగ కృష్ణా

10. దేవకి వసుదేవుల భువి
పావనులన్జేయగోరి - పాపడవగునో
భావాతీత పరాత్పర
భావమున న్దలతునిన్ను - భక్తిని కృష్ణా ॥

11. పారావారగ భీరా
నీరజదళనేత్ర! శౌరి! నీరజనాభా!
మారశత కోటి సుందర!
మారకుడై మామకీవు - మసలవె కృష్ణా
(మారకుడవయి తివినీవు - మామకు కృష్ణా ॥)

12. అష్టమి రోహిణీ యందున
కష్టములను ప్రజల కడప కంసువధింపన్
శిష్టుల బాధల మాన్పగ
దుష్టాత్ములదును మబుట్టు - దుర్జయ కృష్ణా

13. బాణాసురయుద్ధంబున
బాణుని రక్షింప గౌరి పైకొను హరునిన్
బాణముల నొంచి చక్రము
పాణిని ధరింయించి బాణు పైకొను కృష్ణా ॥

14. మౌళిని పింఛము మెరయగ
తాళల యాన్వితముగాగ తరులుచిగుర్చున్
వ్రేళుల మురళిని బట్టుచు
లీలగ నూద వెమహాత్మ లీలాకృష్ణా ॥

15. ఒయ్యారంబుగ నిలచియు
నయ్యా! గోపాల! నీవు - హాయిగమురళిన్
తొయ్యలులు కరుగ నూదవె
నయ్యావేళలను నంద నందన కృష్ణా

16. గోవుల గోపాల కులన్
కావగనీ వొక్కనాడు - కారుణ్యమునన్
గోవర్ధన గిరి నెత్తవె
దేవేంద్రుడు రాళ్ళు కురియ - దేవా కృష్ణా ॥

17. తప్పక నేడగు రాత్రులు
గొప్పగ దేవేంద్రుడలిగి - గోకులమున, దా
నప్పుడు వర్షము కురియగ
నప్పా! నీకేలగిరిని - నానవె కృష్ణా ॥

18. శ్రీరాధి కేశ విష్ణో!
నారాయణ! వాసుదేవ! నందకిశోరా !
ద్వారకవాసా! మురహర!
రారానసుగావవేగ - రాధాకృష్ణా ॥

19. అడవిన నాలను మేపెడి
బుడుతనుని నుచూచి బ్రహ్మ - పూర్ణుడువీడా
తడయక కాంచెదగా కని
వడి, యాలను మాయజేసె - వరదాకృష్ణా ॥

20. గోవుల వెదకుచుగానక
యావుల హరియించె బ్రహ్మ - యంచెఱిగియునీ
వావుల రూపము దాల్చవె
భావమునన్బ్రహ్మ భంగ - బడదే కృష్ణా ॥

21. కందర్ప కోటి సుందర!
మందరధర! హరి! ముకుంద! మాధవలక్ష్మీ
వందిత చరణ సరోరుహా!
వందనములు చేతునీకు - వరదాకృష్ణా॥

22. ముద్దుల సుద్దుల బాలుడ!
వద్దకు రావేల పిలువ - వయ్యారముతో
నొద్దికతోనో హోయని
పద్దియములు వినగనాడు - పజ్జకు కృష్ణా ॥

23. గురువులకు గురుడవగునీ
వరయగ సాందీపుని గురువననెంచుచునో
పరమదయాకర! గొలువవె
నరసఖ! నాగేంద్రశయన! నగధరకృష్ణా ॥

24. పుట్టియు పుట్టకమునుపే
గట్టిగ పాదమున తన్ని - కంజదళాక్షా
మట్టిన్గలు పవెదాదుల
పట్టుచునేడ్వరనుచిన్న పాపడ కృష్ణా ॥

25. విషదుగ్ధ మీయవచ్చిన
విషయము నీవెరిగి వేగ - విష్ధరశయనా
విషమును పీలిచి పూతన
విషధరి దనుమాడితౌర! వింతగకృష్ణా ॥

26. నవనీరజదళ నేత్రా
నవనీరద శ్యామదేహ! నందకుమారా!
నవబర్హి పింఛమౌళీ!
నవభృంగవి నీలకేశ నటవరకృష్ణా॥

27. రాసక్రీడలు సలుపవె
బాసట భామలను గూడి - బాల్యమునందున్
మోసంబేమియు లేకను
రాసేశ్వర రమ్యముగను - రాధాకృష్ణా॥

28. ఆలను మేపు చువనమున
చాలగ యాకటనుడస్సి - చల్లని నీడన్
బాలురమధ్యను జేరుచు
బాలుడ భుజియించి తౌర - భవహరకృష్ణా॥

29. భారతయుద్ధమునందున
భారత జనయిత్రి యొక్క - భారమణచనా
భారత వీరుల గూల్చవే
భారమును వహించి పార్థు వలనను కృష్ణా ॥

30. లోకములను రక్షింపగ
లోకేశ్వర లోకనాథ - లోకాధారా
లోకమున నవతరింపవె
సాకవెనీ భక్తవరుల - చయ్యనకృష్ణా ॥

31. అనిలోభీష్ముండర్జును
తనువున బాణములు నాటి తదుపరినిన్నున్
పనిపడి, యులుగుల నొంచిన
కనలు చుచక్రమును బట్టు - ఘనుడా కృష్ణా ॥

32. బావా! తాతలు తండ్రులు
బావా! భ్రాతలును బంధు - వర్గము వీరిన్
బావా! చంపగ జాలను
బావా! యను, బావగాంచి - పలుకవె కృష్ణా॥

33. హరుడొక పరిభస్మాసురు
కరుణించుచు వరములీయ - కనివాడంతన్
హరువరము పరీక్షింపగ
హరు శిరమున హస్తమెత్త - నరయుచు కృష్ణా ॥

34. భస్మాసురుగని వానిని
భస్మము జేయంగ గోరి - బాలుడవగుచున్
భస్మాసురు హస్తమునే
భస్మాసురు శిరము జేర్ప బరగిన కృష్ణా ॥

35. అన్నా కృష్ణా యనుచును
యన్నా ఆపన్ననుచు - నాక్రందింపన్
అన్నాతి కృష్ణగన్గొని
యన్నాతికి వలువలిచ్చు - హరిశ్రీకృష్ణా॥

36. అటుకలను తిని కుచేలుని
ఐటురయమున బాధలుడిపి - భాగ్యములిడినా
వటగద భక్తిని గాంచుచు
కటకట! ననుగావ రావు - కరుణను కృష్ణా ॥

37. ఓకారుణ్య దయామయ!
నాకాధిప వినుత సర్వ నాకాధారా!
లోకమునన్ సామాన్యుడ
సాకవెనన్ గరుణచూడ - సమయము కృష్ణా ॥

38. పదహారువేల భార్యల
పదహారున సగము పెద్ద భార్యలతోడన్
పదహారు వేలరూపుల
సదయతభోగించితౌర - సరసత కృష్ణా ॥

39. ఒకపరిహితులన్ గూడుచ
నొకగోపికయింటచేరి - నొక ఖాండం బం
దొక యెడగాంచుచు, నొక్కరు
నొకరికి పైనొక్కరెక్కి - రోర్పుగ కృష్ణా ॥

40. నవనీత మందుకన్గాని
నవనీత ప్రియుండ! వీవు - నందరితోడన్
నవనీత మంతమెక్కరె
నవనీత సమాన హృదయ - నగధర కృష్ణా ॥

41. విషపూరిత కాళిందిని
విషరహితగ చేయనెంచి - విశ్వాత్మ హరీ
విషధరు కాళియు శిరముల
విషరహితముగా గ్రతొక్కి వేయవె కృష్ణా ॥

42. నిన్నే తల్లిగ తండ్రిగ
నిన్నే నా భ్రాతత్రాత నిన్ గురువునుగా
నిన్నే సర్వస్వంబని
నిన్నేమది నమ్మియుంటి నిత్యుడకృష్ణా ॥

43. వెన్నెల దొంగా! యిటురా!
మన్నేలను తింటి వనచు - మాతయడుగగా
మన్నేల తిందుననుచును
తిన్నగనీ నోరుచూపి - తీవట కృష్ణా॥

44. నోటిని బ్రహ్మాండబులు
సూటిగ నీ తల్లికీవు - చూపింపవె ఓ
మేటి జగదేక బాలుడ!
సాటియెనీకెవ్వరైన సామ్యము కృష్ణా ॥

45. పిల్లన గ్రోవిని నూదవె
యుల్లమురంజిలగ నాడు - యూహాలీలా
గొల్లల బాలుర గోవుల
తల్లుల ప్రాణములు హోయి దలపగ కృష్ణా ॥

46. ఘనయమున జలకమాడుచు
మనసున వాక్కాయములను - మాధవు నిన్నున్
ఘనభక్తి దలచుభామల
గనుగొని వలువలుహరించు - ఘనుడవు కృష్ణా ॥

47. ఓ వసుదేవ కుమారా!
భావజశతకోటి రూప భక్తాధారా!
భావమున నిన్ను దలచెద
కావుము నాభవము బాపి కరుణను కృష్ణా ॥

48. నందుని ముద్దుల బిడ్డడ!
సుందర వదనార విందసురనుత శౌరి!
వందనములు గొనియేలు ము
కుందా! భక్తార్తి నాశ కూర్మిని కృష్ణా ॥

49. వేదముల నపహరించిన
బాధకు సోమకుని ద్రుంచ - వారి చరమవై
మోదమున నసురుద్రుంచియు
వేదములను బ్రహ్మకీవె - విధిగా కృష్ణా ॥

50. సురల సురులబ్ధి తరుచగ
భరమై మందర నగం బు - వార్ధి మునుంగన్
గిరినెత్తవె కూర్మంబై
సురలను బ్రోవంగ నెంచి - సురహిత కృష్ణా ॥

51. ధరణిని చాపగ చుట్టుచు
శరధిని దాగిన దురాత్ము - శక్ర విరోధిన్
ధర హేమనేత్రు ధ్వంపవె
వరసూ కరరూపు దాల్చి - వర్తిలు కృష్ణా ॥

52. కన్న సుతుని ప్రహ్లాదుని
మన్నింపక, పిన్నడనక - మారకుడైనన్
తన్నవని తస్కరానుజు
క్రన్నన స్తంభమున వెడలి - గడపవె కృష్ణా ॥

53. పదయుగమున భూగగనము
ముదమున వ్యాపించి నీవు - మూడవ పదమా
మదయుతు బలిశిరముననిడి
నదయత నిలద్రొక్కువటుడ ! వద్యుడకృష్ణా ॥

54. ధరభార్గవ రాముడవై
నిరువదియొక మారువెదకి - నీవపుడిలకున్
ధరమైచను రాజుల గని
శిరముల ఖండించునట్టి - శ్రీహరి కృష్ణా ॥

55. దశరథ రాముడవై యిల
దశశీర్షుండాదిగాగ - దైత్యులనెల్లన్
నశియింపజేసి భూసుత
శశిముఖిచెర బాపినట్టి - స్వామివి కృష్ణా ॥

56. యదువంశ జలధి శశివై
యదు వీరా కృషుడనగ - నవని పొడముచున్
మధురాధి నాథు కంసుని
మధుడా దిగఖలుల గూల్చు మాధవ కృష్ణా ॥

57. బుద్ధుడవైయిల బరగుచు
శుద్ధోదను సుతుడవగుచు - సూటిగ గయలో
సిద్ధ తరుక్రింద జ్ఞానము
బుద్ధియునున్ బొందితౌర - మురహర కృష్ణా॥

58. దురితము వర్ధిల జగమును
పరిపూతము చేయగోరి - పంకజనాభా
తురగమునెక్కిక రాసిని
వరకల్కి గఖలుల జంప వత్తువు కృష్ణా ॥

59. అప్పవనుచుని న్నెప్పుడు
తప్పక నా హృదమందు తలచుచునుంటిన్
యప్పానను గన్నప్పా
యెప్పట్టుననైన బ్రోవు - మెప్పుడు కృష్ణా ॥

60. దురిత విదూరామురహర
పరిపాలిత భువనజాల పన్నగతల్పి
కరిరాజ వరదరారా
శరణంటిని పదములంటి - సాకుము కృష్ణా ॥

61. పాహీ పాహీ యనుచును
పాహీయని పాహి పాహి - పాహీయనుచున్
పాహీ పాహీయటంచును
పాహీ యని వేడునాడు - పలుకిను కృష్ణా ॥

62. పరి పరి విధముల వేడిన
కరి మొరనీ వాలకించి - కనిచక్రముచే
తరుగవె, మకరి, శిరంబును
కరిఁబ్రోవవె సమయమెరిగి - కరుణను కృష్ణా ॥

63. రాముడవని కృష్ణుడవని
సోమార్ధధరుండటంచు - సూర్యుండనుచున్
నీమముతో నినుతలచిన
కామములను దీర్చి ముక్తి - కనుపవె కృష్ణా ॥

64. సిరికిని చెప్పక కరమున
ధరియింపక చక్రమైన, తార్క్ష్యుబిలువకన్
పరికరములేవి యొల్లక
కరిగావగనేగు నీవు - ఘనుడవు కృష్ణా ॥

65. కమనీయానన సుందర
కమనీయ సువర్ణచేల - కటికమనీయా
కమలభవామర వందిత
కమలార్చిత కరుణనన్ను - గావుము కృష్ణా ॥

66. పాలకడలిలో లీలా
బాలక! వట పత్రమందు - బవళింపుచు, నీ
కేల పదాబ్జము బూనుచు
లీలగ వక్త్రమున బెట్టు - లీలా కృష్ణా ॥

67. పీతాంబరమును దాల్చియు
చేతో మోదంబు తోడ - సిరినిను గాంచన్
నాతిని కనుగొని హాయిగ
చేత మునన్పొంగుదీవు - శ్రీశా కృష్ణా ॥

68. వరదా భయహస్తములన్
కరుణించుచు భక్తులకును - కామ్య ములిడుచున్
శరణార్థుల ప్రాపగునో
పురహార హృదయాంతరంగ - పూర్ణుడ కృష్ణా ॥

69. రారా కృష్ణా రారా
రారా నినెత్తి కొందు - రారా యనుచున్
రారా యని నిను పిలచితి
రారా నోయనుచు వేగ - రాధాకృష్ణా ॥

70. పొన్నల పొగడల నీడను
వెన్నుడ నీవాడు కొనుచు - వేడుక గానీ
యన్న బలరాము చూడగ
మన్నును తింటి వట నిజమా? - మాధవకృష్ణా ॥

71. మన్నేల తింటివయ్యా
చిన్నతనంబున నునీవు - సీరిగనుచుతా
పిన్నకి చెప్పడె తమ్ముడు
మన్నునుతి న్నాడటంచు - మాధవ కృష్ణా ॥

72. తోలను తలినిను గట్టిగ
తోలీడుచు కొనుచు నీవు - రొప్పుచు చనియా
తోలున మద్దులరెంటిని
కూలగలాగితివి కాదె - కోమల కృష్ణా ॥

73. సుడిగాలి రూపముననొక
మిడిమేలపు రాక్షసుండు మింటికినిన్నున్
వడిగొని పోవగ, న సురుని
మడియించవె గొంతునులిమి - మధ్యను కృష్ణా ॥

74. గోపాల బాల నీవా
గోపాలుర గూడివనిలో - గోవులగాయన్
గోపాలుర గోవులనిను
గోపంబున మ్రింగు చిలువ గూల్చవె కృష్ణా ॥

75. వినుతించితి నిను కృష్ణా
వినుతించిన వినయమునను, వినవేమయ్యా
వినితించెద వినుతంత్రీ
వినుతించెడి నన్ను నీవు - విడువకు కృష్ణా ॥

76. విశ్వహితంబును గోరెడి
విశ్వాత్మా! విశ్వరూప! విశ్వేశ హరే!
విశ్వాధార! పరాత్పర!
విశ్వము రక్షింపుమనుచు - వేడెద కృష్ణా॥

77. ముచకుంద వరద! లక్ష్మీ
కుచకుంకుమ లిప్తదేహా - కోమల రూపా
అచల మనస్సున గొలిచెద
నచలుడ, నను గావుదేవ - నవ్యయ కృష్ణా ॥

78. అంతరమున వెలువలనీ
వంతట వ్యాపించి యుండు - వందురుబుధుల
ట్లంతారామ మయంబని
చింతించడె రామదాసు - శ్రీశా కృష్ణా ॥

79. ద్వారక పట్టణమందున
నీరదక మనీయదేహ - నిత్యోల్లాసా
దారిద్ర్యంబున గ్రుగ్గుచ
చేరిన నీసఖుని సిరిని - చేర్చవె కృష్ణా ॥

80. దురిత జనులు భువి నిండిరి
దురితమెతా రాజ్యమేలు - తోయజనాభా
దురిత మదెట్లు నడంతువొ
త్వరగా యోచించి బ్రోవు - ధరణిని కృష్ణా ॥

81. మునులొన రుచుయజ్ఞముకడ
ననుపవె నీహితుల నన్న - మడగండనుచున్
మునులన్న ములే దన, ముని
వనితలు నన్నంబునిడరె - వరదా కృష్ణా ॥

82. బంగరు పళ్ళెరములతో
పొంగుచు ముని పత్నులెల్ల - పూర్ణంబులతో
పొంగలియన్నము కూరలొ
సంగరెపతులొల్లకున్న - సతులో కృష్ణా ॥

83. సురల సురులబ్ధి తరుచగ
దొరలిన, యమృతమును గొనుచు - దుర్మార్గమునన్
సురశత్రు లేగ సురలను
కరుణింపవె, మోహినౌచు - కావవె కృష్ణా ॥

84. కామునిద హియించినను
కాముడు నన్నేమి సేయు - కాంచెదఁగాకన్
కామజయుడిట్లు తలచగ
కామునిజన కీవు హరుని - గాంచుచు కృష్ణా ॥

85. మోహిని వైహరు చేరుచు
మోహింపగ జేయ శివుడు - మోహ వివశుడై
ఓ హెరాబాలా! పోకుము
పాహియని వెంటపడడె - పరుగున కృష్ణా ॥

86. ఆపదమ్రొక్కుల దేవుడ
వైపరగుచు వేంకటాద్రి - నలవేల్పుతిగా
నాపన్న జనుల బ్రోచెడి
యాపద్బాంధవుడ నీవె - యరయగ కృష్ణా ॥

87. పండరి పురమున భక్తుల
కండగ రంగనిగ వెలసి - యార్తుల బాధల్
చెందుచు, సౌఖ్యములొసగుచు
పండిత పామరుల బ్రోచి - పరగవె కృష్ణా ॥

88. పాండవ మధ్యము బ్రోవవె
ఖాండవము దహింపజేసి - కరుణామయ! యా
గాండివి కీర్తిగడింపగ
పాండవుచే నింద్రునొంప - పాల్పడు కృష్ణా ॥

89. మయు ప్రాణము కాపాడుచు
మయునిన్నొకర మ్యమైన - మణిమయ సభనా
యయుత మహాబలు కర్జును
కియుమని శాసించి తౌర - కృపతో కృష్ణా ॥

90. జరయను రక్కసి కృతమున
మరణించియు బ్రతికి నట్టి - మాఘధుని మహో
దురితాత్ము జరాసంధుని
బరి మార్చ వెభీమునండ - బడయచు కృష్ణా ॥

91. దుర్యోధను దర్జునుడను
దురమున సాయంబుగోర - తొందరగా, నీ
దరిజేర, కపటి నిద్రను
మరగవె పర్యంక మందు - మాయల కృష్ణా ॥

92. భక్తుల కోర్కెల దీర్చుచ
భక్తాళిని రెప్పవోలె పరికించుచునీ
భక్తుల కిడుముల గూర్చున
భక్తుల శిక్షింప నీకు - భావ్యము కృష్ణా ॥

93. హనుమంతుడ వ్విభీషణు
డను పమగుణడంబరీషు - డాప్రహ్లాదుం
డును నారద రుక్మాంగదు
లును నిను కీర్తించి కీర్తు లొందరె కృష్ణా ॥

94. నిను నమ్మిచెడిన వారలు
కనగాయిల లేరటంచు - గాంచియుజనులా
నినుపలు కదలచరేలకొ
నినుపల్కగ దలచగాంచ - నీ కృప కృష్ణా ॥

95. నిను దాన మీయ నారద
మునినినుదా, నమ్మచూప - ముచ్చటపడ, నా
తని నుండి సత్యనిను గొన
తన సొమ్ములు మొత్తముంచె - త్రాసున కృష్ణా ॥

96. నినుగొ నజాలక సత్యయు
కనిసిగ్గున తలనువంచ - కని రుక్మిణితా
నిను తూచదె తులసీదళ
మును త్రాసున నుంచి భక్తి - మ్రొక్కుచు కృష్ణా ॥

97. "ననునమ్ము" మర్జునాయని
"నను నమ్మిన చెడ" రటంచు - నరుతోడనునీ
వని "యని సేయుము శ్రీ ఘ్రుమె
ననుదలచుచు" యనగ నరుడు - నౌననె, కృష్ణా ॥

98. భక్తికి వశుడ నటంచు న
భక్తికి, దంభముకు, వెలకు - భార్యల కైనన్
భక్తివినా నవశుండను
భక్తిని నన్గాంతు, రనవె, భారతకృష్ణా ॥

99. తండ్రీ తండ్రీ తండ్రీ
తండ్రీ నిను నమ్మి నీదు - తనయుడనంటిన్
తండ్రీ ననుదయ చూడుము
తండ్రులకును తండ్రి నీవు - తప్పదు కృష్ణా ॥

100. నా తల్లియు, నా తండ్రియు
నా తాతయు, నాదు భ్రాత, నాదు సఖుండున్
నాతోడు, నాదుగురుడును
నా తండ్రీ నీవుగావె- నా కిల కృష్ణా ॥

101. "దేహీ" నీ పాదంబులు
దేహీయని వేడుచుంటి - దేవానిను, యీ
దేహము బుద్బు దప్రాయము
దేహముచే సేవగొనుము, దేవా కృష్ణా ॥

102. పొలములు మేడలు మిద్దెలు
యిల గలధన పశుగణంబు - యీసతి సుతులున్
యిల విడచిదివికి నేగగ
మెలగునె తన వెంటవచ్చి - మేదిని కృష్ణా ॥

103. మధుర మునీ చరితము, నతి
మధురము నీజన్మ కర్మ - మర్మములెల్లన్
మధురము నీగుణగానము
మధురము గానట్టి దేది - మంజుల కృష్ణా ॥

104. నీ భక్త రేణువులలో
నీ భక్తునినన్ను జేర్చి - యిహమున్ బరమున్
నీ భక్తి ముక్తు లీయుము
నీ భక్తుని హనుమదాసు - నేలుము కృష్ణా ॥

105. చెప్పెడిది కృష్ణ శతకము
చెప్పించెడి తండ్రి వీవె శ్రీకృష్ణానే
చెప్పిన నీకిష్టముగద
చెప్పితి భవ హరము గోరి - శ్రీహరి కృష్ణా ॥

106. భారద్వాజస గోత్రుడ
ధారుణి వోలేటి గ్రామ - ధరణీ సురుడన్
ఆరయ శంకర దుర్గలు
ధారుణి తల్లి దండ్రుల గుట - తలచెద కృష్ణా ॥

107. శ్రీ కృష్ణా యీశతకము
నీకర్పించితిని భక్తి - నీ కృతిగానుచున్
సాకల్యంబుగ నీవే
సాకగి ప్రార్థింతుదీని - స్వామీ కృష్ణా ॥

108. కని దీని చదివి వ్రాసిన
వినువారె వ్వారలైన - వేదపఠనకున్
గనుఫలము పొందవలెనని
నిను ప్రార్థించెదను తండ్రి - నీ విడు కృష్ణా ॥

మంగళము దేవ కీసుత
మంగళమో వాసుదేవ - మహిభారహరా
మంగళమో దైత్యాంతక
మంగళహారతిదె నీకు మన్మథజనకా ॥

ది. 18-1-1983న రచన 18-2-1983 సమాప్తం
ది. 24-3-98న ఎత్తివ్రాత
శ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీ

శ్రీ బృందామాత శతకము



రచయిత

కామరాజుగడ్డ హనుమంతరాయశర్మ

ఉపదేశ సాహస్రి

శ్రీ బృందామాత శతకము

తేటగీతులు ॥ ఉపజాతి॥
రచన : 15-8-1989వ సం॥

1. శ్రీ రమానాథు పత్నిగా - చెలగినట్టి
నిన్నుపూజించువారల - న్వెన్నుదట్టి
వెంటనే నుండ కలుషంబు - లంటవనవె
కృపను ననుబ్రోవవే తల్లి - కృష్ణబృంద ॥ కృ ॥

2. తులసి తులసీ యటంచుని - స్తులతునమ్మ
తులసిననుబ్రోవవే తల్లి - కలుషమడచి
కలుములో సగుచుకాపాడు - కరుణ కలిగి । ॥ కృ ॥

3. ప్రతిగృహంబున నీవుందు- పతి ముదమున
నెవరు పూజించుదురో వారి - నెపుడుగూడ
కంటికిని రెప్పవలె నుండి - గాంచుదీవు । ॥ కృ ॥

4. నీవులేనట్టి గృహమది - నిక్కమరయ
గృహము కాదదియెన్నగా - గ్రహముగాని
గృహమన న్నీవు గలయట్టి - గృహమె గృహము । ॥ కృ ॥

5. కన్నతల్లివిగా నుండి - కరుణగల్గి
కలలోనైనను కష్టముల్ - కలుగనీక
నీదు భక్తుల రక్షించు - నినుదలంతు । ॥ కృ ॥

6. నీదువర్ణములన్నెంచి - నీరజాక్షు
లమిత భక్తి పూజింతురు - లక్ష్మిబృంద
యనియునిన్కృష్ణ బృందాయటంచు మదిని । ॥ కృ ॥

7. బృందయని నిన్ను పిలుతురు - గృహిణులరయ
భంధముల్బా పిబ్రోతువు - భక్తిరతుల
గానభక్తిని బ్రొక్కెద - కనికరించు । ॥ కృ ॥

8. నిన్ను గనినను నీ పేరు - విన్న తలప
నిన్ను పలకిన పూజింప - నిన్ను మదిని
ధ్యానమున్జేయు వారల - న్దప్పకీవు
కృపను కాపాడెదవు గాదె - కృష్ణతులసి । ॥ కృ ॥

9. నీదుచరితమువిన్నచో - లేదుభయము
నీదు ధ్యానము చేసిన - న్లేదుయఘము
నీదు పూజల గావింప - లేదుభవము । ॥ కృ ॥

10. సర్వవేదపారాయణ - సలుపనెంత
ఫలము కల్గు నొనెకసారి - తులసి నిన్ను
తల్చు వారికీ కల్గుబో - తత్ఫలంబు । ॥ కృ ॥

11. భూమి కల సర్వతీర్థము - ల్మునుగువారి
కేఫలంబిచ్చు నోయంత - యిత్తువీవు
తల్లి తులసీయటంచుని, న్దలపజనులు । ॥ కృ ॥

12. వాణియును లక్ష్మి దుర్గయు - వసుధ తులసి
వీవెగావొ కొయోచింప - నీవెరాధ
సీతయును సర్వస్త్రీ రూప - మాతవీవె । ॥ కృ ॥

13. చూడతలచిన బృందనిన్ - చూడవలయు
పలుకదలచిన తల్లిని - న్బలుకవలయు
వేడతలచిన మా తని - న్వేడవలయు । ॥ కృ ॥

14. సేవ చేయగ నీసేవె - చేయవలయు
పాట పాడగనీ పాటె - పాడవలయు
పూజ సేయగ నెంచిన - ముదముతోడ
నిన్ను పూజించవలయునో - కన్నతల్లి
మ్రొక్కదలచిన నీ కిల - మ్రొక్కవలయు । ॥ కృ ॥

15. రాముడును కృష్ణుడును పాండు - రాజతనయు
లాదిగా గల మహనీయు - లార్తి గలిగి
భక్తితో నిన్ను పూజింప - శక్తి కలిగి
వైరులన్ ద్రుంచి పొందరే - వైభవముల । ॥ కృ ॥

16. సీతరాధిక ఋక్మిణి - సేవ్యులైన
నత్రిభార్యన సూయాది - నమల మతులు
యెందరో నిన్ను పూజించి - పొందలేదె
శాంతి సౌభాగ్యములు తగు - సౌఖ్యములను । ॥ కృ ॥

17. దేవ ఋషికమ్మి కృష్ణుని - దేవిసత్య
నగలు నట్టలు తులనిడి - నందసుతుని
తూచగానే కతల వంచ - తులసినీదు
దళము తోతూచె ఋక్మిణి - దైత్యదమును । ॥ కృ ॥

18. కష్టము ల్బాపు నీ పూజ - కలుషమడచు
దురిత ముల్బాపు నీ సేవ - దుఃఖమడచు
భయముల న్బాపు నీభక్తి - భవములడచు
శక్తినిచ్చునిన్ కీర్తింప - ముక్తినిచ్చు । ॥ కృ ॥

19. నిత్య కృత్య మౌనీ పూజ - నిలనరులకు
యెవరు నీ పూజినిత్యము - నేమరకను
సలుపుదురొ వారి జన్మముల్ - సఫలమౌను ॥ కృ ॥

20. నిన్ను కీర్తించ ధ్యానించ - నిన్ను తలచ
నిన్ను వర్ణించ పొగడిన - నిన్నుగనిన
నీదు భక్తిని గలిగిన - లేదుభయము ॥ కృ ॥

21. అన్నిమొక్కలలోపల - నిన్నుకూడ
నొక్కటిగ చూచి నీ శక్తి - నిక్కముగను
తెలియగాలేక చుల్కన - కల్గిపలుకు
వారునరకంబు పొందెడి - వారు కాదె ॥ కృ ॥

22. తారమండోదరి యహల్య - తారమరియు
ద్రౌపదీయను కన్యలు - ధన్యులైన
పంచకన్యలు వీరిని - పఠనచేయ
పాత కాదులుభస్మమౌ వారు నీదు
పూజకావించి ధన్యులై - పూజ్యులగుట ॥ కృ ॥

23. నీదు పత్ర పుష్పంబులు - నీదుమంజ
రులును మూల మృత్తికయును - పలురకముల
మేలుగావించు మనుజుల - న్మేలు కొలుపు ॥ కృ ॥

24. నియమమును తప్పకెప్పుడు - నీతితోడ
విధిగ నీపూజగావించు - విజ్ఞులగని
సంతసంబందు శౌరీవు - జాయవగుట ॥ కృ ॥

25. సఖియవీవౌట నీసేవ - సలుపునరుల
సంకటంబులు తొలగించి - సంపదలను
వేగసమకూర్చి మోదించు - విష్ణువరయ ॥ కృ ॥

26. ప్రాణసఖివౌట నిన్వీడి - పసిడిపూల
తెచ్చి పూజింప ప్రజతాను - మెచ్చడుహరి
నీద ళార్చనమోదించు -నిక్కమముగ ॥ కృ ॥

27. ఎన్ని విధముల జూచిన - నెన్నడైన
నెచట నైనను - నెవరైన -నెట్టి విధిగ
నిన్ను పూజించు వారల - న్వెన్నుడెపుడు
కుంటిరెప్ప విధంబున - కాచుకాదె ॥ కృ ॥

28. తులసినీ నామమును నోట - పల్కువారు
పలుకుచుననీదు సన్నిది - నలుకువారు
నలికి ముత్యాలముగ్గులు - నందముగను
ఓర్పుతో దీర్ఘభక్తితో - నుందువారు ॥ కృ ॥

29. ఎన్ని జన్మల పుణ్యమో - యెరుగనేను
యెచటయే ప్రాంత మందున్న యేమరకను
నీదు సేవలు చేసెడి - నియమమబ్బె
తల్లినీదయగాదొకో - తలచిచూడ ॥ కృ ॥

30. తల్లి, తల్లులకెల్లను - తల్లి నీవు
తల్లులకు తల్లియైన యా - తల్లి నీవు
తప్పు పలుకులు మన్నించు - తల్లి నీవు ॥ కృ ॥

31. కలియుగమ్మున కాలుష్య మెల్లబాపి
చల్లగా చూచు బంగారు -తల్లి వీవు
మెల్ల మెల్లగ భక్తుల - నుల్లమెరిగి
నల్పకోరికల న్దీర్చు - కల్పలతవు
యీవుగాకున్న యింకొరుల్ - యెవరుతల్లి ॥ కృ ॥

32. భూరుహంబులలో కెల్ల - భూరి మహిమ
కలుగుద్రుమరాజ మీవెగా - గాంచ మదిని
గాన శీర్షంబు వంతున - న్గనుము తల్లి ॥ కృ ॥

33. యుగయుగాంతరముల నుండి - నుర్విమీద
ప్రతి గృహంబున వృక్షరూపమున వెలసి
నిన్ను పూజించు వారైన - నీదుపూజ
వీడువారైన యెవరైన - వీడ, వట్టి
వారి బ్రోతువు నీకన్న - వారలగుట ॥ కృ ॥

34. గృహములందీవు కలుగుచో గృహిణులరయ
భక్తికలిగిన లేకున్న - శక్తినిచ్చి
భేదమెంచకబ్రోతువు - బిడ్డలగుట ॥ కృ ॥

35. దేవతలు రాక్షసులుఋషుల్ - దేవి మనుజ
వరులు గంధర్వకిన్నరు - లున్నగులును
యక్షులాదిగనిన్గొలిచి - దక్షులైరి ॥ కృ ॥

36. భక్తిలేకున్న బ్రోతువీ - వనుటభక్తి
పనికిరాదని చెప్పితీ - వనగరాదు
భక్తిచేసేవచేసిన- భవముబాపు ॥ కృ ॥

37. తులసి నీయంతికంబున - వెలసియున్న
గేహమది పుణ్యతీర్థమా - గేహమునకు
చేరజాలరు యమభటుల్ - చేటుదలచి
పుణ్యతీర్థంబన న్విష్ణు - పురముగాదె ॥ కృ ॥

38. సర్వతీర్థాలు నమరులు - సర్వవేద
ములును యే వృక్షరాజంబు - మూలమధ్య
యగ్రముల నాశ్రయించునో - యట్టి తులసి
నీకు వందన మర్పింతు - నియతి నేను ॥ కృ ॥

39. పూర్వకాలంబులో సర్వ - పుడమిఁబ్రోవ
విష్ణుదేవుడు నిన్నాటి - వేగజగతి
పుణ్యరాసిగనిన్చేసె - పుణ్యచరిత
గాన పావని వీవైతి - మనుజ తతికి || కృ ||

40. అంబవీవాట జగదాంబ - వనుటనొప్పు
మహిని ప్రత్యక్ష జననివి - మానవులకు
నందుచేతనె గాబోలు - యిందువదన || కృ ||
లందరార్తిని గొల్తురా - నందముగను

41. నీదు పూజలు మానుచో - లేదు సుఖము
నీదు సేవలు వీడుచో - లేదు శాంతి
నీదు నామము మరచుచో - లేదు యిహము
నీదు నామము జపియింప - లేదు భవము || కృ ||

42. కాశికేటికి పోవలె - కాశి గంగ
కంటె మహిమల తగ్గని - కంబుకంటి
నీవు గలవు మాగృహముల - యేమికొరత
తులసిని నీవిది గంగను - తలచనేల || కృ ||

43. కాశికేగగ యెంతయో - కావలయును
ధనము, యాపైన కష్టముల్తప్పవు కద
ధనము లేని చౌకాశికి - తరలగలమ?
కాసుతో పనిలేదునీ - కరుణబడయ || కృ ||

44. పలువిధములైన కలుషము - ల్పగలు రాత్రి
యనక చేరుచుగంగను - నణగియుండు
యైన పావనిగా గంగ - నలరుచుండె
నట్టి గంగకు మిన్నవీ - వరసిచూడ || కృ ||

45. నీదు గాలులు సోకిన - నేలలన్ని
పరమపూతంబులైభువి - బరగియుండు
గంగ సలిలాభిషేకంబు - కంటె హరికి
యెందు నీ జలసేకమే - యింపుగూర్చు || కృ ||

46. దానవారికి ప్రియములు - ధరణిమూడు
శంకరుడు లక్ష్మియున్నీవు - శంకవలదు
మువ్వురొక్కటె మహిమల - ముదముతోడ
మిమ్ము పూజింప హరిమెచ్చు - సుమ్మయెపుడు || కృ ||

47. తులసినీ మంజరుల తోడ - యిలలొయెవరు
యర్చన ము,సల్పుదు రౌశౌరి - నట్టివారి
పుణ్యమెన్నంగ జాలునే - పురహరుండు!
భారతీ జానియైనను - పలుకగలడె! || కృ ||

48. యెచటనీవన ముందునో - నచట శౌరి
లక్ష్మితో నివసించును - లక్షణముగ
వారుగల యట్టితావున - వరలియుండు
సురని కాయము తమతమ - సుత సతులతొ || కృ ||

49. నీదు సాన్నిధ్యమందున - నీమముగను
సల్పుజపములు వ్రతములు - స్నాన సంధ్య
లాది శుభకార్యములు - చెందనంతఫలము
దేవతాబృంద మచ్చోట - దిగినకతన || కృ ||

50. నీదృమంబును గృహమందు - నీ మముగను
నాటి పోషింపదర్శింప - నంటభక్తి
పూజగావించినను బహు - పుణ్యమొదవు
ముక్తిభాగులు యౌదురు - పుడమిజనులు || కృ ||

51. తులసి నీ పూజచే హరి - తుష్టినొంది
జన్మ జన్మల శాస్త్రవి - జ్ఞానమునుపు
రాణవేదవేదాంగాను- రక్తి శుద్ధ
వంశజన్మంబు సద్వృత్తి - పరల జేయు ॥ కృ ॥

52. మరియు యజ్ఞవ్రతాదియా చరణఫలము
దార, సంతతి సౌఖ్యముల్ తనువు సుఖము
ధాన్య ధన సంపదయు కీర్తి తన పదంబు
లిచ్చి లోక పూజ్యతయును యిచ్చు నిజము ॥ కృ ॥

53. మస్తకము నందు విష్ణుని - ర్మాల్యమైన
తులసి నిన్‌దాల్చు వారిని - గళము నందు
మాల దాల్చియు మరణించు - మనుజవరుల
సచ్చిదానందుడెదురేగి - స్వాగతించు ॥ కృ ॥

54. పుడమికే వల శ్రీకృష్ణ - పూజకొరకు
యెవరు నిన్నాటుదురో వారు - యెపుడు గూడ
గర్భవాసంబు లేలేక - కమలనయను
సన్నిధికి చేరి యచ్చోట - సతతముంద్రు ॥ కృ ॥

55. తులసినీ మూలమృత్తిక - తోయమెవరు
దాల్చుదురౌతమశిరముల - దానవారి
పూజనీ మధ్యసల్పెడి - పూజ్యతములు
యందురెప్పుడు గోవిందు - డుండుచోట ॥ కృ ॥

56. తులసినీ మూలమృత్తిక - తోయమెవరు
భక్తి గ్రోలుదురోవారి - బంధమెడలు
నీదళంబును దినినచో - నిత్య సత్య
సచ్చిదానందుడౌఘను - సరసనుంద్రు ॥ కృ ॥

57. వంట గృహమందునేనియు - వల్లకాటి
యందునేనియు నీదు కాష్టాగ్ని నెవరు
భక్తిచే నాజ్యమును వైచి - ప్రజ్వలింప
చేయుదురొ వారి పాపము - ల్వేయునేల
భస్మమౌ నాక్షణంబున - బాధలుడుగు || కృ ||

58. తులసినీ కాష్టములచేత - వెలుగుచున్న
అగ్నియందున హెూమము - ల్లార్తి గలిగి
చేయువారును వంటలు - చేసిహరికి
నర్పణముచేయు వారును - హరిపురంబు
కరిగి శౌరితో సల్లాప - మాడుచుంద్రు || కృ ||

59. ప్రత్తినీ కాష్టమునచేర్చి - ప్రతిదినంబు
శౌరికిన్ యేకహారతి - సలుపువారు
వందయ జ్వాలఫలమును - పొందితుదకు
హరిని దాసులై చేరుచు - నటవసింత్రు || కృ ||

60. నీదు కాష్టాగ్ని పాకము - ల్నీలవర్ణ
నర్పసల్పి నైవేద్యముల్ - నారగింపు
లందచేసెడి వారొందు - రమితమన్న
దానపుణ్య ఫలంబును - ధరణియందు || కృ ||

61. లక్షదీపాల వెలగించి - లక్ష్మినాధు
కర్పణము చేయనెట్టి ఫ - లంబుగలుగు
నట్టి ఫలమును పొందుబో - నను దినంబు
ప్రత్తి నీకాష్టమును చేర్చి - భక్తితోడ
దీపమర్పించువారిల - దేవినిజము || కృ ||

62. తులసీకట్టె చందనం - బలదిమేన
మరల తీసిన గంధంబు - మాధవునకు
భక్తి నలదినవారును - వారి వారు
ప్రతి దినంబున గోసహ - స్రముల దాన
ఫలము నొందుచు గోవిందు - పదము చేరు ॥ కృ ॥

63. పిత్రుదేవతలకు వేయు - పిండములకు
నీదుదళములు నర్పింప - లేదునరక
మట్టివారికి వారివా - రట్టివారె
వారిపితరులుమో దింతృ - వారిజూచి ॥ కృ ॥

64. నీదు మూలంబునన్ బ్రహ్మ - నీదు మధ్య
హరియు మంజరులందున - - హరుడునుంద్రు
గాన పావనివీ వౌదు - కరుణచూడు
శీర్షిమొంచెద నీకిదే - సిరులొసంగు ॥ కృ ॥

65. హరి హరుల నాలయంబుల - ప్రాదములందు
పుణ్యతీర్థముల స్నాన - భూములందు
పర్వతాగ్రముల న్నిన్ను - పరమభక్తి
నాటువారికి లేవెట్టి - నరకములును
జన్మలేదిక వారికీ - జన్మమొకటె ॥ కృ ॥

66. పితరులకు చేయబడునట్టి - పిండములను
తులసినీ సన్నిధిని చేయ - కలుగనంత
ఫలము పితృతర్పణంబును - వరలియుండు
నక్షయంబొచు పితరులున్ - యలరుచుంద్రు ॥ కృ ॥

67. తులసినీ వున్న గృహముల - దుర్మృతులును
పాతకంబులు ప్రేతము - ల్భూతములును
నాపదలును నలక్ష్మియు - నశుభములును
జగడములు రోదనంబులు - జాడ్యములును
కలుగవెన్నడు యిలలోన - కలలొనైన || కృ ||

68. మరణ సమయంబునన్ హరి - స్మరణ ప్రాణ
వాయువులు వీడతనువును - వసుధతులసి
దారుమిశ్రిత కట్టెల - దహన మెవరి
కొదవునో వారు శ్రీహరి - కొలువుచేరు || కృ ||

69. తులసి నీదారువొకటేని - కలియ యితర
దారువులు మొత్తమన్నినీ - దారువులగు
గంగనీటి బిందువులచే - కలియు యితర
నీరమంతయు గంగగా - మారునట్లు || కృ ||

70. తులసి నీ మహిమలతోటి - వెలసియున్న
గ్రంధమేగేహములయందు - గానబడునొ
నచట దారిద్ర్య దుఃఖముల్ - యంతమొందు
కలహములు వ్యాధులును గూడ - కలుగవెపుడు || కృ ||

71. ఎంత దుర్మార్గుడైనను - యంతమునకు
విష్ణుసన్నిధికిన్ చేరు - వెతలుబాసి
నీదు మహాత్మ్యమును విన్న - నీచుడైన
కడకు సద్గతి పొందు నీ - కరుణ తల్లి || కృ ||

72. తులసి నీదళ మిశ్రిత తోయమెవరు
తలను దాల్తురోవారిల ధన్యులరయ
ప్రతిదినంబును గంగలో పరమభక్తి
స్నానమాడిన ఫలమునా జనులుపొందు || కృ ||

73. ప్రత్తి నీకాష్టమున గూర్చి - ప్రతిదినంబు
శౌరికినియేక హారతి - సలుప పాప
రాశియంతయు భస్మమై - రాలిపోవు
యగ్నికెగబడి శలభముల్ యుడగునట్లు ॥ కృ ॥

74. తులసి నీ దారువుల యగ్ని - జ్వలితుడైన
వానిగాంచిన యమభటు - ల్వారభీతి
మాధవుని భృత్యులట కేగి - మనుజవరుని
పూల మంచెత్తి కొని పోయి - పుడమినాథు
నంతికంబున నిల్పునా - నందముగను ॥ కృ ॥

75. మాత నీ కట్టియలచేత - మండుచున్న
నగ్ని యందున మృతులనా - నందముగను
దహన సంస్కారములు చేయు - ధన్యులు హరి
పతిత పావను పురికేగు - సతిసుతులతొ ॥ కృ ॥

76. తల్లినీ మాలగళమందు - దాల్చువారి
గ నినయంతనె యమభట - ల్గాలు నాజ్ఞ
వీడి పరునెత్తి పోదురు - భీతిచేత
కాళ్ళు గజ గజలాడగా - గాలుపురికి ॥ కృ ॥

77. గోరుతగలని విధముగా - కోయవలయు
నీదుదళముల తల్లిరో - నెవరుగాని
గోరుతగిలిన నరకము - చేరు నిజము
యట్లె ద్వాదశి నిష్ఫంచ - నరసిజూడ ॥ కృ ॥

78. పూర్వకాలంబునన్దొక్క - పుడమిసురుడు
తల్లినీ పూజకావించి - తర్పణంబు
సలిఫినీ మూలమున నీరు - నిలువపోయ
నెచట నుండియొ శునకంబు -నచటచేరి
దాని నంతయు త్రాగితా - ధరణిగూల
దాని బంధించె యమ భటుల్ - దైత్య దమను
దూతలడ్డుచు - వారిని - తూలనాడి
సారమే యంబు తోనేగె - స్వామిపురికి ॥ కృ ॥

79. తల్లిరోనీ ప్రదక్షిణ - ముల్లమలర
చేయు వారికి కల్గుబో - శీఘ్రముగను
భూప్రదక్షిణ చేసిన - భూరిఫలము
సర్వభూదాన ఫలముతో సమఫలమును ॥ కృ ॥

80. నీవు గృహమున లేకున్న నిన్ను మనసు
నందు స్మరియించి నన్గల్గు - నహరహంబు
భక్తినీ పూజసల్పిన - ఫలముతుదకు
మోక్షపథగాములగుదురు - భువినివిడచి ॥ కృ ॥

81. ఒక్కపరి నిన్నుదలచిన - నిక్కవముగ
రేపవల్జేసి నటువంటి -పాపమెల్ల
నాక్షణంబున భస్మమౌ - నమలులగుదు
రట్టి వారికి కేల్మోడ్తు - నమిత భక్తి ॥ కృ ॥

82. హరి హరుఃబు యొక్క రౌదురు - నరసిచూడ
గాన వారిలో భేదము - ల్గాంచతగదు
తల్లినీ మంజరులచేత - దైత్యదమను
చంద్రశేఖరుల న్పూజ - సలుపదగును
ముక్తి నిత్తురు యిర్వురు - మోదమునను ॥ కృ ॥

83. స్వర్గమున గంగ యెట్టిదో - వసుధయందు
తులసి నిన్నట్టి దానిగా - తెలియదగును
గంగ పీవౌదు నీవెయా - గంగ గాదె
గాన భూలోక గంగనా - కలుషమడచు ॥ కృ ॥

84. నాల్గు వర్ణాల మనుజులు - నాలుగాశ్ర
మముల వారును స్త్రీ బాల మహిజనంబు
లెవ్వరెచ్చటనున్నను - యేమరకను
నిన్ను పూజించవచ్చునో - కన్నతల్లి
వలదు సందియమిసుమంత - వలదు నిజము ॥ కృ ॥

85. కొన్ని పత్ర పుష్పంబులు - వెన్నునిహరి
కొరకు కోయగ యారోజు - వరకెగాని
మనుదినంబున వర్జ్యము - ల్మహిమతొలగు ॥ కృ ॥

86. తల్లినీ పత్రమంజరు - ల్ధరణియందు
పలుదినములైన వాడిన - న్పనికివచ్చు
హరిహరుల పూజలకు వారు - హర్షమందు
నట్లెయో గంగజలములు - నరిసిజూడ
వర్జ్యమనునది వీటికి - వసుధలేదు ॥ కృ ॥

87. పాలమున్నీట సంభూత - వైననాడె
విష్ణువల్లభ వైతివో - విష్ణుతులసి
హరిని ప్రేమించరాణులం - దగ్రగణ్య
వీవుగా వొకొయోచింప - యీ వెనిజము ॥ కృ ॥

88. నిన్ను పూజించు వారలే - యెన్నసురలు
నిన్ను ధ్యానించువారలే - యెన్నఋషులు
నిన్ను జపియించు వారలే - యెన్ననరులు
నిన్ను తలచని వారెబో - నిలయసురులు ॥ కృ ॥

89. కేశవుని పూజకొరకునై - కేలతృంతు
తల్లినీ పత్రమంజరుల్ - దయను బ్రోవు
విష్ణుపూజకె నీవిల - వెలసితివని
పెద్దలన వినియుంటినా - వెతలు బాపు ॥ కృ ॥

90. దేవి నీ పత్ర మంజరు - లైలిసివాడ
యెట్టి రోగంబులైనను - నిట్టె పోవు
నమ్మివాడిన వ్యాధులు - నిమ్మళించు ॥ కృ ॥

91. యెట్టి వ్యాధులకైననీ - నట్టిగాను
పట్టుదలగల్గి వాడిన - దిట్టనేమి
చేయజాలక వ్యాధులు - చింతిలుచును
తోకముడుచుచు మెల్లగా - తొలగిచనును ॥ కృ ॥

92. వ్యాధులేగాక నాధులున్నలమటించి
వెనుదిరిగి జూడక యెపోవు - వింతగాదు
జన్మజన్మల విడువక - సాగెడిభవ
రోగమేపోవునిన్వాడ - వేగజనని ॥ కృ ॥

93. వందనము తల్లిగైకొను - వందనమును
వందనము మాతచేకొను - వందనంబు
వందనము జగజ్జననికి - వందనంబు
వందనము యంబనీకిదే - వందనంబు ॥ కృ ॥

94. వందనము కృష్ణతులసికి - వందనంబు
వందనము లక్ష్మితులసికి - వందనంబు
వందనము బృందదేవికి - వందనంబు
వందనము మాతతులసికి - వందనంబు ॥ కృ ॥

95. వందనము వందనము తల్లి - వందనంబు
వందనము వందనము మాత - వందనంబు
వందనము వందనము బృంద - వందనంబు
వందనము వందనము యంబ - వందనంబు ॥ కృ ॥

96. పాహిమాం లక్ష్మి సోదరీ - పాహి పాహి
పాహిమాం విష్ణు ప్రియపత్ని - పాహి పాహి
పాహిమాం బృంద మాతాజి - పాహి పాహి
పాహిమాం జగదంబజీ - పాహి పాహి ॥ కృ ॥

97. పాహిమాం పాహిమాం తల్లి - పాహి పాహి
పాహిమాం పాహిమాం మాత - పాహి పాహి
పాహిమాం పాహిమాం బృంద - పాహి పాహి
పాహిమాం పాహిమాం యంబ - పాహి పాహి ॥ కృ ॥

98. శరణు శరణని శరణని - శరణటంచు
శరణు వేడిన నీమది - కరుగలేదా
నాదుమొర వినరాదొహో - నాదు తల్లి
నాకు దిక్కు యిట్రోవుమో నన్నుతల్లి ॥ కృ ॥

99. నన్ను కావగజాగేల - కన్నతల్లి
నన్ను రక్షింపజాగేల - కన్నతల్లి
నన్ను దయజూడ - జాగేల - కన్నతల్లి
నాదు తనుబాధలు ద్రుపుమో - నాదుతల్లి
నిన్నె నమ్మితి నమ్మితి - నన్ను బ్రోవు ॥ కృ ॥

100. అసతు నుండి యసత్తుకు - యట్లెనన్ను
తమసు నుండియు జ్యోతికి - తరలజేసి
మృత్యు దేవత నుండి నన్ - కృపను బ్రోచి
యమృతత్త్వము నందించ - వమ్మ తులసి
వందన సహస్రములు నీకు - బృందగొనుసు ॥ కృ ॥

101. నిన్ను పూజించు వరమిడు - కన్నతల్లి
నిన్ను ధ్యానించు వరమిడు - కన్నతల్లి
నిన్ను సేవించు వరమిడు - కన్నతల్లి
నిన్ను తలచగ వరమిడు - కన్నతల్లి ॥ కృ ॥

102. నిన్ను ధ్యానింతు నాతల్లి - నన్ను బ్రోవు
నిన్ను పూజింతు నాతల్లి - నన్ను కావు
నిన్ను సేవింతు నాతల్లి - నన్ను గనుము
నిన్ను మనసార విను తింతు - నెపుడునేను
యెదురు చూతును నీదయ - కేను తల్లి
నిన్నె నమ్మితి తప్పదు కన్న తల్లి ॥ కృ ॥

103. అమ్మతుల శమ్మనినునమ్మి తమ్మనేను
అమ్మనీ సేవనే చేసి - తమ్మతల్లి
నిత్య కృత్య మౌనీ సేవ - సత్యమమ్మ
సేవ ఫలమిచ్చి కాపాడు చేతునతులు ॥ కృ ॥

104. వ్యాసముని చంద్రుడే నాడొ - పాద్మమునను
వ్రాసి పెట్టెను శ్రద్ధనీ - వాసి మహిమ
కవిజనంబుల కాపాడ - కరుణ కలిగి
సత్యమిది సత్యమిది బృంద - సర్వజనని ॥ కృ ॥

105. కన్నతండ్రిని శంకరు - స్కందుడడుగ
పూర్వకాలమ్ములో చెప్పె - పురహరుండు
కన్న సుతునకు నీకీర్తి - కనికరమున
పాద్మమున దీనినే వ్రాసె - వ్యాసమౌని ॥ కృ ॥

106. వ్యాసముని తెల్పెగాననీ - యవనిజనులు
సందియంబులు విడనాడి -జనని నీదు
మహిమ తెలియుచు సేవింప - మనుజతతికి
జన్మలేదిక కడపటి - జన్మమిదియె ॥ కృ ॥

107. తల్లియీ నీదు శతకము - నైవ భావ
మూని యెవ్వరుము ప్రొద్దు - ముదముమీర
పఠన సేతురొ మరియును - పరమభక్తి
వినిన విని పించవ్రాసిన - గనినవారి
కలుషములు బాపి కాపాడి - కలుములొసగు ॥ కృ ॥

108. భక్తినీ శతకము వ్రాసి - భవము బాయ
దు నీ పాదాల చేర్చితి - నీవెదిక్కు
వసుమతి న్నామరాజ్గడ్డ - వంశవీర
రాశిచంద్రుడ హనుమంత - రాయశర్మ
యనెడి భక్తుడ కృతిగొని - యాదరించు ॥ కృ ॥


గీ మంగళము తల్లి తులసికి - మంగళంబు
మంగళము కృష్ణతులసికి - మంగళంబు
మంగళము లక్ష్మితులసికి - మంగళంబు
మంగళము బృంద మాతకు - మంగళంబు
మంగళము జగదాంబకు - మంగళంబు ॥ కృ ॥


- శ్రీ తులసీ మహిమ శతకము సమాప్తం -


త్రిమూర్తి స్తవం

శ్రీ ఆంజనేయమూర్తి

శ్రీ రామచంద్రమూర్తి మరియు శ్రీసూర్యనారాయణమూర్తి







రచయిత

కామరాజుగడ్డ హనుమంతరాయశర్మ

రత్న త్రయము

శ్రీ ఆంజనేయ కథా రూపుస్తుతి

త్రిమూర్తి స్తవం

(ఆంజనేయ మూర్తి శ్రీరామ చంద్రమూర్తి శ్రీ సూర్యనారాయణ మూర్తి)

3-6-1982

శా॥ శ్రీ పవనాత్మజా సురవ రేశ్వరు రాఘవు దూత నిన్ననే
రేపును మాపు నిత్యమును రేబవలున్ మదిలో దలంతునా
పాపము బాయనీదు కథ భక్తితో నీకెరిగింతు దేవనా
తాపము బాపి నన్ను తమ దాసునిగా గొను నేడు మారుతీ॥ 1

శా॥ ఆర్యాయా హరుడీవు గాక గలవే హన్మంత నీయందుయా
ధైర్యస్థైర్య బలప్రతాప మహిమల్ దైవాంశ సంభూతయా
వీర్యోదాత్తుని శుభ యంశమునసీ వీలీలయా పార్వతీ
వీర్యంబందున వృద్ధినంది, యనలున్ వేజేరవే మారుతీ॥ 2

చం॥ అనలునియందు తేజమది యంతట వాయువు జేర కేసరీ
యనునొక వానరేంద్రునిప్రి యాంగన యంజన పుత్రుగోరగా
యనిలుడు శంభు తేజమును యామె కొసంగిన యామె యంత
నినుగని, యాంజనేయ శయ నింపగ జేయదె నాడు మారుతీ॥ 3

ఉ॥ ఈశ్వరునంశ నంజనకు యావుజనించి జనించి నప్పుడా
శాశ్వతుపండటంచు రవి చక్కగ బట్టగ వేడియాటలో
కేశ్వరు లోకబాంధవుని నేర్పడ మ్రింగగ నోరు పుష్పముల్
ఈశ్వరు, మిత్రువేడిమికి యెట్లగ కాలవెనాడు మారుతీ॥ 4

మ॥ అది సూర్యగ్రహనంబుగాన నపుడా యాదిత్యు నిన్ బట్టంతా
మదినుత్సాహముతోడ వచ్చునసురున్ మాయావిరాహున్ వడిన్
నదితోత్సాహముతో వెసన్ జనియహో నుత్పాతమేమోయనన్
మది శంకింపజనుల్ సురారి సహితున్ మర్ధింపవే మారుతీ॥ 5

చ॥ అదిగని యంత దేవపతి। యక్కజ మందుచు పీడె వండొకో
విదితము గాదుదైయెనసువి। వేకమునన్ జరియింప నొప్పునా
విధి నెరవేర్తు గాకయని। విశ్వహితంబును గోరి వజ్రము
న్నది గ్రహియించి వేయడెద। యారహితాత్మకుడౌచు మారుతీ॥ 6

ఉ॥ ఆవిధి వజ్ర ఘాతమున। హోయని మూర్ఛమునంగు నిన్నుహే
పావనినీదు తండ్రిగని। పర్వున వచ్చిక వుంగలించి, నిన్
చేవదలిర్ప నెత్తి కొని। శీఘ్రు మెనద్రి గృహాంతరంబునన్
భావము క్రోధ పూర్ణమయి। బాలుని నిన్వడి నుంచి మారుతీ॥ 7

ఉ॥ గాలి నిరోధమున్ సలిపి। గాఢముగా విలపించు వాయువున్
దాలి మిదూలి దేవతలు। తామర సూతితొ చేరవచ్చి, యీ
లీల చరింప నీవుయిక। లీలగ ప్రాణము మమ్ము వీడునీ
కేల చలమ్ము మా యడల। యీవెగదాయిక దిక్కు మారుతీ॥ 8

ఉ॥ వేలుపులిట్లు పల్కవిని। వేదన బొందుచు వాయు విట్లనున్
బాలు ని వీని మత్సుతుని। పాక విరోధి హరించె ప్రాణముల్
తల్లడ మంద నేనిచట। ధాతయు, మీరలు చల్లగుండగా
జాలుదురే యదార్థముగ। చయ్యన తెల్పుడనంగ మారుతీ॥ 9

చ॥ అన విని ధాత యిట్లనియె। నంతయు దెల్పితి నీదు పుత్రుకున్
గనుమిదే మారుతా యిపుడె। గన్గొన యందరు ప్రాణమిచ్చెదన్
గనుక యికీవు నెట్లెడల। గార్యము మించక యుండ వాయువున్
పనిగొని వీవు మారుత ప్రపంచపు జీవులు శాంతి నొందగన్॥ 10

ఉ॥ పద్మజు పల్కులన్ వినుచు। పావని నీజనకుండు వాయువా
పద్మజు పన్పుచే నపుడు। పల్మరు చల్లగ గాలి వీవగా
పద్మజసంభవుండపుడు। వాయుకుమారుని నిన్ను, లేపగా
పద్మహితాది దేవతలు। బాలుని నిన్గొనియాడె మారుతీ॥ 11

ఉ॥ అంత విధాత దేవతలు॥ నందర గన్గొని పల్కెనిట్లు మీ
రింతటవీనికిన్ముదము॥ నించుక గూర్చుదు ముందు ముందు, మీ
కెంతో హితంబు గూర్చునిజ॥ మీతడు ధ్వంచుననేక దైత్యులన్॥
పంతము మీరగాన యిక॥ బాలుని కిందు వరాలు మారుతీ॥ 12

చం॥ అని కమలాసనుండుతన॥ దైవ మహాస్త్రము బ్రహ్మ శీర్షము
న్వినుడు చలింపచేయ దిత॥ నిన్యని వీని చిరాయు జేసితిన్
యనగనె శూలి శూలమున॥ హాని యెరుంగడు యింత యేలనో
యని మిషలార పాశుపత॥ యస్త్రముచే బడడీతడెన్నడున్॥ 13

మ॥ అరుణుండంత శతాంశ తేజమును నీ॥ యార్యుండు తాజెందునే॥
నెరిగింతున్ నవ వేద శాస్త్రములనన్॥ నీరీతినే యింద్రుడున్
అరిగా చూడదు నాదు వజ్రముయనన్॥ యట్లే యముండున్ యనున్
మరణింపన్ జనజూడవీతనినియీ॥ మామృత్యు పాశంబులున్ 14

ఆ॥ వరుణుడిట్లు బల్కె॥ వారి యేమియు చేయ
జాలదితని నాదు॥ శాసనమున
యనగ బల్కెన నలు॥ దగ్నిచేయీ తండు
నాశమందడనియె॥ యాంజనేయ॥ 15

శా॥ యక్షేశుండనె నాగదాహతిచె నీ॥ యార్యుండు నావంతయు
శిక్షంజెందగ బోడనన్ బలికెతా॥ శ్రీశ్రుంబునన్ విశ్వక
ర్మక్షయ్యుండగు యస్త్ర శస్త్రములనన్॥ యాదేవ బృందంబువా
రక్షయ్యుంబగు వరములన్నొసగరే॥ హర్షంబుతో మారుతీ॥ 16

మ॥ పవనున్ గన్గొని యాపి తామహుండుతా॥ బల్కెన్ మదిన్ బొంగి, హే
పవనానీ సుకుమారుడీతడునిలిం॥ పారాధ్యుడౌ మీదటన్
పవరంబందున మేటి రక్కసులనా॥ పాపాత్ములన్ ధ్వంచుతా
నవమానంబది యెన్నడున్ గనడుగా॥ నన్ వీడ సామాన్యుడౌ॥ 17

శా॥ ఎన్నన్నీతడు రామ కార్యమున తానెంతో శ్రమంబోర్చి, యా
పన్నున్నార్తి హరున్ పురాణ పురుషున్। పాదంబులన్ చేరియా
వెన్నున్ రాముని దాసముఖ్యుడగుచున్। వీరుండు శూరుండునై
బన్నంబుల్ దొలగించు దాసులకునీ। బాలుండ నెన్ మారుతీ॥ 18

ఉ॥ వాసవు వజ్ర ఘాతమున। వంకర పోయెను హన్వుగానయీ
వేసముగల్గు నీ తనయు। వేడ్కతొ నందరు హన్మయంద్రుతా
భాసిలు నీతడింక ప్రభు। భక్తి పరాయణుడై సుధీరుడై
వాసవతుల్యుడైయిలను। వాసిని గాంచి సుఖంబు నొందెడున్॥ 19

ఉ॥ పద్మజ సూతితానిటులు। బల్కగ భావము పల్లవించితా
పద్మజ ముఖ్యులన్ గనుచు। పావని నీ జనకుండు బల్కె మీ
పద్మము వంటి పాదములు। భక్తితొ పట్టితి తండ్రులార మీ
పద్మము జేరుడింక యను। చయ్యన దీవనలీరె మారుతీ॥ 20

చం॥ యరిగిన కొంత కాలమున। కంజని నందన విద్య నేర్వగన్
గరమనురక్తి గల్గి గురు। కానక సూర్యుని లోదలంచియా
పరమ దయాళు భాస్కరుని। భక్తితొ చేరి నమస్కరించినన్
కరుణను గాంచి మిత్రుడను। గానగ వచ్చిన నీతొమారుతీ॥ 21

శా॥ విద్యల్నేర్వగ వచ్చి నావ హనుమా। విద్యార్థివై వత్సనా
విద్యల్నేర్వగ నీవు తక్క గలరే। వేరెవ్వరైనన్ భువిన్।
విద్యల్నేర్వగ నీకునెట్లు పొసగున్। విశ్వంబులో యెచ్చటన్
విద్యార్థీ హనుమా నిమేషము నునే। వేనిల్వ వీలుండునే॥ 22

మ॥ అని సందేహము నొంద భానునిసుడుల్। యాలించి నీ వంతయో
హనుమా ఫక్కున నవ్వి స్వామి యచటన్। యాగంగ మీకేల? నన్
గనుడంచున్ నుదయాద్రినస్తగిరి పై। గాళ్లానె మేన్వేంచియా
వినువీధిన్ జను సూర్యునుండి చదువుల్। వే నేర్వవే మారుతీ॥ 23

మ॥ ఇనుడంతన్గని విస్మయం బుగదురన్। వీక్షించి వీక్షించిని
స్గని నీ పట్టుదలన్ కుశాగ్ర తయు నీ। కారుణ్య భావంబుతా
గసుచున్ మోదము నొంది వేదముల నున్। కావ్యాల శాస్త్రంబులన్
ఘన కారుణ్యముతోడ నిన్ను ఘనునిన్। గాజేయడే మారుతీ॥ 24

ఉ॥ విద్యలనెల్ల నేర్చినవి। వేకధురీణుని శిష్యునిన్ను యా
విద్యల వేల్పు భాస్కరుడు। విశ్వహితైషునిగా తలంచి, యా
వేద్యుడు నిన్ను జీరుచును। వీర శిఖామణి శిష్యయింక, నీ
బాధ్యత నా సుతున్ ఖ్లవగ భాను సుగ్రీవుని గొల్వు మారుతీ॥ 25

26 గురువచనంబులన్వినుచు। గూర్మిని భక్తి నమస్కరించి, నీ
గురునకు సంతసంబుసమ। కూర్చస దక్షణగాగ నీవు, నీ
గురువర పుత్రు సుగ్రీవుని। కోరిభజించవె యల్లనాడు, నీ
గురు నెడ భక్తి నెన్నగను। గోర్కెలు దీరవె మాకు మారుతీ॥ 26

ఉ॥ పొత్తుల బిడ్డ డీవుతగు। ప్రొద్దుటి దేవరపట్ట బోవ, నా
పొత్తుల బిడ్డ నిన్ను దయ। బోవిడి యింద్రుడు వజ్రమూని, తా
మత్తిలి వేయు నీవపుడు। మట్టిపయిన్బడ బ్రమందె నంచుని,
న్నెత్తుకు పోయినీ జనుకు। దేద్వడె సానువునుంచి మారుతీ॥ 27

చం॥ పసితనమందు దివ్యులచె। పావని నీవు వరంబులొంది, యా
పసి తనమందె మౌనులను। బాధల బెట్టిన ఆరు యెంతయో
పస చెడి శాపమివ్వరే కృ। పాకర నిన్నెవరైన నేర్పుచే
కసరుచు బోధ చేయువర। కాజి స్వశక్తి నెరుంగ కుండగన్॥ 28

మ॥ అదిగానన్ నిజశక్తి గానక నునీ। వంతన్ కపిన్వాలినిన్
వధియింపన్ జన వంతెగాదు నినజున్। వాలిన్ సమానంబుగా
మదిలో జూతువు గాన పొందవలుకన్। మర్యాదగాలేకనీ
కెదురే వాలియు గీలి విశ్వమున నొం। దెవ్వారలో మారుతీ॥ 29

చం॥ లవణపయోధి దాటియల॥ లంకకు చేరి ధరిత్రి పుత్రి, నో
పవనజ యంతటన్ వెదకి॥ పావని సీతను గాంచి మ్రొక్కియా
అవనిజ కీవు రాఘవుని॥ యందపుటుంగరమిచ్చి తల్లి దౌ
నవనవ భర్తృ దుఃఖ కణ॥ నగ్ని దహించవెలంక మారుతీ॥ 30

చం॥ పవనకుమార నిన్న తుల॥ పాటల వర్ణము ఖార విందుగా
పవన సమాన వేగునిగ॥ బంగరు కొండను బొల్చుదేహంగా
నవనవ పారుజాతతరు॥ నందువ సించు సువర్ణ సూత్రుగా
భవము తరింప గోరి నిను॥ భక్తి దలంచెద బ్రోవు మారుతీ॥ 31

మ॥ హనుమానంజనసూను వాయుజుడనీ॥ పత్యంత శక్తుండవౌ॥
ధునినున్ రాఘవదూత ఫల్గుణ సఖా॥ దుఃఖంబులన్ బాపుమో॥
ఘన పింగాక్షమహా పరాక్రమ విభో॥ కారుణ్యమూర్తే కపే
ఘన వారాసిజలావ తీర్ణపుడమీ॥ కన్యా సతీ దుఃఖనా
శన హే లక్ష్మణ ప్రాణ దాత దశశీర్షా గర్వదర్పాపహ॥
మన మందున్ నిను నీదు ద్వాదశ మహా॥ మంత్రబులన్ నిద్రపో॥
వునవుండే నరులైన దల్పమదిలో॥ వుంద్రయ్య భద్రాత్ములై
యని పెద్దల్ వచియించెనిన్ దలతునయ్యా గావు హే మారుతీ॥ 32

ఉ॥ వానర నారశింహ ఖగ॥ వాన్ వరహాశ్వ ముఖారవింద, హే
వానర రూప సర్వ సుర॥ వందిత పంచత్రినేత్ర దివ్యశో
భానన పుస్తకాది సుధ॥ భాండ కుశాన్ గద ఖేటభూరుహాన్
పాణిసలంకరించిన కృ॥ పాకర నిన్ మదినెంతు మారుతీ॥ 33

మ॥ ధర వైశాఖ పుకృష్ణ పక్షమునమ॥ ధ్యాహ్నంపు వేళన్ తగన్
అరయన్ మందసు వాసరంబుదశమిన్॥ యా పూర్వ భాద్రన్ వడిన్
పరకౌండిన్యసుగోత్ర కుంభము నయా॥ వైధృత్యతారన్‌తగన్॥
ధర జన్మించిన సర్వదేవ మయునిన్॥ ధ్యానింతు నో మారుతీ॥ 34

మ॥ జననంబాదిగ నీదు సచ్ఛరిత నా౹ స్వామీ నిను న్నాదు, ఖా
వనయందున్ తగనిల్పి నీదు కృపహే౹ వాతాత్మజా వ్రాసితిన్
కనుమయ్యా నను నీదు దాసుడను నన్౹ కాపాడునా తండ్రినే
హనుమన్నాముడ దుర్గ శంకరుల క॥ య్యాపుత్రుడన్ మారుతీ॥ 35

కం॥ మంగళమో పవనాత్మజ
మంగళమో రామదూత౹ మాయాదూరా
మంగళమో యసురాంతక
మంగళ మిదె గొనుము దేవ౹ మర్కట వీరా॥

శ్రీ రామచంద్ర స్తుతి

22-4-1982

శా॥ శ్రీరామా కరుణాంతరంగ హృదయా॥ సీతేశనన్ బ్రోవునా
భారంబున్ వహియింప గోరెదను నా । పాపంబులన్ బాపుమో
శ్రీ రామా కరుణాకరా శుభకరా॥ శీఘ్రంబునన్గావు॥ హే
ధీరాగ్రేసర రామ నీసుతుడనన్॥ దీవించవా రాఘవా॥ 1

మ॥ భవ వారాసి తరింప గోరి నిను నా॥ భావంబునన్ నిల్పి॥ హే
భవ రాహిత్య రఘు ద్వ హా సతతమున్॥ భక్తిన్ నుతింతున్ మదిన్
భవముల్ బాపుము చెంత చేర్చుము ననున్॥ పాలింపు హే రాఘవా
అవసానంబున నిన్ స్మరించు తలపు॥ య్యా నివ్వవా రాఘవా॥ 2

శా॥ నిన్నే బ్రహ్మగ నిన్నే విష్ణునిగని॥ న్నే శంకరుండంచునే
నిన్నేయింద్రుగ నిన్నే దిక్పతులుగా॥ నిన్నే మదిన్ జూతునే
నిన్నే సూర్యుగ నిన్నె చంద్రునిగ, ని॥ న్నే భూత సంఘంబుగా
నిన్నే యంతట గాంచుచుండె దనునే॥ నేవేళ హే రాఘవా॥ 3

చం॥ అజుడవుగా ప్రపంచమును॥ యక్కజమంద సృజించియా పయిన్
అజునకు తండ్రివైచు సచ॥ రాచర జీవుల భారమూనుచున్
గజముఖ తండ్రివౌచు కృప॥ గానక జీవుల నాశమొందగా
నిజము గరా మనీవె గడ॥ నేర్పుగ జేయవె లీల రాఘవా॥ 4

శా॥ కైలాసంబున పార్వతీ పతిగనీ॥ కై నీవే వైకుంఠమం
దాలక్ష్మీ పతి వౌచు బ్రహ్మపురి హే॥ యాదిత్యసంకాశ, యా
లీలం పల్కులదేవి భర్తవగుచున్॥ లీలా వినోదా హరే
ఈ లీలన్ త్రిగుణంబులన్ గొనియ హో॥ యీ విశ్వమున్ బ్రోతువీ
వేలా మానుష రూప నా హృదయ మం॥ దీవుండ వారాఘవా॥ 5

శా॥ రామా నీ కరుణా కటాక్షమునసే। రామా నినున్ భక్తితో
కామంబుల్ మదిగోరకే సతతమున్। కళ్యాణ రామా నినున్
నీమంబున్ మది జేర్చి నిత్య విధులన్। నీ పూజలన్ సల్పితిన్
నామంబేస్మరియింతు నిత్య విధిగా। నన్ బ్రోవు హే రాఘవా॥ 6

శా॥ నీవే తల్లివి నీవె తండ్రివి భువిన్। నీవే గురుండున్ మరిన్
నీవే భ్రాతవు నీవె నెచ్చెలి వహో। నీవే భిషగ్వర్యుడున్
నీవే బంధు జనంబు సర్వ సుఖముల్। నీవే సమస్తంబికన్
నీవే త్రాతవు నీవె దేవుడవు ని। న్నేగొల్తు హే రాఘవా॥ 7

శా॥ బాల్యంబాదిగనీదు పూజలననీ। పాటల్ యనన్ నీదుసత్
బాల్య క్రీడలనన్ చరిత్రయనినన్। పల్మారునే బొంగెదన్
కాల్యంబుల్తగ దీర్చి నిన్ను మదిలో। కామంబులన్గోరకన్
బాల్యంబాదిగనిన్ స్మరింతు గదనన్। పాలించు హే రాఘవా॥ 8

ఉ॥ శ్రీదములున్ మహోఘచయ। ఛేదకముల్ పశుపుత్ర భార్య, దా
యాది సమస్త బంధ పరి। హారకముల్ నిజదాస చిత్త, స
మ్మోదకముల్ భవాంబునిధి। మోచకముల్ యని విశ్వసించి, నీ
పాద సరోజ యుగ్మమును। బ్రస్తుతి జేసెద బ్రోవురాఘవా॥ 9

ఉ॥ తండ్రిని గొల్చునట్టి సుతు। తండ్రి గనుంగొని మోదమందు, నీ
తండ్రిని గొల్చి నీవుమును। తండ్రికి మోదము గూర్పలేదె, నా
తండ్రి వినీవు నిన్గొలుతు। తండ్రుల కెల్లను దండ్రి నీవె, నా
తండ్రి భవంబు బాపినను। దప్పక నీదరి జేర్చు రాఘవా॥ 10

మ॥ తలిదండ్రుల్ భువి దైవతంబులనుచున్। తల్పోయుచున్నీవునీ
తలిదండ్రిన్ భువిగొల్చి వారికిని, న। త్యంతంబు ప్రేమాస్పదుం
డిలలో నైతివిగాన రామ, నిను, నే। యీధాత్రిలో నీవలెన్
తలిదండ్రిన్ నిను చిత్తమందునుతు, త్రా। తా గావు హే రాఘవా॥ 11

మ॥ పతియే దైవమటంచునెంచినిను, నీ॥ పద్మాక్షిభూజాతశ్రీ
పతినీవెంటను కానజొచ్చి యట తా॥ బన్నంబులున్ బొందియున్
పతిచెంతన్ సుఖియించెగాదె యటులె॥ పద్మాక్ష నేనిన్ను॥ నా
పతియంచున్నది విశ్వసించితిని, నన్॥ పాలింపు హే రాఘవా॥ 12

చం॥ వనచరు నంజనీ సుతును॥ వారి తప్రేమను బ్రోచినావు, ని
స్గనుగొన నాస చెంది, గను॥ గాయలు గాచిన నాపదంతికిన్
గనుపడి మోక్షమిచ్చితివి॥ గర్వ విహీనుని రావణానుజున్
కనికరముంచి గాచితివి॥ గావున నన్నుపజూడు రాఘవా॥ 13

మ॥ ధరణిన్ యాదవ రాముడందు ననినున్? ధర్మాత్ముడైనట్టియా
ధరణీ దేవత జామదగ్ని వన నా॥? దాశర్థి వంచందునా?
ధరయీ ముప్పురి యందు నెవ్వరవు,? నా॥ తండ్రి యెరింగింపు॥ యీ
ధరలో జీవ హృదం తరాళగత, యా॥ త్మా రామువా? రాఘవా॥ 14

ఉ॥ బాలుడనయ్యునీ దుపద॥ పద్మములన్మది జేర్చి నిత్యమున్
బాలుర గూడి పాడుచును॥ భక్తితొ నీకిల సాగి మ్రొక్కుచున్
కాలములందు మేల్కొనుచు॥ కాల్యములన్ గడు శ్రద్ధ దీర్చుచున్
కాలప్రవాహమగ్నునను॥ గాంచి తరింపగ జేయు రాఘవా॥ 15

చం॥ నిరతము రామనిన్ దలతు॥ నిత్యుడవంచును నెమ్మనంబునన్
నిరతమురామనిన్ దలతు॥ నిత్య విభూతితో వెల్గుదంచునే
నిరతము రామనిన్ దలతు॥ నీశ్వరుడీవని నీ జగానకున్
నిరతము రామనిన్ దలతు॥ నీ భవ వార్ధి తరింప రాఘవా॥ 16

చం॥ నిరతము నిన్ను బల్కుచును॥ నీ పద పూజలుకోరి చేయుచున్
నిరతము నిన్ను గాంచుచును॥ నీ వరనామ జపంబు చేయుచున్
నిరతము నిన్నుభజించు నరు॥ నీవు భజించెదవంచు నెంచి, నే
నిరతము నిన్ స్మరించెదను॥ నిత్యము నిన్మదినుంచి రాఘవా॥ 17

ఉ॥ ఈ కలికాలమందుజను। లిద్ధరనిన్ గ్రహియించలేక, నీ
యాకలి కాలమందు తమ। యాకలి బాపుకొనంగనెంచి, నీ
లోకప్రవృత్తులన్ దగిలి। లోకపు భోగములన్ మునుంగుచున్
చీకటిలోక మందుభ్రమ। చెంది చరింతురు వింతగాదె, హే
శ్రీ కర, నీదు మాయగను। జీవికి శక్యము గాదు రాఘవా॥ 18

మ॥ నినుచింతించుచు నీకథల్వినుచు ని। న్నీక్షించుచున్ బల్కుచున్
నినునే బాడుచు నీకు మ్రొక్కుచును ని। న్నేనాహృదిన్నిల్పుచున్
నను నీ దృష్టికి నెక్కునట్లుగ భువిన్। నత్యంత ప్రేమంబునన్
నను దీవించుము మోక్ష మందగనునే। నన్యుండనే రాఘవా॥ 19

శా॥ కోదండంబును బూని రాత్రి చరులన్। కోపంబుచే గూల్చవే
మోదంబందరె తాప సోత్తములు నిన్। పూర్ణున్ ప్రశంశింపరే
మోదంబందెడి నా హృదిన్ గలచినన్। బోకార్చునా శత్రులన్
వేదాతీత పరాత్పరా రఘువరా। వేధ్రుంపవా రాఘవా॥ 20

ఉ॥ చేసితి స్నాన సంధ్యలును। చేసితి వేళకు నగ్ని కార్యమున్
చేసితి బ్రహ్మ యజ్ఞమును। చేసితి మంత్ర జపంబు నిత్యమున్
చేసితి నర్చనల్ నియతి। చేసితి సద్గురుపాద సేవలన్
చేసితి గాని నీదు దయ। చేయగలేనిక మందు ముందు, నా
చేసిన సేవలన్ గొనుచు। చేర్చుము నీ దరి నన్ను రాఘవా। 21

ఉ॥ చేసితి తీర్థయాత్రలను। చేసితి నామ జపంబులన్ తగన్
చేసితి సాధు సేవలను। చేసితి బంధు హితంబు నెప్పుడున్
చేసితి బాల బాలికల। చేష్టల మాన్పుచు నక్షరాస్యులన్
చేసితి నీదు సేవలను। చేతునొ యే విధి ముందు రాఘవా॥ 22

ఉ॥ ఏ చరణంబులబ్జభవు। నేలె నొబంగరు మాయ లేడి, రా
త్రిన్ చరువెంట నంటుచును। తేకువతోడనుబర్వులెత్తెనో
ఏ చరణంబులీ జగతి। కెల్లను యాభరణంబు లౌనొ, నీ
ఆచరణంబులన్దలతు। యార్తితొ, బ్రోవుము నన్ను రాఘవా॥ 23

శా॥ ఏ పాదంబులు బ్రహ్మమున్ గడిగి, తా౹ నీ విశ్వమున్జేసెనో
ఏ పాదంబులు నల్ల రాతినితగన్౹ యింతిన్గ మార్చెన్న హో
ఏ పాదంబులు కాళినాగుని శిరం౹ బింపార నర్తించెనో
ఆ పాదంబులు నా హృదిన్నిలిపి, నే౹ నర్చింతు హే రాఘవా౹ 24

శా॥ సప్తాహంబులు నీదు మంది రమునన్౹ సల్పంగ నూహించి, త్రి
స్సప్తాహంబులు చేయగల్గితిమి, హే౹ స్వామీ౹ కృపన్నీదు, యా
సప్తాహంబుల యంత మందుముదితల్౹ సర్వేశ నీ ప్రీతికై
సప్తాహ ప్రియ రామ నీకొస గరే౹ సర్వాన్నముల్ రాఘవా౹ 25

శా॥ ఏకాహంబననెన్ని గంటలనుచు౹ న్నే కాహమున్ గూర్చి, నే
నేకాంతంబుగ నూహ సేయపొద మె౹ న్నేకాహ భావంబు, నా
కేకాహంబననేడు ఝాములని, స౹ ర్వేశా ప్రహర్ఝామగున్
సాకల్యంబుగ శంకదీరెనె ప్రభో౹ సప్త ప్రహర్ యే గదా
ఏకాహంబున? ఝాము తక్కువ సుమా౹ యే కాహమన్ రాఘవా౹ 26

ఉ॥ పైసల నెంచచోనయిదు౹ పైసలులెక్కకు తక్కువైన౹ నా
పైసల నేక రూప్యముగ౹ భావన జేతురొయుల్ల మందెటుల్
నిమ్సము లైదు తగ్గినను౹ నెట్లు తలంతురొగంటగాగ, న
ట్లే సరిజేర్చి ఝామునుసు౹ రేశ్వరే కాహము యంద్రు రాఘవా౹ 27

ఉ॥ కాశిప్రయాగ బుద్ధ గయ౹ గాంచగ బంధు జనంబు తోడ, నే
గాశి ప్రయాణ మైవరుస౹ గా, బెజవాడలో పైడి దుర్గతో
నీశుని గాంచి మ్రొక్కులిడి౹ నేరుగ నాబెజవాడ నుండియే
దాశరథీ నినున్దలచి౹ ధైర్యమునన్పయనించి రాఘవా౹ 28

శా॥ గంగా కావెరి యక్స్ప్రెస్సెక్కి మదిలోఁ గంగా జటా జూటు, ని
స్సంగున్ దల్చుఁ చునొక్కరోజులొ, తపః స్సంపన్నులున్నట్టి, యా
గంగన్ జేరి ప్రయాగ సంగమములోఁ గౌతూహలంబొప్పగా
గంగా స్నానము చేసి బంధువులతోఁ కం జ్ఞాక్షహే రాఘవా॥ 29

చం॥ అచట ప్రయాణమై, నదియొఁ యక్స్ప్రెసులో నల వారణాసి, చే
రచటను గంగ స్నానమునుఁ హాయిగ చేసి సమంత్రకంబుగా
నచటి శివ స్వరూపునినుఁ సచ్చపు భక్తితొ గంగ నీటితో
నచల మనస్కతన్ హరునిఁ నర్చన సల్పితి తండ్రి రాఘవా॥ 30

ఉ॥ అచ్చట నుండియే, నదియొఁ యక్స్ప్రెసులోచనిగ్గైలొ నంత, మే
మచ్చట ఫల్గునీనదిలొఁ మంత్రయుతంబుగ స్నానమాడి, మే
మచ్చట పితృదేవులకుఁ మంత్రయుతంబుగ పిండమేసి, మే
మచ్చపు భక్తి నీదు కృపఁ నంత గదాధరుగాంచి రాఘవా॥ 31

మ॥ మరలన్ యింటికి నే గుదెంచితిమి, మేఁ మంతన్ముదంబందుచున్
పరమాత్మా రఘు రామ నీదు దయనేఁ బాధల్ మమున్జెందవొ
కరుణా సాగర భక్త వత్సల విభోఁ కాంతారవాస ప్రియా
నిరతంబున్నినుసంస్మరించెదను, నఁ న్నేలంగ, హే రాఘవా॥ 32

ఉ॥ నిత్యము పారిజాతములఁ నీకిల గారుడ వర్ధనంబులన్
నిత్యము నంది వర్ధనలఁ నీకు గులాబి సుమాల మాలలన్
నిత్యము బొడ్డు మల్లియలఁ నీకిట సన్నని జాజి పూవులన్
నిత్యము భక్తి భావనలఁ నేర్పుగ దండలు గూర్చి దెచ్చి హొ
నిత్యము నీకు యిచ్చెదరుఁ నింతులు కొందరు కూర్మి తోడ, హే
నిత్యుడ వానిదాల్చినవఁ నీసుతతోయల భద్ర శైల, సా
క్షాత్యపు రూపు రాముపలెఁ గణ్యత గాంచి వెలేరునందు, నా
దిత్యుని పోలివెల్గెదవుఁ దేవ పరాత్పర, పాహి రాఘవా॥ 33

ఉ॥ ఎన్నగ చెంచు రామయయు। యేనునుయింతులు భక్తి భావనన్
వెన్నుడ। నీదు మందిరము। వింతగ దీర్చుచు సేవ చేయుచున్
కన్నులకింపుగా మలచి। కమ్మని పాటల కీర్తనంబులన్
సన్నుతి సల్పి పాడెదము। సర్వము నీ దయ గాదె రాఘవా॥ 34

మ॥ ఎనియోజన్మల సుకృతంబు వలనన్। యే ప్రాంతమందున్న నే
నిను నర్చించెడి భాగ్యమున్ గలిగె బో। నిత్యంబునిస్వార్థతన్
మునుముందిట్లనె కాలమున్ గడుపగా। బుర్షోత్తమాగోరెదన్
ననుమన్నించుము నాదు పోషణము, స। ల్పన్ జూడు, హే రాఘవా॥ 35

ఆ॥ మంగళంబు నీకు మధు విదారీ రామ
మంగళంబు నీకు మదనజనక
మంగళంబు నీకు మారసుందర గాత్ర
మంగళంబు గొనుము మంగళాంగ॥ 36

శ్రీ సూర్యనారాయణ స్వామి స్తవం

23-8-1982

ఉ॥ శ్రీకరునిన్ సనాతనుని
సేవ్యుని దివ్యుని దీప్తి మంతునిన్
లోకములన్నియున్ననుచు
లోకతమంబు హరించి సర్వమున్
సాకుచుజూచి బ్రోచు ఘను
స్వర్ణ శరీరుని బ్రహ్మ విష్ణు యా
శస్కర రూపు మిత్రునిను
సర్వగుమ్రొక్కెద నీకు భాస్కరా॥ 1

ఉ॥ లోకము నుద్ధరింపగను॥ లోనదలంచి శ్రమంబునోర్చి॥ యీ
లోకము చుట్టి వచ్చుచును॥ లోకపు జీవుల వర్తనంబు, నా
లోకన జేయుచున్ నిఖిల॥ లోకములన్ వెలుగంగ జేయుచున్
లోకపు బంధువైన రవి॥ లోగని మ్రొక్కెద నీకు భాస్కరా॥ 2

మ॥ ఉదయంబందుచు నస్తమించుచు నీ॥ వొదేవమర్త్యాళికిన్
ముదమున్ శాంతిని గూర్చుచున్ విరవిగా॥ భుక్తి ప్రసాదించుచున్
సదయుండౌచును సౌఖ్యముల్ నొసగియా॥ సల్ దీర్చి కాపాడుచున్
విధమున్ దెల్యగ నీక మానవుల హే॥ విశ్వేశయా యుస్సులన్
కుదియం జేసెడి సూర్య! మ్రొక్కెదను నీ॥ కో దేవ హే భాస్కరా॥ 3

శా॥ సప్తాశ్వంబుల యేక చక్రరథమున్॥ సప్తాశ్వతా దోలుచున్
సుప్తిస్వీడు యనూరు దట్టి రథమున్॥ సూర్యాతగన్నెక్కి యా
సప్తద్వీప వసుంధరా తలప్రజన్॥ చక్కంగ తాగాంచు మా
యాప్తున్ మ్రొక్కెద భావయుక్తముగ య॥ య్యా గావునన్ భాస్కరా॥ 4

ఉ॥ తీరిక లేక యాకసము। తీరము ముట్టుచు చుట్టి వచ్చుచున్
తూరుపు దిక్కు నుండి యటు। తొందర నేగుచు పశ్చిమంబుకున్
తూరుపు దిక్కుకున్ మరల। తొందర నేగుచు నీ విధంబుగా
తీరిక లేక తిర్గుఖగ। దేవర। మ్రొక్కెద నీకు భాస్కరా॥ 5

ఉ॥ సాగుచు తూర్పు నుండి యటు। చయ్యన పడ్మరదిక్కు వైపుగాన్
ఏగుచు నంజనీ సుతున। కెన్నియొ విద్యలు నేర్పితౌర, నీ
వేగుచు నుండ మార్గమున। వేడ్క పఠింపడె విద్యలెల్ల; తా
బాగుగ తూర్పు పడ్మరల। పాదములుంచుచు శ్రద్ధ భాస్కరా॥ 6

చం॥ కమల జుడగ్ని శంకరుడు। కావ్యుడు; విష్ణువు; చంద్రు, డింద్రుడునున్
యముడు, కుబేరు, డంబుధులు। యాగము, యజ్ఞము మారుతంబులున్
అమర గణంబు సర్వమును। యద్రి ద్రుమంబులు, భూత జాలమున్
సుమహిత రూప। నీవె గద। సూర్య నమస్సులు నీకు భాస్కరా॥ 7

చ॥ కరముల శంఖు చక్రముల। గల్గి యురంబున రత్నహారముల్
మెరయగ నౌదలన్మ కుట। మెంతయొ గ్రాలగ, కుండలంబులున్
వరుస వెలుంగ కర్ణముల। వర్తిలుచున్ వరదాభయంబులన్
వరలు సహస్ర హస్తయుత। వందనముల్ గొను పూష భాస్కరా॥ 8

చం॥ హరహర యంచు నీరు శిర। మందున పోయగ సంతసించుతా
హరుడటులే యలంకరణ। నంది ముదంబును పొందుచుండుతా
హరి, యటులే ప్రభాకర, క। రాంజలి గైకొని సంతసింతువో
పరమ దయాకరా శిరము। వంచుచు మ్రొక్కెద నీకు భాస్కరా॥ 9

ఉ॥ మ్రొక్కిన సంతసింతువట। మ్రొక్కెద నీకిల భక్తి తోడ, నా
మ్రొక్కుల నంది, దేవ, నను। బుత్రుడ, దీనుడ, యెట్లు బ్రోతువో
నిక్కము నీదె భారమిక। నీటను ముంతువో బాలముంతువో
ఫక్కున నవ్వెదేల సుతు। భారమునీయది గాదె భాస్కరా॥ 10

చం॥ జ్వరములు, నేత్రవ్యాధులును॥ చర్మపు వ్యాధులు, దంత వ్యాధులున్
వరుసగ కుక్షి రోగములు॥ వాతపు వ్యాధులు, పైత్య రోగముల్
నరయగ నగ్ని మాంధ్యములు॥ నన్నివిధంబుల నంటురోగముల్
కరములు చేర్చి మ్రొక్కు॥ నరు॥ గాసిల జేయగ లేవు భాస్కరా॥ 11

ఉ॥ వేడిదొరా నినున్దలతు॥ వేగమె ప్రోవగ రాగదేల॥ నన్
పాడిదలంచిగావుమిక॥ పంతమదేల ప్రభూప్రభాకరా
వేడెద విశ్వ బాంధవుడ॥ వృత్తిని బారుడ, నీదు దాసుడన్
వేడుచు నీకు మ్రొక్కెదను॥ వేదమయా శరణంటి భాస్కరా॥ 12

శా॥ ఆరోగ్యంబిది భాస్కరుండొసగునం॥ చాలించి యున్నందునన్
ఆరోగ్యంబుగ నుండ గోరి నినునే॥ నాదిత్య నీ సౌరమున్
ఏ రోజున్పఠియించుచున్ మనమునం॥ దే సౌఖ్యమున్ పొందెదన్
ఆరోగ్యంబును గూర్చి ప్రోవగదవయ్యా మ్రొక్కెదన్ భాస్కరా॥ 13

చం॥ దివములు, రాత్రు, లాకసము॥ దిక్కులు భూమియు, తీర్థరాజముల్
దివినరకంబులైనములు॥ దీన జనావన, జంతు జాలముల్
భవహర పక్షి జాతులను॥ పన్నగు, లుద్భిజ, స్వేదజంబులున్
సవిత సమస్త మీవెగద॥ సాగిలి మ్రొక్కెద నీకు భాస్కరా॥ 14

శా॥ సూర్యాదిత్య, సవిత్ర, మిత్ర, రవి, పూషా, భాను, యర్కాఖగా
ఆర్యాలోకహితా, మరీచియనినిన్॥ ధ్యానించు యామానవుల్
భార్యారోగ్య సు శాంతి సౌఖ్యములతా॥ మాష్టో దమర్థంబులన్
వీర్యంబున్వి జయంబు, శత్రు జయమున్॥ వేబొందరే భాస్కరా॥ 15

ఉ॥ వందనమయ్య సూర్య సుర॥ వందిత పూజ్య పదారవిందుడా
వందనమయ్య పూష ముని॥ వందిత నవ్య సరోజ పాదుడా
వందనమయ్య మిత్ర నర॥ వందిత కోమల పాద పద్ముడా
వందనమయ్య తండ్రి నను॥ వైళమ బ్రోవుము ప్రేమ భాస్కరా॥ 16

చం॥ శరణు దివాకరావరద। ఛండకరాదయ జూచి గావవా
శరణు ప్రభాకరా కవిత। శక్తి నొసంగి యనుగ్రహింపవా
శరణు కృపాకరా మదిలో। శంకలు చింతలు బాపి బ్రోవవా
శరణు దయామయా, సుతుడ। సాదరతన్ గృపనేలు భాస్కరా॥ 17

చం॥ శిరమది నీకు మ్రొక్కగను। చేతులు నీదగు పూజ సేయగన్
చరణము నీదు యాలయము। చక్కికి నేగుటకున్ దయామయా
నరయగ నీదు మూర్తిగన। నైనమునిన్విన శ్రోత్రయుగ్మమున్
మురియుచు నిన్ను పల్కుటకు। పుణ్య జనావన జిహ్వనన్నియున్
వరుస ననుగ్రహించితివి। వందనముల్ గొను తండ్రి భాస్కరా॥ 18

చం॥ హృదయము నిన్ను నిల్పుటకు। హే రవి బుద్ధిని నిన్ను దెల్యగన్
సదమల మానసంబు నిను। చక్కగ ధ్యానము కోరి సేయ, హే
సదయ జనాళికిచ్చితివి। స్వామి కృతఙ్ఞడ సాపరాధుడన్
పదములు పట్టివేడెదను। పామరుడన్ దయజూడు భాస్కరా॥ 19

చం॥ నిరతము నీదుచింతనము। నీపద సేవయు నీదు మంత్రసం
స్మరణము నీదు యర్చనయు। సజ్జన సంగతి సాధు సేవయున్
పరులకు మేలు చేయగల। భావన శక్తియు, భక్తి భావనల్
గరుణ ననుగ్రహించి, నను। గావుము మ్రొక్కెద నీకు భాస్కరా॥ 20

ఉ॥ నీవలెనాగకన్ తిరుగు। నేవియటంచును చింత సేయ, నే
నీవలె నాగకన్ తిరుగ। నేర్చిన గుండెయు నాయలారమున్
భావము నందు తోచెనివి। పద్మ సఖాయస లీవులేనిచో
నేవియు నుండి లేనటులె। నిత్యుడ మ్రొక్కెద నీకు భాస్కరా॥ 21

ఉ॥ రక్తపు వర్ణ ఛత్రమును। రక్త ధ్వజంబు పతాక యుక్తమౌ
రక్తపు తేరును న్గలిగి। రక్తపు పుష్పము, రక్త మాల్యముల్
రక్తపు చందనంబు, తగు। రక్తపు కాంతితొ దేజరిల్లు, హే
రక్తమయాంబరుండ యను। రక్తితొ, మ్రొక్కెద నీకు భాస్కరా॥ 22

ఉ॥ కాశ్యప సూతివౌట నిను। కాశ్యప గోత్ర జుడందురయ్యా, హే
కాశ్యప మాఘ మాసమున। గల్గితి సప్తమి నాదివార, మో
కాశ్యప తార యశ్వనిగ। గాగను యాదిని వత్సరంబునన్
కాశ్యప నీకు మ్రొక్కెదను। కావగ రావదియేల భాస్కరా॥ 23

శా॥ నీమంత్రంబు బఠించు సత్రజితునిన్। నీ మంత్రమున్ యాత్మలో
నీమంబొప్ప జపించు ధర్మజుని హే! నీరేజ మిత్రా రవే
ప్రేమన్గాంచుచు వారి బ్రోచితివి నన్। ప్రీతిన్దయం జూడవా
బాముల్బాపవ భక్తి మ్రొక్కెదను నీ భక్తుండనో భాస్కరా॥ 24

ఉ॥ ప్రొద్దున లేచి నిన్గనుచు। మ్రొక్కిన వారి సమస్త పాపముల్
ప్రొద్దున లేచి నిన్దలచి। మ్రొక్కిన వారి సమస్త యాపదల్
ప్రొద్దు లేచి నిన్గొలిచి। మ్రొక్కినవారిసమస్త దుఃఖముల్
ప్రొద్దుదొరా సమూలముగ। బాదిని జేతువు వేగ భాస్కరా॥ 25

ఉ॥ ఏల పరాకు స్వామి ననునేలగ జూడవు నేరమేమి, నీ
కేల పరాకు తండ్రి సుతునీగతి బాముల నొందజూతువీ
వేల పరాకు దాసు పయి వేదన బొల్పడ జూడ కోరితే
చాలు పరాకు మ్రొక్కెదను చయ్యనబ్రోవుము నన్ను భాస్కరా॥ 26

ఉ॥ చేసితి బాపకృత్యములు। చేసితి నిందల సజ్జనాళికే
చేసితి బాలబాలికలు। చింతల వంతల విద్యగూర్ప, నా
చేసిన తప్పులన్దలచి। చింతిలు చుంటిని మ్రొక్కుచుంటి,నా
చేసినచేతలన్ సయిచి। చేర్చుము నీదరి నన్ను భాస్కరా॥ 27

ఉ॥ తిప్పలు బెట్ట జూచెదవు। తేలిక గాదయ చింతచేయు, నా
యప్పవు నీ వటంటి గదు। యప్పటి కప్పుడు నెమ్మనంబునన్
దిప్పలు నోర్చియుంటి కదు। దిప్పలు బెట్టిన గొప్ప జూతురే
యప్పని గొల్తురే జనులు। యయ్యననున్ గరుణించు భాస్కరా॥ 28

ఉ॥ తప్పులనొప్పుకొంటి యిక॥ తప్పుల జేయగనంటి నీవు॥ నా
యప్పవుగావు మంటి నిను॥ యార్తితొ వేడుచు నుంటి, నన్నదా
తప్పక దోషముల్ నణచి॥ తండ్రి విధంబున బ్రోవుమంటి, నన్
తిప్పలు బెట్టకంటి, ఖగ॥ దేవర మ్రొక్కుచునంటి భాస్కరా॥ 29

చం॥ ధరణిని తల్లి తండ్రి గురు॥ దాతలు భ్రాతలు బంధు వర్గముల్
అరయ విపత్పరంపరల॥ నార్చెడి వారలె తీర్చు వారలే
యర యుదు రూరకే నిలచి॥ యాతృత ప్రాణము నిల్పజూతురే?
సురనుతనీవు దక్క సుమ॥ సూర్య నమస్కృతులయ్య భాస్కరా॥ 30

శా॥ అర్థం బేమియు లేనివాడ నగుటన్॥ యన్నల్ తముల్ బంధువుల్
అర్థం పర్థము లేక యందరొకటై॥ నన్ను న్గనన్ జూతు, రా
యర్థంబుల్ గలవారు గాన, యటులే॥ యర్థంబు నే జూతు, రా
యర్థం వ్యర్థ మటంచునెంచుదురె॥ నా యర్థంబు లేనట్టినన్
వ్యర్థుంగా తలపోయు గాక నెపుడ॥ య్యా గావునన్ భాస్కరా॥ 31

ఉ॥ ఎందును నీయను గ్రహ॥ నేరికి నైనను యీ ప్రపంచ మం
దెందును జూడ ముఖ్యము సు॥ రేశ్వర యర్థమ ముఖ్యమయ్య, తా
రెం దును నర్థవంతులు శ॥ రీరపు సౌఖ్యము పొందుచుండ్రు, యిం
పొందగ శాంతి సౌఖ్యమును॥ పొందగ జాలరు స్వామి భాస్కరా 32

చం॥ చదువగ లేదు శాస్త్రములు॥ చక్కగ కావ్యములన్ బఠింప, నే
చదువ పురాణ సంహితల॥ ఛందము వేదములే నెరుంగ, హే
చదువులతేడ నీదుదయ॥ చంపక, నుత్పల లాది పద్యముల్
మదిబులకింప వ్రాసి ముద॥ మంది సమర్పణ చేసితయ్యా, నీ
పదము యనుగ్రహించి భవ॥ బంధము బాపుము తండ్రి భాస్కరా॥ 33

ఉ॥ తోడుగ నుండి ద్రౌపదికి। తోయజ బాంధవ దుష్టుడైన, యా
మూఢుని, కీచకాధముని। ముష్కరు, బారి బడంగనీక, కా
పాడినయట్లు నేడునను। బాలుని, యీ కలికాల రాక్షసున్
వాడి కరాళ బారిబడ। వచ్చి కృపన్విడిపించు భాస్కరా॥ 34


ఉ॥ దాసుడ నిన్ స్తుతించితిని। దాసుల బ్రోతువటంచునెంచి, నీ
దాసులు యెవ్వరైన నిది। ధాత్రి నిర్వాయ వినస్ఫుటింప, నా
దాసులకీప్సి తార్థములు। ధాన్య ధనాధిక పుత్ర లాభమున్
వాసిని గూర్చి నేలు మయ। వందనముల్ గొనుమయ్య భాస్కరా॥ 35

ఉ॥ సాధుగుణందు సన్నుతుడు। చక్కగ నీదగునామమంత్రమున్
సాదరతన్ జపించు ఘను। శంకర రావల తండ్రి, సాధు శ్రీ
లాది సమస్త సద్గుణమి। లానుతతుల్య ప్రపూత దుర్గమాం
బాదర శీలి తల్లి కను। వారలజ్యేష్ఠుడ హన్మదాసుడన్
వేద మయాత్మ భక్తుడను। వేమరు మ్రొక్కెద నీకు భాస్కరా॥ 36

కం॥ మంగళము త్రిమూర్త్యాత్మక
మంగళమో బాలసూర్య। మధ్యాహ్నరవే
మంగళము వృద్ధ భానో
మంగళమిదె గొనుము దేవ। మార్తాండ ప్రభో॥

భగవాన్

శ్రీ సత్యసాయి శతకము



రచయిత

కామరాజుగడ్డ హనుమంతరాయశర్మ

భగవాన్ శ్రీ సత్యసాయి శతకము

కె. హనుమంతరాయ శర్మ - రచన

తేటగీతులు ॥ ఉపజాతి॥
ది. 15-1-1988వ సం॥

1. శ్రీశ, సాయీశ, పుట్టప - ర్తీశ స్వామి
సత్య, శాంతి, దయా, ప్రేమ - శమద, మాది
సద్గుణంబుల గని విఓసౌమ్య రూప
సాయి రాంభగవాన్ నిను సంస్మరింతు ॥ సా ॥

2. ధర్మరూప, మనోభాగ - ధర్మతేజ,
సత్యరూప, మనోవేగ, నిత్యరూప
శాంతిరూప, మహామోహ, భ్రాంతి రహిత ॥ సా ॥

3. సత్యమే, నా ప్రచారము, శాంతినాదు,
భవమౌ, నా దుప్రేమయె,పరలురూప,
మౌను, ధర్మమె, యాచార, - మనవె సభల। ॥ సా ॥

4. ఈశ్వరాంబా, సతీగర్భ, మెంచి పుడమి
నుదయ, మొందిన, భువనసూ, ర్యుడవు నీవు
జన్మ, సాఫల్యతను, నీడు - జనని గాంచె। ॥ సా ॥

5. పుట్టపర్తిని, చూడగ, పుడమియందు
తిరుమల, యనంగ, తోచెను - తిరుమలేశు
డనగ, తోచెను, సాయినీ, - వనగ, నహహా। ॥ సా ॥

6. పుట్ట, పర్తీశు, మది నిల్పి - పూజసేతు
పర్తి సాయీశు, యెదనిల్పి, - ప్రణతి చేత
సత్యసాయీశ, నిన్నునే, వినుతింతు ॥ సా ॥

7. పుట్టపర్తిలో, యెటుచూడ, పుణ్యపురుష
సాయిరాం, సాయిరాం, సత్యసాయిరామ
సాయిరాం, యని, వినబడు, శ్రావ్యముగను। ॥ సా ॥

8. పర్తినెక్కడ, చూచిన - పరగు, శాంతి,
పర్తి,నెచ్చట, గాంచిన - పరగు ప్రేమ,
పర్తినేయడ, గనినను - పరగునోర్పు ॥ సా ॥

9. శాంతి సాధన, శాల ప్ర-శాంతి, నిలయ
మందు, గాలూన, గాంచునే - మందుడైన
పరమగతి, గాన, పూజ్యులన్ పలుకనేల। ॥ సా ॥

10. శాంతి గాంచగ, గోరిన - సకలజనులు
శాంతికిని, కేంద్ర మనొప్పు శాంతినిలయ,
మనకు, జనవలె తప్పక - బుద్ధికలిగి,
శాంతి వేరెచ్చటను లేదు - శ్రమ యెవెదుక। ॥ సా ॥

11. శాంతి నిలయ మహాసభా - స్థానమందు
యిసుకచల్లిన, రాలుట - కెడములేక
చాల, నిశ్శబ్ధముగ ప్రజల్ - స్వామినిన్నె
చూడ కూర్చుండె, దరుభక్తి - చోద్యముగను ॥ సా ॥

12. సాయి నిలయంబునకు నేగు, జనులదెట్టి
చోటులందైన, వసియంప, చోరభయము
కలుగ దదియంత, సాయినీ - కరుణగాదె। ॥ సా ॥

13. సాయి సభలకు, నేతెంచు - సకలజనులు
భక్తి నిండారు, హృదయాల - రక్తిగలిగి
కుదురుగా భక్తి కూర్చుంద్రు - కోర్కెలూర। ॥ సా ॥

14. లక్షలాది ప్రజలవచ్చి లక్షణముగ
సాయి, నిన్‌చూచి పోదురు, శాంతితోడ,
గాని రక్షకభటులను, గాన మచట,
చిత్ర మౌగాదె, సాయినీ, క్షేత్ర మహిమ ॥ సా ॥

15. నిలయమం, దెన్నిదినములు - నిలచియున్న
నిలువగా గోరు నింకను - పలుదినములు
మనసు, మాత్రము, తృప్తిని - మహినిగనదు। ॥ సా ॥

16. మనసునీయందు నిలపెడి - మానవులను
సారమేలేని, సంసార సాగరమున
మునుగనీయక దరిజేర్చి - ముక్తినొసగు
నావికుడ వీవు గావొకో నట వరేణ్య ॥ సా ॥

17. నిన్ను నమ్మిన జనులను - మున్నెవారి
జీవితరథాల నడపుచు - జీవగఱ్ఱ
యైసనాతన, సారథి - యగుచుబరుగు। ॥ సా ॥

18. నరుని రథమును, నడుపవే - నాడుసాయిః
గాన, పార్థ సారథివని - గణ్యులనిరి
నేడు, జన జీవిత రథాల - నెనరుగలిగి,
నడవునిను, భక్తసారథి, - ననగ, నొప్పు। ॥ సా ॥

19. రాముడన, కృష్ణుడన, నీవె - రవియ, శశియు,
సోమశేఖరుల ననీవె, చూడచూడ
శేష శైలేశుడీవెగా శేష శయన। ॥ సా ॥

20. తిరుపతికి వలె పర్తికి - తీర్థమువలె
నహర, హంబును, వచ్చెద, రఖిలజనులు
పర్తి వైశిష్ట్య, మేమన - పరమ, పురుష
డైన సాయియె, మనకుతో, డైవచించు। ॥ సా ॥

21. పోవతలచిన పర్తికే పోవగవలె
చూడతలచిన, సాయినే చూడగవలె
పలుకదలచిన సాయినే- పలుకగవలె
వినగదలచిన సాయి నిన్ వినగవలయు ॥ సా ॥

22. సాయి నీరూపు మధురము - సాయినీదు
మాట, మధురము, మధురమౌ - పాటగూడ
బోధ, మధురాతి, మధురము, వేదవేద్య
జన్మ మరయగ, మధురమౌ, సత్యసాయి। ॥ సా ॥

23. మధుర, మధరము చూద్కులు, మధురములగు
మోము మధురము మధురమౌ ముంగురులను
మధుర, నడతలు, నగవులు - మధురమౌను ॥ సా ॥

24. పలుకు, మధురము, మధురమౌ, పలువరుసయు
తనువు మధురము మధురమౌ, తత్వబోధ
మధుర చరితము సకలము - మధురమౌర। ॥ సా ॥

25. కన్ను మూసిన, నీరూపె - గానబడును
కన్ను తెరచిన, నీరూపె - గాంచబడును
మిన్ను చూచిన, నీరూపె, మెరసెకనుల। ॥ సా ॥

26. సర్వసముడవునీవెగా - సత్యసాయి
సర్వసాక్షివి నీవెగా - సత్యసాయి
సర్వమునకీవె మూలమౌ - సత్యసాయి। ॥ సా ॥

27. జనుల దురితము మాన్పగ - జన్మగొనవే
ఖలుల చరితము మార్చగ - కర్మగొనవే
బాధలుడుపగ ప్రజలకు - బోధగొనవె। ॥ సా ॥

28. నిత్య సత్యస్వరూపహే - నిగమ వేద్య
నిత్య ధర్మ స్వరూపహే - నిగమ వంద్య
నిత్య శాంతి స్వరూపహే - నిగమరక్ష
నిత్య ప్రేమ స్వరూపహే - సత్యసాయి। ॥ సా ॥

29. అన్నిమతములకీవెదై వంబుచూడ
నన్నిభాషలు నినుదెల్పు నవియెగనగ
నన్నిరూపాలు నీవెగా నమరవంద్య ॥ సా ॥

30. నిగమములసారమంతయు రంగరించి
నరటి పండొల్చిచేపెట్టు - కరణియెంతొ
మధుర మౌఖోధచే ప్రజన్ - మలచుసత్య ॥ సా ॥

31. ధర్మ సంస్థాపనమునకై - తరలివచ్చు
శేషశాయివి నీవెగా చింతసేయ
పర్తిసాయిగ వెలసిన పరమపుష ॥ సా ॥

32. ధర్మ సంస్థాపనముచేయ - ధరణియందు
సంభవించవెపుటపర్తి సాయివగుచు
శంఖుచక్రగదాఖడ్గ - చాపములను
వదలి కాషాయమును దాల్చి - వచ్చితౌర। ॥ సా ॥

33. సత్యమనధర్మ మనప్రేమ శాంతి యనెడు
వాహినులవెలయించిన - వరదుడీవె
వాహినుల సారమేనీవు వారిజాక్ష ॥ సా ॥

34. నడుచునపుడును కూర్చుండునపుడునైన
భోజనము చేయునపుడును - ముదముతోడ
యెట్టి పనిచేయుచున్నను - నేమరకను
సాయినిష్ఠల చెడివారి - జన్మజన్మ। ॥ సా ॥

35. పుట్టపర్తియె వైకుంఠ - పురముతలచ
పర్తి సాయివి నీవెగా - వరదవిష్ణు
భోగభాగ్యాలెనీ లక్ష్మి పుడమియందు। ॥ సా ॥

36. నీదుచరితామృతముగ్రోల - లేదుభయము
నీదు బోధామృతముగ్రోల - లేదుబాధ
నీదునా మామృతముగ్రోల - లేదుభవము। ॥ సా ॥

37. అస్త్రశస్త్రాల దుర్మార్గ - మడచనాడు
నవతరించిన పరమాత్మ - యవతరించె
నేడు సాయి గయస్త్రముల్ వీడియహహ
బోధచేతనె దురితముల్ - బూదియౌను। ॥ సా ॥

38. బూదిచేతనె పాపముల్ - బూదియౌను
బూదిచేతనె దుఃఖముల్ పొలసిపోవు
బూదిచేతనె వ్యాధులు - పోవునెటకొ। ॥ సా ॥

39. సాయి రాంభగ వాన్నిను - సంస్మరించు
మానవులు యెవ్వరైనను - మాయదాటి
నీదునిలయము చేరుచు - నిలిచిపోరె। ॥ సా ॥

40. సాయిరాం సత్యసాయిరాం - సాయిరామ
సాయిరామని పిలచితిన్ - సత్యసాయి
త్వరగరావేలనోయని - పలుకవేల?
పలుకుబంగారమాయెనా - పరమపురుష ॥ సా ॥

41. పలుకుబంగారమైననా - పలుకు వినగ
దేలకలనైన పలుకరా - వేలకరుణ
లేదనా యెడనాతోడ - వాదమేల
పంతముల్మాని భక్తునా - వంత మాన్పు। ॥ సా ॥

42. కలలోనైనను కనపడి - కలుషమడచి
కలుషహారివియనునుడి - నిలుపుకొనుము
కలుగదాజాలినామీద - కలుషహరణ। ॥ సా ॥

43. కలుగదాప్రే మనామీద - కన్నతండ్రి
నీదు ప్రేమను గోరుచు - నాదుమదిని
నీదు పాదారవిందముల్ - నిల్పుకొనసె। ॥ సా ॥

44. భక్తితో నిన్ను తలచితిన్ - ముక్తికోరి
ముక్తినీయగరావేల - భక్తవరద
భుక్తి ముక్తులనీయగా శక్తికరువ!
విస్మరించితి వోనన్ను - వేదవేద్య ॥ సా ॥

45. నాకు శాంతి ప్రసాదించి - నాదుకొనుచు
భుక్తిముక్తులనీయుమో - భువనవంద్య
చిక్కులన్ పెట్టబోకునన్ - చిత్స్వరూప। ॥ సా ॥

46. పాహియని పాహి, పాహిమాం - పాహియనుచు
పాహిమాం, యనినీపాల - బడితిసాయి
పరుగు పరుగున వచ్చినా - బాధలుడుపు। ॥ సా ॥

47. దిక్కులేరెవ్వరును నాకు - దిక్కునీవె
యనుచు మదినమ్మియుంటిన న్నాదరించు
దిక్కునీ వయిబ్రోవుమో దీనబంధో। ॥ సా ॥

48. భక్తియననే మొయెరుగనో - భక్తవరద
ప్రేమయననే మొతెలియదోవేదవేద్య
ధర్మ మననేమొ సుంతైన - ధరణినెరుగ
చేతులెత్తుచు మ్రొక్కెద - చెంతచేర్చు। ॥ సా ॥

49. సాయి రాముడవన నీవె - సాయికృష్ణు
దవ్వనీవౌదు సాయి బాలాజి నీవె
సాయి శంకరుడనీవె - స్వామి సత్య || సా ||

50. శరణు శరణని శరణని - శరణటంచు
శరణు వేడిన నీయెద - కరుగలేదొ
నాదు మొర వినరాదోహే - నళిననయన
నటనమానుచున బ్రోవవు - నాగశయన। || సా ||

51. భవజలధి నీద జాలనో - వారిజాక్ష
నరువదియు మూడు వత్సరాల్ - జరిగిపోయె
శక్తియుడిగెను యికనీద - జాలస్వామి
యుదధితీరముచేర్చుమో - యుర్వినాథ। || సా ||

52. మోడ్చి చేతులుకన్నులు - మూసినీకు
శిరము వంచితి భక్తితో - శేషశయన
యాత్మ విద్య ప్రసాదింపు - మయ్యసాయి। || సా ||

53. ఆదిమధ్యాంత రహితహే - యమలరూప
నామరూపాధిరహితహే - వామనహరి
వీవెయౌగాదెనీలీల - తెరుగవశమె। || సా ||

54. తల్లియును తండ్రియును భ్రాత - త్రాత గురుడు
సుఖుడు వైద్యుడవన నీవె - సర్వమీవె
యనుచు మదినమ్మియుంటిన - న్నాదరించు। || సా ||

55. పంచభూతాల నదుపులో - నుంచువాడ
కామక్రోధాది శత్రుల - న్మాల్పువాడ
సూర్య చంద్రుల నడకలు చూచువాడ। || సా ||

56. తారలా కసమునుండి - జారకుండ
నుంచగవాడ సింధువుల్ - ముంచకుండ
వసు మతిన్ బ్రోచు వాడవో - పద్మనాభ। ॥ సా ॥

57. బోధచేతనెదుష్టుల - నృడమియందు
శిష్టులుగ మార్చగలవాడ సృష్టిచేసి
యిష్టజనులకు వస్తువు - లిచ్చువాడ। ॥ సా ॥

58. భక్తమానస హంసహే - భవవిదారి
మౌని హృదయాబ్జ, భాస్కర - మదనజనక
సజ్జ నాహ్లాదక గాత్ర - సాధుపోష
పతిత పావన నామనా - పాపమణచు। ॥ సా ॥

59. భక్తజన మానసాహ్లాద - భవవినాశ
సాధు జనపోష శ్రీసాయి - సాధువేష
యాశ్రితామర భూజహే - యమర వంద్య ॥ సా ॥

60. యోగిమాన సనిలయాయ - త్యాగరాయ
గానలోలాయ సక్తాయ - గాయకాయ
నిత్యముక్తాయ వక్తాయ - నీతిదాయ। ॥ సా ॥

61. భవభయహరాయ భక్తార్తి - భంజకాయ
కనకచేలాయ కమనీయ - కాంతి దాయ
శాంతి నిలయాయ ప్రేమైక - సాగరాయ। ॥ సా ॥

62. పర్తివాసాయ నిజభక్త - పాలకాయ
స్వర్ణవర్ణాయ దివిజేస్త్ర - వందితాయ
సాయి రామాయ ధర్మసం - స్థాపకాయ
పర్తిపరమేశ్వరాయతు - భ్యన్నమోస్తు। ॥ సా ॥

63. పద్మపత్ర విశాలాక్ష - వందనంబు
మంద మందస్మితానన - వందనంబు
పర్తి నిలయ మహాప్రభో - వందనంబు॥ ॥ సా ॥

64. పర్తితాఖిల రూపుడా - వందనంబు
భక్త వత్సలనీకిదే - వందనంబు
పరమయోగిరాట్ గొనుమిదే - వందనంబు ॥ సా ॥

65. ఆత్మవిద్యావి శారద - యాదితేయ
వందిత పదారవిందము - కుందసాయి
సుస్మితానన వరనామ - సుందరాంగ॥ ॥ సా ॥

66. పతితపావన నామహే - పర్తిసాయి
నీదు నామ మెపతితులన్ - నేర్పుమీర
చేర్చు భవసాగరపునావ - చేవగలుగు॥ ॥ సా ॥

67. స్త్రీల యొక్క ధర్మములను - శీలమాది
పాతివ్రత్య ధర్మంబుల - పరమకృపను
తెలియచెప్పిన ఘునడవౌ - ధీర వర్య॥ ॥ సా ॥

68. పురుషధర్మంబులను లను గూడ - పూర్తిగాను
తెలియపరచినవాడవు - తేటతెల్ల
ముగను దయతోడ మనుజుల॥ న్మరియచేయ॥ ॥ సా ॥

69. బ్రాహ్మణ క్షత్ర్య వైశ్య శూద్రాదివర్ణ
ములయు ధర్మంబుల యదార్థ - ములువచించి
తహహమనుజుల సుకృతంబు - తలపవశమె । ॥ సా ॥

70. బ్రహ్మచారుల ధర్మముల్ - వటువుగురిని
యేవిధంబుగ సేవించి - భావికాల
మందు సఫలత నొందగ - నొనొయట్టి
విధి విధానంబుతెల్పిన - వేదవేద్య ॥ సా ॥

71. కన్యకా ధర్మములనెల్ల - కరుణతోడ
తెలియ బట్కుచు కన్యలు - తెలియదగిన
విద్య నాత్మవిద్యయె కాని - వేరువిద్య
విద్య కాదని తెలుపవె - వివిధ గతుల । ॥ సా ॥

72. ముఖ్యమనదగు నవతార - ములుపదియని
శాస్త్రములు చెప్పుచుండెనో - సాయినీతొ
పదునొకండగు నరయగా వరదసాయి। ॥ సా ॥

73. మానవుల్ తెలియగా గోరు - మహితధర్మ
ములను యాపద ధర్మము - ల్ముఖ్యములగు
సూక్ష్మధర్మంబులను గూడ - చూద్కులకును
గాన బడునట్లు బోధించు ఘనుడవీవె । ॥ సా ॥

74. క్షత్రియకులోద్భవుండవై - జననమంది
క్షాత్ర విద్యలు నేర్వక - గహనమైన
బ్రహ్మవిద్యలు నేర్చిన - వరదసాయి । ॥ సా ॥

75. మానవాతీతశక్తితో - మహివెలసిన
నఘటఘటనాసమర్థుడ - వౌటనిజము
లీల మానుషవిగ్రహో - కాలకాల
నాదుతను బాధలుడుపుమో - నాదుతండ్రి। ॥ సా ॥

76. నీరుపెట్రోలుగా మార్చు తీరువినిన
రాయినిన్ శిర్డి సాయిగా - సాయిరామ
మార్చునీ నేర్పు విననాకు - మమిత మహిమ
కల్గు హరినీవె యనితోచె - కన్నతండ్రి। ॥ సా ॥

77. దూరమెంతైన నిన్దల్చు వారి మొరల
వీనులన్వినగలుగుచు - మానసికము
గాగనటకేగి వారల - న్గాంచిబ్రోచు । ॥ సా ॥

78. చేయి యెత్తిన వెంటనె - చేతికందు
తలచుయేవస్తు వైనను - దైవికముగ
విష్ణుచేరదె చక్రము - వేగనాడు । ॥ సా ॥

79. ఖాళిపాత్ర లొచెయి జొన్పి - కలయత్రిప్ప
కుప్పకుప్పలుగాబడు - ఘుమఘుమలతొ
పరిమళించెడి తెల్లని - భసితభూతి
నచ్చెరువు గొల్పునీలీల - సచ్చరిత్ర ॥ సా ॥

80. నీవుచిన్నతనంబున - నేర్పు మీర
చదువుబడియందు పంతులు - చపలుడౌట
బల్లపై నిల్పె నిన్నుతా - బడిముగిసిన
లేవబోయిన కుర్చియు - లేపజొచ్చె । ॥ సా ॥

81. ఇసుకలోచేయి పెట్టుచు - యిసుక దీసి
తినుడనుచు చేతబెట్టిన - తీయనైన
పంచదారగ మారెనో - పర్తిసాయి । ॥ సా ॥

82. శిరిడిసాయిని నేనని - చెప్పితీవు
చిన్నతనమందు పెద్దలు - నిన్నుయడుగ
యెట్లునమ్మెద మనవారి - నిటుగనుడని
మల్లెపూలను చల్లితా - మహిమయేమొ
షిరిడిసాయిని యక్షరాల్గు రుతుచూపు । ॥ సా ॥

83. నిన్నుచూడగ రాదంచు -నియమమూను
మొండి వారికె దర్శన - మొసగుదీవు
చూడగోరిన వారిని - చూడవీవు
నచ్చెరువు గొల్పు నీలీల - సచ్చరిత్ర । ॥ సా ॥

84. దర్శనములేని కొందరు దండనుండ
రెండు మారులు దర్శించి - యుండువారు
కొందరట నుండిరనివింటి - కోపపడక
కారణము తెల్పకోరెద - కన్నతండ్రి । ॥ సా ॥

85. దర్శనములేని వారల - తప్పదేమొ
దర్శనంబందు వారల - దానమేమొ
నీకె తెలియునుబోవారి నీమనిష్ట। ॥ సా ॥

86. రామకృష్ణుల కాలానర, మృజగతి
నుంటినో లేదో తెలియదు। యుంటినిపుడు
నీదుయవతారకాలాన - నీదు కృపకు
పాత్రునిగ చేసి బ్రోవుమో - పర్తివాస। ॥ సా ॥

87. ద్వారకామాయినేనని - బాల్యమును
షిరిడి గుర్తుల కొన్నిటిన్ - చెప్పితీవు
షిరిడిపేరైన వినలేదు - చెంతవారు। ॥ సా ॥

88. పిన్నతనమున నీతోటి - పిల్లలకును
ఖాళి సంచిలో చెయిపెట్టి - కమ్మనైన
పప్పుబెల్లాలు దీయుచు - పంచిపెట్టు। ॥ సా ॥

89. మర్త్యులెవరైన బాధల - స్మహిమ వలన
బోవగాచేసి సుఖముల న్పొందియున్న
గాని యేనాటికైనను - వానివారు
ననుభవింపకతప్పదు - యనిపలుకవె। ॥ సా ॥

90. ముందు ముందు మైసూరున - ముదముతోడ
ప్రేమసాయిగపుట్టెద - ప్రేమతోడ
ప్రజల మురిపింతు కరిగింతు - పాపములను
యనుచు పలుకవె సభలలో సమలతేజ। ॥ సా ॥

91. ఎన్ని మందులకైనను యెదురుతిరగు
వ్యాధును కూడ నీ భక్తు - లైనచాలు
మానసికముగనటకేగి - మహిమవలన
వలయుచో శస్త్రవైద్యము - బాగజరిపి
బాధతోవ్యాధులను కూడా - బాపిబ్రోచు। ॥ సా ॥

92. నిత్యరూప సదానంద - చిత్రప్రకాశ
నిర్వికారనిరామయ - నిర్వికల్ప
సత్య సంకల్ప సంపూర్ణ - నిత్య సత్య
శుద్ధ బ్రహ్మ స్వరూపహే - సూర్యకోటి
తేజచిద చిత్ర్ప కాశహే - దేవసత్య । ॥ సా ॥

93. అఖిలవిశ్వస్వరూపతు - భ్యంనమోస్తు
వందితామర బృందతు - భ్యంనమోస్తు
యాది మధ్యాంత రహితతు - భ్యంనమోస్తు । ॥ సా ॥

94. అవ్యయానంద రూపతు - భ్యంనమోస్తు
పతిత పావన నామతు - భ్యంనమోస్తు
యాశ్రితార్తి వినాశతు - భ్యంనమోస్తు
పర్తిపానవ రూపతు - భ్యంనమోస్తు । ॥ సా ॥

95. స్వర్ణ వర్ణ స్వరూపతు - భ్యంనమోస్తు
హరి హర బ్రహ్మ రూపతు - భ్యంనమోస్తు
వసుమతీ భారనాశతు - భ్యంనమోస్తు । ॥ సా ॥

96. అన్నిమతముల సారము - నరయనొకటె
యన్నికులముల పయనము - నరయనటకె
నన్ని వర్ణాల బోధలు - నిన్నెరుగుటె । ॥ సా ॥

97. రాముడే సాయి, సాయియే రాముడగును
కృష్ణుడే సాయి, సాయియే కృష్ణుడరయ
శంకరుడే సాయి, సాయియే - శంకరుండు
శక్తియే సాయి, సాయియే శక్తి నిజము ॥ సా ॥

98. సాయియే బ్రహ్మ విష్ణులు - సాయె శివుడు
సాయియే సూర్యచంద్రులు - సాయెసురులు
సాయియే పంచభూతాలు - సాయెదిశలు
సర్వభూతాంతరాత్ముగా సాయితలతు । ॥ సా ॥

99. సర్వజగదంతరాత్మ శ్రీ - సత్యసాయి
సర్వదేవాది దేవుడే - సత్యసాయి
సర్వమాతల మాతశ్రీ - సత్యసాయి
నిత్య సత్య స్వరూపుగా - నిన్నుతలతు। ॥ సా ॥

100. వందనము తల్లిగైకొను - వందనంబు
వందనము తండ్రి గైకొను - వందనంబు
వందనము జగద్గురునకు - వందనంబు
వందనము శిర్డిసాయికి - వందనంబు । ॥ సా ॥

101. అసతునుండియు సత్తుకు - యట్లెనన్ను
తమసు నుండియు జ్యోతికితరలచేసి
మృత్యుదేవత నుండి నన్ కృపనుబ్రోచి
నమృత త్వమునందించ - వయ్యసాయి । ॥ సా ॥

102. నినున పూజించువారలు - యెన్నసురలు
నిన్ను ధ్యానించువారలు - యెన్నఋషులు
నిన్ను జపియించువారలు - యెన్నసరులు
నిన్ను తలచనివారెటో - నిలయసురులు । ॥ సా ॥

103. శరణు పర్తిపురీశ్వర - శరణు వరణు
శరణు సత్యసాయీశ్వర -శరణు శరణు
శరణు పరమాత్మ సాయిశ - శరణు శరణు
శరణు శిర్డిసాయీశ్వర - శరణు శరణు । ॥ సా ॥

104. శరణు శ్రీ సత్యసాయీశ శరణు శరణు
శరణుపుట పర్తిసాయీశ శరణు శరణు
శరణు యీశ్వరాంబత నూజ శరణు శరణు
శరణు నీ పాద దాసుడ - శరణు శరణు । ॥ సా ॥

105. మంచి పనులను చేయుచు – మంచి మాట
లాడుచును మంచి హృదయము – నల్లియెపుడు
మంచి కోరికలేగల్గి – మహిపరలగ
వరము లీయగ ప్రార్థింతు – పర్తిసాయి । ॥ సా ॥

106. నిన్నె గన నిన్నె పాడగ – నిన్నె వినగ
నిన్నె ధ్యానింప పూజింప – నిన్నె తలచ
మనసు నీయందు నిలుపగ – మహితవరము
లిచ్చికా పాదప్రార్థింతు – నెపుడు సాయి । ॥ సా ॥

107. కామ రాజ్జద్దవం శాబ్ధి సోముడైన
శంకరుండగు నాతండ్రి – జనని దుర్గ
వారికగ్రసుతుండనో – వరదసాయి
యంద్రుహనుమంతరాయశ – ర్మని సుజనులు । ॥ సా ॥

108. నీవె పల్కింప పద్యాలు – నిన్ను గూర్చి
పల్కితిని తేటగీతిలో – పర్తిసాయి
భక్తితో నిన్ను నుతియించి – భవముబాయ
నీదుపాదాలచేర్చితి – నీవె దిక్కు । ॥ సా ॥

మంగళము పర్తిసాయికి – మంగళంబు
మంగళము సత్యసాయికి – మంగళంబు
మంగళము శిర్డిసాయికి – మంగళంబు
మంగళము సాయి పరమాత్మ – మంగళంబు । ॥ సా ॥

– భగవాన్ శ్రీ సత్యసాయి శతకం సంపూర్ణం –

శ్రీ నారశింహ శతకము



రచయిత

కామరాజుగడ్డ హనుమంతరాయశర్మ



శ్రీరామరక్ష - రచన ది. 11-5-1986 సం॥

శ్రీ నరశింహ శతకము

(ఆటవెలదులు)

1. శ్రీరమేశ, యీశ - శ్రితజన, పరిపాల,
కామజనక, కాల - కాల, మిత్ర
దనుజ గర్వభంగ - దయచూడ, వేడెద
చెంత, చేర్చి బ్రోవు - శ్రీనృశింహ ॥

2. శ్రీ నృసింహ వరద - శ్రీ లక్ష్మి నాయకా
శ్రితజనార్తి హరణ - శ్రీనివాస
శ్రీహరే, మురారి - శ్రితజన మందార
చెంత చేర్చిబ్రోవు - శ్రీనృసింహ ॥

3. శ్రీర మామనోహ - రారఘు వరకేశ
వాముకుంద శ్రీహ - రీమురారి
దాస కల్ప భూజ - దాసోహ మంటినన్ ॥ చెం ॥

4. కంద కావరమున - కడుక్రొవ్విజగమున
కేనెదేవుడనుచు - నెంచి ప్రజల
కాఙ్ఞయొసగు కశివు - నంత మొందించవే ॥ చెం ॥

5. దేవతలను ముప్ప - తిప్పలు పెట్టుచు
మూడు చెర్వు నీరు - పూర్తి గాను
త్రాగచేయువాని తనయుని బ్రోవవే ॥ చెం ॥

6. విబుధవరులచేత - దేడ్క పనుల్గొని
వారి భాదపెట్టు - వైరిసుతుని
నలమటలను బాపి - నక్కున చేర్చవే ॥ చెం ॥

7. తండ్రి బాధపెట్ట - తనయుడు ప్రహ్లాదు
డోమురారి! విష్ణో! - యోరమేశ
కమల నాథయనిన - కాపాడ వేనాడు ॥ చెం ॥

8. తండ్రి తప్పిదములు - తల్పక ప్రహ్లాదు
డోనృశింహ తండ్రి - నోముడనిన
భక్తు ప్రార్ధనమున - ముక్తి నందించవే ॥ చెం ॥

9. విశ్వమంత వెదకి - వేసారి పోతిరా
నెక్కడుండు విష్ణు - డేమిచేయు
చెప్పుమనెడి కశిపు - చేరి వధించవే ॥ చెం ॥

10. భక్తవర్యుడైన - ప్రహ్లాదుబ్రోవగా
చిత్తమందు తలచి - శీఘ్రముగను
యుక్కుకంబమునను - నుదయించవే నాడు ॥ చెం ॥

11. హేమ కశిపుబట్టి - హృదయంబు చీలిచి
వేడి రక్తమెల్ల - వేగగ్రోలి
ప్రేగులెల్ల మెడను - వేసి కొంటివిగాదె ॥ చెం ॥

12. చెంచువాడ వగుచు చెంచులక్ష్మిని గూడి
చెట్ల చేమలందు - చేరియాడి
ఆమె వేయు ప్రశ్న - లన్నియు చెప్పవే ॥ చెం ॥

13. ఆది శంకరుండు - హస్తముల్కాలగా
దేహినార సింహ - దేహికరము
లను చువేడ కరము - లబ్లేయి సంగవే ॥ చెం ॥

14. మానవుండు పుట్టి - మరణించునందాక
రామకేశవాము - రారివిష్ణొ
ముక్తిదాతయన్న - ముక్తి లభించదే ॥ చెం ॥

15. మానవుండుపుట్టి - మహినుండు నందాక
శ్రీహరీ పురారి - శ్రీరమేశ
శ్రీవుమే శయనిన - శ్రీలుచేకూరవే ॥ చెం ॥

16. నరుడు జనన మొంది - నశించు నందాక
కృష్ణక మలనాభ - కేశవహరి
శంకరాయటన్న - శక్తి నందీయవే ॥ చెం ॥

17. జనులు యిలలోబుట్టి - చరియించునందాక
రామ రామ రామ - రామయనచు
రాత్రి పవలు దలచ - రాగంబు దూరమౌ ॥ చెం ॥

18. కలిలో పుట్టి జనులు - కాటికేగెడిదాక
కాలకంఠ శంభో - కాలకాల
హరి హరీయటన్న - నాదకొందువుగాదె ॥ చెం ॥

19. హర హరాయటంచు - హరి హరీయన్నను
శివభవాయటంచు - శ్రీ పతనుచ
ప్రజలు దలచినంత - రక్షించవే వారి ॥ చెం ॥

20. హరుడవైన నీవె - హరివైన నీవెగా
పురహరుండ వీవె - మురహరీవె
యన్నునెంత మదిని - నపరాధములబాపి ॥ చెం ॥

21. పుట్టు జీవితుదకు - గిట్టుట తథ్యమ
టంచు తెలిసికూడ - నహరహంబు
కాని పనులెచేయు - గాని నిన్దల్వరు ॥ చెం ॥

22. పన్నగారివాహ - పంకజలోచన
పరమపురుష శ్రీశ - పాపహరణ
పన్న గేంద్రశయన - పాహిముకుందనన్ ॥ చెం ॥

23. హరి హరీయటన్న - హరియించు పాపముల్
యెంత పాపియైన - వింతగాదు
కనక నగ్ని ముట్ట - కాల్చుకుందునెతన్ను ॥ చెం ॥

24. ఎన్న రామనామ - మెన్నటికైనను
తారకంబు ప్రజకు - తలచిచూడ
గానరామభక్తి - కరుణించు జనతకు ॥ చెం ॥

25. పుట్టి గిట్టి మరల - బుట్టుచు గిట్టుచు
పుట్టి పుట్టి పుట్టి - గిట్టు గిట్టు
టింతె గాని పుట్టు - టెందుకోయెరుగరు ॥ చెం ॥

26. తినిన దాని తినుచు - కనిన దానినెగని
వినిన దాని వినుచు - విడువ కుంద్రు
తినుట కనుట వినుట - తెలయరు పామరుల్ ॥ చెం ॥

27. ఉపవసించుటనిన - వుప్మాలు కాఫీలు
యిడ్లీ యరటిపళ్ళు - లడ్లు తినుట
కాదు, మనసునాత్మ - కదల కనిల్పుట ॥ చెం ॥

28. జాగరంబులనిన - చక్కగా సినిమాలు
కనుచు చీట్లతోడ - గడపుటగున?
కాదు నిద్రమాని - నీదు నామము చేయ ॥ చెం ॥

29. భక్తి కల్గి ప్రజలు- శక్తిలోపల పత్ర
మైన పుష్పమైన - గాని తుదకు
ఫలముతోయమైన - వరద నీకర్పింతు ॥ చెం ॥

30. దుష్ట శిక్షణంబు - శిష్ట పాలనమును
ధర్మ రక్షణంబు - ధరణి నిలుప
నవతరింతుననవె - నల ప్రతి యుగమున ॥ చెం ॥

31. ఎపుడు ధర్మమునకు - యేర్పడునోముప్పు
నపుడ ధర్మ వృద్ధి - నలము కొనుసు
నపుడు నన్ను నేనె - నటసృజింపగ జేతు ॥ చెం ॥

32. సర్వ కార్యములను- సత్వర మెడబాసి
శరణు బొందునన్నె - మరణభయము
పాపమెల్లబాపి - పాలింతునంటివే ॥ చెం ॥

33. సర్వభూత హృదయ - సంస్థితుండగునేను
నరులుయంత్ర మెక్కి - తిరుగునట్లు
త్రిప్పుచుందున నవె - రేపల్లీవుల ॥ చెం ॥

34 నీదు నామ జపము - నిత్యము తప్పక
చేయుచున్న నరుల - చేరవెరచు
తరణి సుతుని భటులు - పరువిడిపోతురు ॥ చెం ॥

35. నీదు నామ మధుర - నీరధిలోమున్గి
యున్నవారెయన్ని - యున్నవారు
వారిజన్మె జన్మ - వారెపో పూజ్యులు ॥ చెం ॥

36. నీదు నామ మనెడి - నీరధిలోమున్గ
కున్న వారికెన్ని - యున్ననేమి
వార పూజ్యులెపుడు - వారిజన్మము వృథా ॥ చెం ॥

37. నామ జపము మధ్య - నవ్వుట కబురులు
చెప్పుకొనుట గోడు - చెప్పు కొనుట
కాళ్లు చాచు కొనుట - కడున పచారముల్ ॥ చెం ॥

38. మరియు భజన మధ్య - మర్యాద విడనాడి
పనులు గలవటంచు - బయటికేగి
వచ్చి మరలపోవ - పరమాపచారముల్ ॥ చెం ॥

39. టయము నిర్ణయించి టయములోపల వచ్చి
భజన చేయవలయు - భక్తితోడ
భక్తిటయము లేని - భజనలు వ్యర్థముల్ ॥ చెం ॥

40. భక్తి కల్గి చేయు - భజనలు సఫల మౌ
భక్తిలేని భజన - బంధకరము
భక్తి ముక్తి నిచ్చు - బంధము ల్దొలగించు ॥ చెం ॥

41. భక్తి శక్తి నిచ్చు - భయమును పోగొట్టు
భక్తి కీర్తి నిచ్చు - పరువు నిలుపు
భక్తి యర్థమిచ్చు - భుక్తియునిచ్చును ॥ చెం ॥

42. కాలహరణమేల - కమల నాథునుతింప
కాల హరణమేల - కమల తలప
కాలహరణమేల - గౌరీశు, చింతింప ॥ చెం ॥

43. నారికేళ ఫలము - పూరిళ్ళ వారైన
పేదలైన చేర్చ - ప్రీతి గనును
దైవమెపుడు గాన - దైవ ఫలంబది ॥ చెం ॥

44. దేవ పూజలందు - దేవి పూజల యందు
దైవ ఫలమె తృప్తి - దైవములకు
యట్టి ఫలము నీరు - కొట్టి గ్రోల, నఘంబు ॥ చెం ॥

45. నారికేళజలము - కోరుదుర్దే వతల్
తజ్జలాభిషేక - తత్పరులయి
యట్టి ఫలజలంబు - కట్టి గ్రోల, న ఘంబు ॥ చెం ॥

46. ధనము కల్గువారు దర్పంబు విడనాడి
దైవకార్యములకు- ధనమొసంగ
దైవ ప్రీతివారి - దైవమే కాపాడు ॥ చెం ॥

47. ధనము కలుగ ఫలము - దైవార్పణము చేసి
పేద సాదజనుల - సాదరమున
పల్కరించి ధనము - పంచుటయగు గాదె ॥ చెం ॥

48. పద్మ నాభకేశ వాచ్యుత గోవింద
హరి మురారి విష్ణొ - గరుడ గమన
కనక చేలనన్ను - కాపాడగా రావ ॥ చెం ॥

49. శివము కుందయాశ - శంకర పశుపతే
భవ, మురారి, శ్రీశ - పాపహరణ
హరపు రారి శంభొ - హరి హరి లక్ష్మీశ ॥ చెం ॥

50. పన్నగేంద్ర శయన - పద్మాక్ష శ్రీపతే
పరమ పురుష పాహి - పద్మ నాభ
సబ్జ సంభవాది -సమరార్తి నారక ॥ చెం ॥

51. రామ రామ యనుచు - రామ శ్రీరఘు రామ
రామ రామ రామ రామయనుచు
రాత్రి పవలుదల్చ - రామనీ వారలౌ ॥ చెం ॥

52. నృహరి నృహరియంచు - నృహరీయటంచును
నృహరి నీదునామ - మేమరకను
నహర హంబుదలతు - నాదరించెదవని ॥ చెం ॥

53. మత్స్యమూర్తి వగుచు - మసలుచు వార్ధిలో
దాగినట్టి యసురు - దానవేంద్రు
పీచ మడచి విధికి - వేదము లీయవే ॥ చెం ॥

54. కూర్మ రూపివగుచు - కుదురుగా నిల్పవే
నబ్ధిమునుగకుండ - నద్రియెత్తి
సుర, లసురులు గూడి తరు వక్షీర పయోధి ॥ చెం ॥

55. వరహరూపి వగుచు - వసుధ చాపగచుట్టి
కడలి దాగినట్టి - కనకనేత్రు
మడియచేసి పుడమి- వడితెచ్చి నిలుపవే ॥ చెం ॥

56. నరహరౌచు జగతి -నటియించి దుష్టుడౌ
హేమకసి పుబట్టి - హేయమనక
మట్టుబెట్టి వాని - పట్టిబ్రోవగలేదె ॥ చెం ॥

57. వామ నుండవగుచు - వడివడిగాబోయి
దానవేంద్రు బలిని - దానమడిగి
భూమి యాకసంబు - బూర్తి రెండడుగులు
తతిమ చరణ మెచట దనుజయనవె ॥ చెం ॥

58. పరశురాముడగుచు - నిరువది యొకమారు
క్షత్రియులను వెదికి - సంహరించి
భూమి భరముబాపి - భువికీర్తినందవే ॥ చెం ॥

59. రామచంద్రుడగుచు - రమణి సీతను చర
బట్టు దానవేంద్రు - మట్టుబెట్టి
దనుజులను వధించి - ధర్మంబు నిలుపవే ॥ చెం ॥

60. కృష్ణుడనగ బరగి - కృపవీడిన సురులౌ
రాజులను వధించి - రాజ్యమొసగి
ధరణి భరము బాపి - ధర్మంబు నిలుపవె ॥ చెం ॥

61. బుద్ధుడనగ బరగి - శుద్ధోదనుని యొక్క
పుత్ర రత్నమగుచు- పుడమిగయలో
బోధిత రువుక్రింద - బోధల నందవే ॥ చెం ॥

62. కలికి పేరుగల్గి - ఖలుల చంపగగోరి
కలిలౌతురగ మెక్కి - ఖడ్గమూని
యవతరింతుసీవు - యనతికాలంబున ॥ చెం ॥

63. వసుధ మత్స్య కూర్మ - వారాహనరసింహా
వామనభృగురామ - రామకృష్ణ
బుద్ధ కల్కిరూప - ములనౌతరించవే ॥ చెం ॥

64. నీదు జన్మకర్మ - నీ నామ రూపముల్
నీచరిత్ర వయసు - నీకులంబు
తలపచిన్మయములు - యిలమధురంబులు ॥ చెం ॥

65. ఒక్కఘడియైన - టక్కరి మనసును
నీదు నామమందు - నిలుపుశక్తి
నాకనుగ్రహించు - నా తండ్రి దయచూడు ॥ చెం ॥

66. నీయనుగ్రహంబు - నీదయలేకున్న
మానవుండు మహిని - మనుటకల్ల
నీయనుగ్రహమ్ము - నాయందు చూపుము ॥ చెం ॥

67. నీదు ప్రేమగోరి - నిన్నె ప్రేమించగ
వలయు మానవుండు - వసుధయందు
వసుర రాజతనయు -దట్లెని ప్రేమించె ॥ చెం ॥

68. వయసు కులము జాతి - వసుధచూడవుగాదె
చూతువొకటె భక్తి - సూటిగాను
యట్టి భక్తినాకు - నందించవేడెద ॥ చెం ॥

69. ఎవరు నాకు యిడక - నేవస్తువైనను
తినిన దొంగయగుదు - రనవేగీత
యందు నీవుగాన - యది మహాపాపమౌ ॥ చెం ॥

70. పచ్చతోరణముల - పరలుచునిత్యక
ళ్యాణ ములతొ యెంతొ - నలరుచుండు
వేంకటాద్రి నీవు వేంకటేశుడ వౌదు ॥ చెం ॥

71. భద్రగిరిని రామ - చంద్రుండవై రామ
దాసుపెట్టు ఖర్చు - తానిషకును
తీర్చి రామదాసు - తీర ముస్జేర్పవే ॥ చెం ॥

72. పిడికెడటుకులీయ - ప్రేమతోడ, కుచేల
గౌరవించి వాని - కౌగిలించి
సరసభుక్తి నొసగి- సంపన్ను చేయవే ॥ చెం ॥

73. రేడు కష్టబెట్ట - రేపు మాపులు రామ
దాసు నిన్ను యెంతొ - తలచి తలచి
విసుగు బుట్టి తిట్ట - వినివేగఁబ్రోవవే ॥ చెం ॥

74. కష్టబెట్టి గాని - కనకరించవె వారి
నట్లెనన్ను గూడ - నమితకష్ట
బెట్ట దలతు వేమొ - బెట్టకు మ్రొక్కెద ॥ చెం ॥

75. భక్తుడైన వాని - బహుకష్టబెట్టుట
వ్రతమ? స్వామిలేక - పంతమౌన?
వ్రతము పంతములను - వదులు చేయుము తండ్రి ॥ చెం ॥

76. భక్తుకష్టబెట్టి - భవబంధ మెడలింతు
నందువేమొ వినుట - కందమెమరి
బెట్టుకష్టములను - తట్టుకోలేనయా ॥ చెం ॥

77. కష్టములనుబెట్టి - కడకు పరీక్ష
యంచనెదవే మొ,నసుపు - లరుగుచుండ
యేమిటీపరీక్ష - యేమిటీ కష్టముల్ ॥ చెం ॥

78. స్వార్థపరుడవీవు - స్వామికాకున్నచో
ప్రజల కష్టపెట్టి - వారివలన
మ్రొక్కుబడులు ముద్పు - మ్రొక్కులందగనేల? ॥ చెం ॥

79. స్వామి యాజ్ఞలేక - చీమకుట్టదటంచు
పెద్దలనగ విందు - నిర్ధరిత్రి
ఆడచేసిమమ్ము - నదియె కర్మ నెదవు ॥ చెం ॥

80. తానుభక్తుడగుచు - తనతోటివారల
భక్తులు గనుచేయ - వచ్చుగాని
తానెభక్తి లేక - తన వారినెటదీర్చు ॥ చెం ॥

81. మానవుడుగ బుట్టి - మధుసూదనుని తన
మనసునందు తలప - మానవుడగు
నట్లుగాక యున్న - నెట్లు మానవుడగు ॥ చెం ॥

82. మానవుడుగ బుట్టి - మానవుడుగ తాను
మసలవయు గాని - మసలరాదు
దానవుడుగ నెట్టి - తతియైన మనుజుడు ॥ చెం ॥

83. నరుడు మారవలయు - నారాయణుండుగా
మారవలయు జనులు - మాధవులుగ
గాని జనులు ఖరులు - గా మారకూడదు ॥ చెం ॥

84. భవభవాయటన్న - భవబంధ మెడబాయు
శివశివాయటన్న - చింత లెడలు
హర హరయటన్న - హరియించు పాపముల్ ॥ చెం ॥

85. కాలకంఠ కాల - కాల మహాకాల
కామ మదవిదారి - కంబు కంఠ
కాళి కాంబ నాథ - కాపాడ వేడెద ॥ చెం ॥

86. రామ రామయనుచు - రామల పొందుకై
ప్రాకులాడనామ - ఫలము కలదె
యీశ్వరుని తలంచు - టెందుకోచింతించు ॥ చెం ॥

87. పాహి పాహి పాహి - పరమాత్మ శ్రీహరే
పాహియంచు నీదు - పాలబడితి
నీళ్ళు పాలుగలవు - నీదయ నెటులుమంతొ ॥ చెం ॥

88. దేహి నీదుపదము - దేవాయటంచునే
దేహి దేహి దేహి - దేహి దేహి
దేహియనుచు వేడ - దేవ పల్కవ దేమి? ॥ చెం ॥

89. నీదు భక్తుడౌన - వీడేరి భక్తుడో
యను చింతసేయ - నౌనె నీకు
యన్ని రూపములలో - యెన్న నీవే కదా ॥ చెం ॥

90. శివుని తలతుమనిన - చిలువలు యొడలిపై
విష్ణుతలతుమనిన - విషశయనుడు
భయము గొల్పుచుండ - భక్తుడెట్లు తలచు? ॥ చెం ॥

91. దేవ నిన్ను చూడ - దేవతల్ భయమందె
నబ్ధి పుత్రి కూడ - నదరి బడియె
భక్తబాలుడొకడు - భయమందకిట్లనె ॥ చెం ॥

92. స్వామినిన్ను చూడ - భయము కల్గదునాకు
పాపమనిన లేక - భవము యనిన
భయము కల్గుగాని - భవ బంధమెడబాపు ॥ చెం ॥

93. కోర్కెలాశ లేమి - కోరని మనసును
నన్నృతంబు పలుక - నట్టి మనసు
కరుణ నాకు దాని - కరుణించు నా తండ్రి ॥ చెం ॥

94. నీవె తల్లి దండ్రి - నీవే గురుండవు
నీవె నాకు తోడు - నీవెదిక్కు
నీవె పతియుగతియు - నిజముగా నాతండ్రి ॥ చెం ॥

95. నీవె నాదు హితుడ - నీవె నా భ్రాతవు
నీవె నాదు త్రాత - నీవెదైవ
మీవె నాకు నీడ - నీవె సర్వస్వము ॥ చెం ॥

96. శంఖ చక్రములను - శార్ఙము ఖడ్గమున్
హస్తములను దాల్చి - నహర హంబు
సజ్జ నాళియార్తి - చయ్యన దీర్చవే ॥ చెం ॥

97. నీదు నామ మహిమ - నిర్జరు లెరుగరు
నేను యెట్లు తెలియ - నేర్తు తండ్రి
నన్నను గ్రహించు - కన్న బిడ్డను గదా ॥ చెం ॥

98. నీదు నామ మహిమ - నాది శేషుడెరుంగ
జాలడన్న నోరులు - జాలుదురెటు
పామరుండనేను - పరమాత్మకరుణించు ॥ చెం ॥

99. ఆశయనెడు పాశ - మదియెంతొనిడు పుదా
నంతు తెలియలేరు - నెంతవారు
నట్టి యాశమదిని - పుట్ట నీయకు తండ్రి ॥ చెం ॥

100. వారు వీరు తనకు - పరమాప్తులనిబంధు
వర్గ మందుయాశ - పడుట భ్రాంతి
తపన స్వార్థపరులు - యిలబంధు వర్గమున్ ॥ చెం ॥

101. పరులె చూడ బంధువర్గముల్నిజముగ
వారె ప్రేమజూచు - వారె హితులు
వారి నమ్మమేలు - వారె పోయాప్తులు ॥ చెం ॥

102. కష్టకాలమందు - కడునాదుకొనువార
లవని యందు తనకు - నాప్తులరయ
వారే తల్లి దండ్రి - వారె పోయాప్తులు ॥ చెం ॥

103. నిన్ను దినగ కనగ - నిన్ను తింపగనీకు
పూలు కోసి ప్రీతి - పూజ సేయ
నీదుపాట పాడ - నిట్టి వరాలిచ్చి ॥ చెం ॥

104. మంచి వారు మెచ్చు - మంచి పనుల్సేయ
మంచి వినగతలప - మంచి గనగ
మంచి మాటలాడ - మంచి వరాలిచ్చి ॥ చెం ॥

105. మంచి చూతునెపుడు - మంచి మాటలెవిందు
మంచి పనులెచేతు - మంచి తలతు
మంచి యాలకింతు - మంచినే భావింతు ॥ చెం ॥

106. నీదుకరుణ వలన - నిను నుతించితినాట
వెలదులందు దేవ - వేడ్కవినుము
తప్పులున్నసైచి - దాసునిబ్రోచినన్ ॥ చెం ॥

107. తండ్రి శంకరుండు- తల్లి దుర్గాంబిక
వారికగ్రసుతుడ - వరద నృహరి
నీదు శతకరచన నీకే యర్పించితి ॥ చెం ॥

108. ధరణి నీదు దాస - దాసాను దాసుండ
హనుమదాసటందు - రవనిజనులు
కామరాజుగడ్డ - కలశాబ్ది చంద్రునన్ ॥ చెం ॥

మంగళంబు నీకు - మన్మథాంత కమిత్ర
మంగళంబు నీకు - మధు చరిత్ర
మంగళంబు నీకు - మహిభార వారకా
మంగళంబు నృహరి, మంగళంబు

-శ్రీ నృశింహ శతకం సమాప్తం-

కవి పరిచయం



గ్రంథకర్త : కామరాజుగడ్డ హనుమంతరాయశర్మ

జననం : 12-6-1924
రక్తాక్షి నామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ దశమి, గురువారం

జన్మస్థలం : చోడాయపాలెం
రేపల్లె మండలం, గుంటూరు జిల్లా

వృత్తి : ఉపాధ్యాయ వృత్తి

ప్రవృత్తి : నిత్య పురాణశ్రవణం
ధార్మిక, నైతిక, భక్తిరసాత్మక పద్య రచన

ఇతర గ్రంథములు : శ్రీ మద్రామయణ సుధాసార శతకములు, సీసపద్యములు
శ్రీ ఏకదంత శతకము, ఆటవెలదులు
శ్రీ శంభు శతకము, కంద పద్యములు
శ్రీ కనకదుర్గ శతకము, ఆటవెలదులు
శ్రీ కృష్ణ శతకము, కందపద్యములు
శ్రీ నృశింహ శతకము, ఆటవెలదులు
శ్రీ మూర్తిత్రయ స్తవము, ఉత్పల, చంపక, మత్తేభ శార్దూలములు
శ్రీ శ్రీనివాస స్తవము, మత్తకోకిలలు
శ్రీ శివస్తవము, కవిరాజ విరాజితములు
శ్రీ సాగరమథనము, పంచచామరాలు
శ్రీ సత్యదేవుని స్తవము, తరలములు
శ్రీ సత్యసాయిబాబా శతకము
శ్రీ బృందామాత శతకము
శ్రీ ఆంజనేయ పురాణమాల
నీతి పద్యములు
భజన కీర్తనలు
నవ బ్రహ్మచరిత్ర
శ్రీ వాసుదేవశతకము
సర్వదేవతలపై పద్యములు
నీతి పద్యాలు
సాయి కీర్తనలు
రాధా కీర్తనలు